మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/26/A0019
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY



విలేకరులు కావలెను
హైదరాబాద్ కేంద్రంగా దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి తెలుగు డైలీ
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాల వారిగా, మండలాల వారిగా విలేఖరులు కావలెను.
(అనుభవం గల వారికి ప్రాధాన్యత)
ప్రజావాణి తెలుగు డైలీ
Ph:9440032006



| రాజన్న సిరిసిల్ల | గురువారం | 29.01.2026 | సంపుటి : 01 | సంచిక : 25 | పేజీలు : 08 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | THURSDAY | 29.01.2026 | Volume : 01 | Issue :25 | Pages : 08 | Cost : 2/- |


## మాహారాష్ట్ర రాజకీయాల్లో
# తీరని విషాదం




- విమాన ప్రమాదంతో డిప్యూటి సిఎం అజిత్ పవార్ దుర్మరణం
- పవార్‌తో పాటు ఇద్దరు సహాయకులు, ఇద్దరు పైలెట్లు మృతి

**ముంబై,జనవరి 28:** మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాద ఘటన చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ అనంతరావు పవార్ బుధవారం బారామతి దగ్గర చార్టర్డ్ విమానం కూలిపోవడంతో దుర్మరణం చెందారు. ఈ ఘటనలో ఆయనతోపాటు విమానంలో ఉన్న మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. ముంబై నుంచి బారామతి వెళ్తున్న ఈ ప్రైవేట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉదయం 8:45 గంటల సమయంలో క్రాష్ అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అజిత్ పవార్ వయసు 66 సంవత్సరాలు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తోన్న విమానం బారామతిలో ల్యాండ్ అయ్యే సమయంలో కుప్పకూలినట్లు తెలుస్తోంది. కూలిన వెంటనే విమానం నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో విమానం రెండు ముక్కలైంది. అందులోని వారంత కాలి బూడిదయ్యారు. అజిత్ పవార్.. బారామతిలో బహిరంగ సభకు వెళ్తుండగా

మిగతా 2లో...




వివరాలు 2లో

# వికసిత్ భారత్ వైపు దేశం పయనిస్తోంది

- పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్ల నిర్మాణం
- జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు
- వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు
- ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యం
- వరిధాన్యం ఉత్పత్తిలో ప్రపంచంలో నంబర్ వన్
- పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతున్న భారత్
- పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం



## గద్దెలకు అమ్మవార్లు చేరుకునే సమయం ఆసన్నం భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం

## మేడారం జాతరలో
# జనసందడి

**ములుగు,జనవరి 28:** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క – సారలమ్మ మహా జాతర మొదలయ్యింది. లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నారు. జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. సాయంత్రం కన్నెపల్లి నుంచి సారలమ్మ అమ్మవారు మేడారం గద్దెపైకి రానున్నారు. కన్నెపల్లిలోని సారలమ్మ మందిరంలో కోయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం భారీ భద్రత మధ్య సారలమ్మ గద్దెకు చేరుకుంటారు. గోవింద రాజు, పగిడిద్ద రాజులు కూడా గద్దెలకు చేరుకుంటారు. అలాగే గురువారం సాయంత్రం చిలకలగుట్ట నుంచి సమ్మక్క అమ్మవారు గద్దెపైకి వస్తారు. సమ్మక్క రాకతో జాతర పరిపూర్ణం కానుంది. మరుసటి రోజు అనగా శుక్రవారం(జనవరి 30) భక్తులు సమ్మక్క – సారలమ్మలను దర్శించుకుని మొక్కులు

మిగతా 2లో...

## దేశానికే రోల్‌మోడల్‌గా డిజాస్టర్ మేనేజిమెంట్



- రూ.100 కోట్లతో అత్యాధునిక పరికరాలు
- రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ శిక్షణా కేంద్రం
- క్షేత్రస్థాయి వరకు అడ్వాన్సుడ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు
- రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,జనవరి28:** ప్రకృతి విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంతవరకూ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా రాష్ట్రంలో ప్రకృతి విపత్తుల నిర్వహణా సంస్థ విభాగాన్ని బలోపేతం చేసి దేశానికి ఒక రోల్ మోడల్‌గా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేలా వంద కోట్ల రూపాయిలతో అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు

మిగతా 2లో...



## బోధనలో నాణ్యత పెరగాలి

- ప్రతి విద్యాసంస్థలో మెరుగైన బోధన
- విద్యాశాఖ పై ఉన్నతాధికారులతో సిఎస్ సమీక్ష

2లో

## మేడారం భక్తులకు ఇబ్బంది రావద్దు

- అధికారులతో మాట్లాడిన మంత్రి పొంగులేటి

2లో



## మున్సిపల్ ఎన్నికల్లోనూ
# సత్తా చాటుతాం

- పార్టీ పనితీరు, గెలుపు అవకాశాలు లక్ష్యంగా ఎంపిక
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఆధ్వర్యంలో అభ్యర్థుల ఎంపిక
- మున్సిపల్ ఎన్నికలను కాంగ్రెస్ సీరియస్‌గానే తీసుకుంది
- సిఎం లేనప్పుడు మంత్రులు తనను కలవడంలో తప్పలేదు
- దీనిపై అసత్య కథనాలు రాయడం సరికాదు - మిడియాతో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

2లో



## మున్సిపల్ ఎన్నికల్లో సిఎం ప్రచారం

3 నుంచి ప్రచారంలోకి రేవంత్ రెడ్డి

2లో

## జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి

- ఆదివాసలు అస్తిత్వం దెబ్బతినకుండా మార్పులు
- భక్తులకు వసతి కల్పించేలా జాతరకు భారీగా ఏర్పాట్లు
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క




వివరాలు 2లో

గురువారం, జనవరి 29, 2026
ప్రజావాణి తెలుగు డైలీ



(మొదటి పేజీ తరువాయి)

## మాహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం

ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు సమాచారం. ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కూలిపోయి అగ్నికి ఆహుతైన విమానంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తోపాటు, మరో ఇద్దరు సిబ్బంది ఒక పీఎస్ఓ, ఒక సహాయకుడు మరో ఇద్దరు పైలట్, కో–పైలట్ మొత్తం ఐదుగురు ఉన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, విమానంలో ఉన్న ఏ ఒక్కరూ ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడలేదని డీజీసీఏ అధికారికంగా ప్రకటించింది. అజిత్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అజిత్ పవార్ వర్గం అధ్యక్షులు. మహారాష్ట్రలో అత్యధిక కాలం ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడు. 2024 డిసెంబరు 5 నుంచి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా ఉన్న మహాయుతి ప్రభుత్వంలో ఏక్‌నాథ్ షిండేతో కలిసి డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్నారు. ప్రమాదం వార్త తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి రక్షణ సిబ్బంది, పోలీసులు, ఫైర్ సర్వీస్ బృందాలు చేరుకున్నాయి. డిప్యూటీ సీఎం విమాన ప్రమాదంలో చనిపోయారన్న వార్త తెలిసి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, మరో ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఇతర నాయకులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలు ఈ దుర్ఘటనపై తీవ్ర ఆవేదన, దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. ప్రజలు పెద్ద ఎత్తున ఘటనాస్థాలానికి చేరుకున్నారు. బారామతి నియోజకవర్గం నుంచి బలమైన బేస్ ఉన్న అజిత్ పవార్.. శరద్ పవార్ అన్నయ్య కుమారుడు. రాజకీయంగా చాలా శక్తిమంతమైన వ్యక్తిగా ఎదిగారు. ఆయన మరణంతో మహారాష్ట్ర రాజకీయాల్లో భారీ లోటు ఏర్పడిందని పలువురు రాజకీయ ప్రముఖులు చెబుతున్నారు. పవార్ మృతితో మహాయుతి కూటమి, బారామతి ప్రాంతీయ రాజకీయాలపై తీవ్ర ప్రభావం పడనుంది.

## మేడారం జాతరలో జనసందడి

చెల్లించుకుంటారు. చివరి రోజైన శనివారంసాయంత్రం సమ్మక్క, సారలమ్మ, గోవింద రాజు, పగిడిద్ద రాజులు వన ప్రవేశం చేస్తారు. దీంతో జాతర పరిపూర్ణంగా ముగుస్తుంది. మేడారం మహా జాతర తెలంగాణ సంస్కృతి, గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. మేడారంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి, వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్నారు భక్తులు. జనాల గుడారాలతో మేడారం కిటకిటలాడుతోంది. భక్తులు బెల్లం(బంగారం) సమర్పిస్తూ ఆచారాలు పాటిస్తున్నారు. మహాజాతరకు ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా. ప్రభుత్వం తాజాగా గద్దెలను పునర్నిర్మాణం చేసింది. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రవాణా, నీరు, వైద్యం, భద్రతా ఏర్పాట్లు చేశారు.మేడారం సమ్మక్క–సారలమ్మ మహాజాతర ప్రారంభం కావడంతో ములుగు జిల్లాలోని అడవులన్నీ భక్తజనసంద్రంగా మారాయి. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండగగా పేరొందిన ఈ జాతరలో అత్యంత కీలకమైన ఘట్టం జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించడం. సారలమ్మ గద్దెపైకి వస్తున్న తరుణంలో వేలాది మంది భక్తులు జంపన్న వాగు వద్దకు పోటెత్తడంతో ఆ ప్రాంతమంతా కిటకిటలాడుతోంది. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా భక్తులందరూ బస్సుల ద్వారా, సొంత వాహనాల ద్వారా నేరుగా వాగు వద్దకు చేరుకుని తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. మేడారం వచ్చే ప్రతి భక్తుడు ముందుగా జంపన్న వాగును సందర్శించడం ఒక ఆచారంగా వస్తోంది. ఇక్కడ పుణ్యస్నానం ఆచరించిన తర్వాతే అమ్మవార్ల గద్దెల దర్శనానికి వెళ్లడం సంప్రదాయం. భక్తులు తమ వెంట తెచ్చుకున్న అమ్మవారి ప్రతిమలను వాగులో పవిత్రంగా కడిగి, పూజలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భక్తులు తమ ఇళ్ల వద్ద ప్రతిష్ఠించుకున్న గద్దెలను మేడారం తీసుకువచ్చి, ఇక్కడ జంపన్నకు మొక్కులు అప్పగిస్తారు. తాము కోరుకున్న కోరికలు నెరవేరినందుకు కృతజ్ఞతగా 'ఎత్తు బంగారం' అంటే తమ బరువుకు సమానమైన బెల్లాన్ని అమ్మవార్లకు సమర్పించేందుకు సిద్ధమవుతారు. ముఖ్యంగా అమ్మవారికి ఎంతో ప్రీతిపాత్రమైన వెదురు లంకలను (ఎదురు కర్రలు) పట్టుకుని భక్తిపాటలు పాడుతూ భక్తులు చేసే సందడి జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

## మున్సిపల్ ఎన్నికల్లో సిఎం ప్రచారం

### 3 నుంచి ప్రచారంలోకి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి 28:** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యింది. బుధవారం నుంచి నామినేషన్ల పర్వంకూడా మొదలయ్యింది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం కోసం ఫిబ్రవరి 3 నుంచి రాష్ట్రంలో పర్యటించనున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన.. నెలాఖరుకు స్వదేశానికి తిరిగి వస్తారు. ఫిబ్రవరి 3న నల్గొండ జిల్లా మిర్యాల గూడ, 4న కరీంనగర్ జిల్లా జగిత్యాల, 5న రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, 6న భూపాలపల్లి, 7న మెదక్, 8న నిజామాబాద్‌లో సీఎం రేవంత్ పర్యటిస్తారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా తొలి రోజు 890 మంది అభ్యర్థుల నుంచి 902 నామినేషన్లు దాఖలయ్యాయి. వీరిలో 382 మంది కాంగ్రెస్ అభ్యర్థులు, 258 మంది బీఆర్ఎస్ అభ్యర్థులు, 169 మంది భాజపా అభ్యర్థులు ఉన్నారు.

## బోధనలో నాణ్యత పెరగాలి

### ప్రతి విద్యాసంస్థలో మెరుగైన బోధన
### విద్యాశాఖ పై ఉన్నతాధికారులతో సిఎస్ సమీక్ష



**హైదరాబాద్,జనవరి28**ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్థలలో బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాల స్థాయి వరకు ప్రతి విద్యా సంస్థలోను మెరుగైన బోధన సాగాలని, విద్యా బోధనలలో నాణ్యత ప్రమాణాలు పెంచే దిశగా కార్యాచరణ రూపొందించుకోవాలని సి.ఎస్ ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విద్యాశాఖ పై సంబంధిత ఉన్నతాధికారులతో బుధవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమా వేశంలో పాఠశాల విద్య, ఉన్నత విద్య, డిజిటల్ విద్య, ఇంటర్మీడియట్, డిగ్రీ కాలేజీల్లో పనితీరు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం, తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఉన్నత విద్యా సంస్థలు, కళాశాలలో, విశ్వవిద్యాలయాలలో బోధన చేసి రిటైర్డ్ అయిన మంచి అనుభ వం కలిగిన ప్రొపెసర్స్, లెక్చరర్స్, టీచర్స్ తో విద్యార్థులకు తరుచుగా మూఖాముఖి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు బోధన చేయిస్తే విద్యార్థులలో సృజనాత్మకత, మోటీవేషన్, మంచి ఆలో చనలు పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. తద్వారా విద్యార్థుల భవిష్యత్ కు సంబంధించి ప్రణా ళికలు ఏర్పరచుకొనే అవకాశం ఉంటుందని అన్నారు. అదే విధంగా కేజిబివి, వివిధ సంక్షేమ వసతి గృహాలలో ఒక వసతి గృహాన్ని ఎంపిక చేసుకొని అందులో సోలార్ మోడల్ తరహా కిచెన్, స్టోరేజ్ రూమ్స్, మౌలిక వసతులు, త్రాగునీరు, టాయిలెట్స్, విద్యుత్, ఇంటర్నెట్ అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి దానిని ఒక మోడల్ హాస్టల్ గా రూపొందించాలని సి.ఎస్ అధికారులకు సూచించారు.

## మేడారం భక్తులకు ఇబ్బంది రావద్దు

### అధికారులతో మాట్లాడిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,జనవరి28:**మేడారం మహాజాతరకు లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కోటి భక్తుల కొంగు బంగారం, తెలంగాణ కుంభమేళా సమ్మక్క సారలమ్మ మేడారం జాతరలో అత్యంత పవిత్రమైన మొదటి ఘట్టం బుధవారం ప్రారంభమైన నేపథ్యంలో సచివాలయం నుండి హై ఫ్రీక్వెన్సీ వాకీటాకీతో మేడారంలో ట్రాఫిక్ విధులను పర్యవేక్షిస్తున్న సిబ్బందితో మంత్రి మాట్లాడారు. తొలి రోజు కావడంతో భక్తుల సంఖ్య , సారలమ్మ వార్ల రాక ఏర్పాట్లు, సౌకర్యాల కల్పన, జాతరలో నెలకొన్న పరిస్థితులు గురించి ఆరాతీశారు. ప్రజాప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# వికసిత్ భారత్ వైపు దేశం పయనిస్తోంది

**పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్ల నిర్మాణం**
**జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు**
**వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు**
**ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యం**
**వరిధాన్యం ఉత్పత్తిలో ప్రపంచంలో నంబర్ వన్**
**పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతున్న భారత్**
**పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం**



**న్యూఢిల్లీ,జనవరి28:** దేశం వికసిత్ భారత్ వైపు పయనిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము చెప్పారు. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్లు కట్టించామని, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. 'పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. సామాజిక న్యాయం ప్రాతిపదికన కేంద్రం పనిచేస్తోందన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజైన బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము ఉభయసభల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ...వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు విస్తరించాం. ప్రతి పౌరుడికి జీవిత బీమా కల్పించడం ప్రభుత్వ లక్ష్యం. ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యసేవలందిస్తున్నాం. వరి ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెం1 స్థానంలో నిలిచింది. అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజలో ఉందని రాష్ట్రపతి వెల్లడించారు.దేశంలో స్పేస్ టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని రాష్ట్రపతి అన్నారు. భవిష్యత్‌లో అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని, జమ్మూకశ్మీర్‌లో అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని గుర్తు చేశారు. గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందిందని రాష్ట్రపతి చెప్పారు. అవినీతి కట్టడితో ప్రభుత్వ ప్రజా ధనాన్ని సద్వినియోగం చేస్తోంది. జీఎస్టీ స్లాబ్‌ల తగ్గింపుతో దేశ ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. యూరోపియన్ యూనియన్‌తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నాం. రూ.12లక్షల వార్షిక ఆదాయం వరకు ఆదాయపు పన్ను లేకుండా చేశాం. స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల్లోనూ భారత్ దూసుకెళ్తోంది. భారత్ పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతోంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్‌ను పవర్ హౌస్‌గా తయారు చేస్తున్నాం. భవిష్యత్‌లో 100 గిగావాట్ల న్యూక్లియర్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి చర్యలు. వికసిత్ భారత్‌లో రైతుకు అధిక ప్రాధాన్యత ఉంటుందని రాష్ట్రపతి స్పష్టం చేశారు. గ్రామీణ ఉపాధి కల్పన కోసం జీ రామ్ జీ చట్టం తీసుకొచ్చాం. దేశాభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర కల్పించాం. ఆపరేషన్ సిందూర్.. మన సైనికుల సత్తా చాటింది. భారత్‌పై దాడిచేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం చూసింది. రక్షణరంగ ఉత్పత్తుల ఎగుమతి రికార్డు స్థాయిలో పెరిగింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ డిఫెన్స్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. నానో చిప్‌ల తయారీపైనా భారత్ దృష్టి సారించింది. మైక్రో చిప్‌ల తయారీలో స్వయంసమృద్ధి సాధించాలి. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో 15లక్షల ఉద్యోగాలు సృష్టించగలిగాం. ముద్ర యోజన ద్వారా చిరువ్యాపారులకు భారీగా రుణాలు అందించాం. వంటి ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాల్ని రాష్ట్రపతి తన ప్రసంగంలో వెల్లడించారు. పీఎం విశ్వకర్మ యోజనతో 20లక్షల మందికి శిక్షణ ఇస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. ఎన్డీఏ పదేళ్ల పాలనలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పించినట్లు తెలిపారు. 100 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు అందించామని.. ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్ల మందికి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వికసిత్ భారత్‌లో రైతులకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చామన్నారు. వ్యవసాయ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ సాధన కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని దేశం సంస్కరణల పథంలో దూసుకెళ్తోందన్నారు. పీఎల్ఐ పథకం కింద పారిశ్రామికోత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. సముద్ర వ్యాపారాన్ని మరింత పెంచేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు వెల్లడించారు.అంతకుముందు పార్లమెంట్‌కు చేరిన రాష్ట్రపతికి స్పీకర్ ఓం బిర్లా, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని మోడీ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమెను సాదరంగా పార్లమెంట్ భవనంలోకి తోడ్కొనివెళ్లారు.

# దేశానికే రోల్‌మోడల్‌గా డిజాస్టర్ మేనేజిమెంట్

(మొదటి పేజీ తరువాయి)




వెల్లడించారు. ఇందుకు సంబంధించి బుధవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం సర్వీసెస్, ఎస్‌డిఆర్ఎఫ్, హైడ్రా, ఐ సిసిసి విభాగాలతో సమావేశం నిర్వహించి ఎలాంటి పరికరాలను కొనుగోలు చేయాలన్న విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి ఖచ్చితమైన సమాచార వ్యవస్థ, రియల్‌టైమ్ మానిటరింగ్ సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్లు, శాటిలైట్ ఆధారిత కమ్యూనికేషన్, ఆధునిక రెస్క్యూ పరికరాలు, అత్యాధునిక సెర్చ్ ఆపరేషన్ల సాంకేతికతను రెవెన్యూ విపత్తు నిర్వహణ విభాగాలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి వెల్లడించారు.విపత్తు విభాగంలో పనిచేసేవారికి శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర స్థాయిలో డిజాస్టర్ మేనేజిమెంట్ ఆధ్వర్యంలో అత్యుత్తమ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే వాతావరణ పరిస్థితులు క్షేత్రస్థాయి వరకు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసేలా ఆయా స్థానిక పరిస్థితులను బట్టి మండల స్థాయి వరకు అడ్వాన్సుడ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. భారీ వర్షాలు వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్‌లిఫ్ట్ మెకానిజం తయారు చేసుకోవాలని ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని తరలించడానికి 70 నుంచి 80 కిలోల బరువును ఎత్తే డ్రోన్లను కొనుగోలు చేయాలని సూచించారు. ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగాలేకపోవడం వల్ల 2024 సంవత్సరంలో నాపాలేరు నియోజవకర్గంలో వాగుల్లో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేక పోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి రాష్ట్రంలో ఏ మారుమూల ప్రాంతంలోనైనా మాట్లాడడానికి వీలుగా సిమ్ ఆధారిత విహెచ్ఎఫ్ రేడియో సిస్టమ్స్ అందుబాటులోకి తేవాలని సూచించారు. ఇప్పటికే ఈ వ్యవస్థ అందుబాటులో ఉంది. వ్యవస్టను క్షేత్రస్థాయి వరకు తీసుకు వెళ్లాలని సూచించారు. అలాగే హైదరాబాద్ నగరంలో హైరైజ్డ్ భవనాలలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అవసరమైన పరికరాలను కొనుగోలు చేయాలని హైడ్రా కమిషనర్‌కు సూచించారు. 77 హైస్పీడ్ బోట్‌లను కొనుగోలు చేయాలని సూచించారు. రాష్ట్రంలో 12 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయని, ఒక్కో బృందంలో వెయ్యి మంది వరకు ఉన్నారని వీరందరికీ ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్, అగ్నిమాపకశాఖ డైరెక్టర్ విక్రమాన్ సింగ్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఐసిసిసి డైరెక్టర్ కమల్‌హాసన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం

**పార్టీ పనితీరు, గెలుపు అవకాశాలు లక్ష్యంగా ఎంపిక**
**పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఆధ్వర్యంలో అభ్యర్థుల ఎంపిక**
**మున్సిపల్ ఎన్నికలను కాంగ్రెస్ సీరియస్‌గానే తీసుకుంది**
**సిఎం లేనప్పడు మంత్రులు తనను కలవడంలో తప్పలేదు**
**దీనిపై అసత్య కథనాలు రాయడం సరికాదు**
**మిడియాతో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క**



**ఖమ్మం,జనవరి28:** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక అనేది కేవలం ఒకరిద్దరి నిర్ణయం కాకూడదని, అత్యంత పారదర్శకంగా , సమిష్టిగా సాగాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆయా మున్సిపాలిటీల బాధ్యతలు చూస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు , సీనియర్ నాయకులు అందరూ కలిసి చర్చించి, ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఖరారు చేయాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో మీడియాతో మాట్లాడిన భట్టి.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందరూ మున్సిపల్ ఎన్నికలను సీరియస్ గా తీసుకొని పార్టీ నేతలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు.అభ్యర్థుల ఎంపికలో అందరినీ కలుపుకుని పోవడం వల్ల పార్టీలో అంతర్గత విబేధాలు రాకుండా ఉంటాయని, ఇది ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను మెరుగుపరుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా పార్టీ మండల , పట్టణ స్థాయి నాయకులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని శాసనసభ్యులకు దిశానిర్దేశం చేశారు. అభ్యర్థుల ఎంపికకు సంబంధించి భట్టి విక్రమార్క కొన్ని కీలక మార్గదర్శకాలను విడుదల చేశారు. కేవలం రాజకీయ ప్రాధాన్యతలకు కాకుండా, క్షేత్రస్థాయిలో గెలిచే సామర్థ్యం ఉన్న అభ్యర్థులకే టికెట్లు కేటాయించాలని ఆదేశించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్మిన వారు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లే అభ్యర్థులపై దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న 'ఆరు గ్యారెంటీలు' , ఇతర అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించి, వారి మద్దతు పొందే నాయకులను గుర్తించడం ఈ ఎన్నికల్లో అత్యంత కీలమని ఆయన పునరుద్ఘాటించారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, నామినేషన్ల స్వీకరణ ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో అభ్యర్థుల ఖరారు ప్రక్రియను వేగవంతం చేయాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో విజయం సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు , మున్సిపాలిటీ బాధ్యులు తదేక దృష్టితో పనిచేసి, ఫిబ్రవరి 13న వెలువడే ఫలితాల్లో పార్టీ జెండా ఎగిరేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విజయాలను ఆయుధంగా మలచుకుని, ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకుండా మున్సిపల్ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పార్టీ శ్రేణులను ఆయన ఉత్సాహపరిచారు. మున్సిపల్ ఎన్నికల్లోనూ మెజారిటీ స్థానాలు గెలిచి రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామన్నారు.. నగరాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తామని చెప్పారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.ఎన్సిపల్ ఎన్నికల్లో పొత్తుల అంశం పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ నిర్ణయం తీసుకుంటారని చెప్పారు భట్టి. తమ కేబినెట్ అంతా ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తుంది.. రాష్ట్ర భవిష్యత్తే తమ లక్ష్యమని అన్నారు. ఫ్యూర్, క్యూర్, రేర్ సమగ్ర విధానంతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తనకు కొన్ని సూచనలు చేశారని చెప్పారు. మంత్రులు తెలియజేసిన సమస్యలను తాను ముఖ్యమంత్రికి వివరించానని చెప్పారు. ప్రజాభవన్లో మంత్రుల భేటీపై కొందరు పిచ్చి భ్రమల్లో ఉండి పిచ్చి రాతలు రాస్తున్నారని ఫైర్ అయ్యారు భట్టి. మంత్రులు డిప్యూటీ సీఎంను కలవకపోతే ఇంకెవరిని కలుస్తారని ప్రశ్నించారు భట్టి.సిఎం లేనప్పుడు ప్రధాన సమస్యలను చర్చించేందుకు తనతో కలిసినట్లు వెల్లడించారు.

ప్రజాభవన్ లో మంత్రుల భేటీపై కొందరు పిచ్చి రాతలు రాస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ÷ర్ అయ్యా రు. సీఎం రేవంత్ దేశంలో లేనందున మున్సిపల్ ఎన్నికలపై తనకు కొన్ని సూచనలు చేశారని తెలిపారు.



## జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి

**ములుగు,జనవరి28:** సమక్క సారలమ్మ జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క) అన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వద్ద ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లో బుధవారం జాతరను ప్రెస్ కవరేజ్ చేస్తున్న వివిధ మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టు లకు, మీడియా ప్రతినిధులకు మంత్రి సీతక్క టీ షర్ట్ లను పంపిణీ చేశారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ, కోట్లాది మంది భక్తుల కొంగు బంగారంమైన సమక్క సారలమ్మ జాతర కు భక్తుల రాక విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు. ములుగు జిల్లాలో నిర్వహించే జాతర లో ప్రస్తుత సంవత్సరం అనేక మార్పులు చేసినప్పటికీ ఎక్కడ కూడా ఆదివాసుల అస్థిత్వం, ఆత్మగౌరవం, పూజ విధానం లో మార్పు లేకుండా ఏర్పాట్లు చేశామని అన్నారు. జాతరకు పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్డు విస్తరణ, మెరుగైన పారిశుధ్య చర్యలు, విద్యుత్ దీపాలంకరణ, క్యూ లైన్ సౌకర్యాలు మెరుగయ్యాయని అన్నారు.

# నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం కొరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బుధవారం 21 వ డివిజన్ లో రూ. 545.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి రూ. 1250 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కేంద్ర ప్రభుత్వ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపడతామని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో తాగునీటి సమస్య లేకుండా మరో 250 కోట్లతో తాగునీటి పథకం పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.నగరంలో అన్ని మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధ చర్యలు చెప్పట్టిందని అన్నారు. ఖమ్మం నగరం క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండేలా పౌర సహకారంతో అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. నగరం పచ్చదనంతో, పరిశుభ్రంగా ఉండేలా ప్రతిఒక్కరు తమ వంతు బాధ్యత నెరవేర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యాక్సిడెంట్ లో మృతి చెందిన కుటుంబానికి ఎమ్మెల్యే రాష్ట్రఎస్టి సంక్షేమ చైర్ పర్సన్ మిర్యాల శిరీష దేవి భాస్కర్ వితరణ



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం జనవరి 28 :**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం కూనవరం మేజర్ పంచాయతీ టేకుల బోరు ఉదయ భాస్కర్ కాలనీకి చెందిన మచ్చ నగేష్ (25) మంగళవారం ఉదయం భద్రాచలం నుండి తన స్వగృమైన టేకుల బోరు ద్విచక్రం వాహనంపై వస్తున్న సమయంలో ఎటపాక మండలం బుట్టాయిగూడెం గ్రామ సమీపంలో ద్విచక్రం వాహనం ఆటో ఢీకొనడంతో మచ్చ నగేష్ అక్కడికి అక్కడే మృతి చెందడం జరిగింది అది తెలుసుకున్న కూనవరం గ్రామ శాఖ అధ్యక్షుడు హెచ్ రవి రంపచోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి భాస్కర్ కీ సమాచారం అందించటంతో ఆమె వెంటనే స్పందించి ఆ కుటుంబానికి అత్యవసరంగా 10.000 పదివేల రూపాయలు అందించడం జరిగింది

## మున్సిపల్ ఎన్నికల నామినేషన్ సెంటర్లను సందర్శించిన ఎసిపి గోదావరిఖని ఎం. రమేష్







**ప్రజవాణి గోదావరిఖని జనవరి 28:**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐదు నామినేషన్ కేంద్రాలను గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రాసేనా రెడ్డి తో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్, ఎన్నికల సిబ్బందితో మాట్లాడి భద్రతా చర్యలు, శాంతియుత వాతావరణం లో నామినేషన్ ప్రక్రియ నిర్వహణపై సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. 100 మీటర్స్ దూరం లోనే అందరి ఆపివేయాలని, నామినేషన్ సెంటర్ లోకి అభ్యర్థి తో పాటు ఇద్దరు వ్యక్తులను మాత్రమే అనుమతించాలని, ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు.

# మర్కోడు గ్రామపంచాయతీ లో గ్రామసభ,అభివృద్ధికి ప్రాధాన్యత :

- సర్పంచ్ సుతారి రమాదేవి





**ప్రజావాణి ప్రతినిధిపినపాక నియోజకవర్గంజనవరి 29 :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం మర్కోడు గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ సుతారి రమాదేవి, క్రిష్ణ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి వార్డులో తాగునీటి సమస్యల పరిష్కారం, పారిశుధ్య నిర్వహణ, అంతర్గత రోడ్ల మరమ్మత్తులు, విద్యా-వైద్య సంబంధిత సమస్యలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ గ్రామసభలో ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్, పంచాయతీ కార్యదర్శి వజ్జ రాధాకృష్ణ, ఏఈఓ విజయ్ కుమార్, అంగన్వాడి సూపర్వైజర్ విజయ కుమారి, ప్రధానోపాధ్యాయులు బి. బాబూలాల్, ఈసం. ముత్తయ్య వైద్యాధికారి, మాజీ ఎంపీపీ పడిగా సమ్మయ్య తో పాటు వార్డ్ సభ్యులు, కొమరం వెంకట కృష్ణంరాజు, తాళ్లపల్లి ఎల్ల గౌడ్, కొక్కెర్ల సునీత పాయం వసంత రత్నకుమారి పూనెం నరేందర్, కొమరం రజిత నాగేంద్ర గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామసభలో గ్రామానికి సంబంధించిన పలు సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలపై సూచనలు చేశారు.

# అక్రమంగా అరెస్ట్ చేసిన పౌరహక్కుల నేత క్రాంతి చైతన్యను విడుదల చేయాలి

- పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పత్రి దానేష్
- వామపక్షాలు, ప్రజాసంఘాల డిమాండ్..









**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పౌర హక్కుల సంఘం నేత, అడ్వకేట్ క్రాంతి చైతన్య పై అక్రమ కేసులు బనాయించి, అరెస్టు చేయడాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని, అరెస్టు చేసిన క్రాంతి చైతన్యను తక్షణమే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పత్రిదానేష్ పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం పలాస మండలం బొడ్డపాడు లో పౌరహక్కుల సంఘం శ్రీకాకుళం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పత్రి. దానష్ అధ్యక్ష వహించారు.ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ నూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల. మాధవరావు మాట్లాడుతూ నేడు దేశములో మత ఫాసిజం అమలవుతుందని దీని మూలంగా ప్రశ్నించే వాళ్ళపైన అక్రమ అరెస్టులు, నిర్బంధాలు పెరుగుతున్నాయని దీని కొనసాగింపే పౌర హక్కుల నేత క్రాంతి చైతన్య అరెస్టు అని ఈ అరెస్టు అక్రమము అని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సిపిఐఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర నాయకులు మద్దిల. మల్లేశ్వరరావు మాట్లాడుతూ దేశ సంపదను కార్పొరేట్లకు కారు చౌకగా అప్పగించడానికి పాలకుల కుట్రలు చేస్తున్నారు. దీన్ని ప్రశ్నించడమే పౌర హక్కుల సంఘం చేసిన నేరమా? స్వాతంత్రానికి ముందు తరవాత కూడా మాట్లాడే వాళ్ళ పైన ప్రశ్నించే వాళ్ళపైన ఈ నిర్బంధం కొనసాగుతుందని నియంతృత్వపు నల్ల చట్టాలను తీసుకువస్తూ ప్రజల పైన వాళ్ళ జీవితాల పైన బలవంతంగా రుద్దటం ఈ విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడే వాళ్ళ పైన దేశద్రోహులు అని ముద్ర వేసి అక్రమ కేసులు పెట్టడం నేరమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోనారి మోహన్ రావు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి. కుసుమ,. పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిల వినోద్ ప్రజా సంఘాల బాధ్యులు పీకేఎస్ పుచ్చ దుర్యోధన, పిడిఎం సాలిన.వీరాస్వామి ,ప్రజా కళామండలి కొర్రాయి. నీలకంఠ మాట్లాడుతూ మాట పైన పాట పైన, మాట్లాడే వాళ్లను నిర్బంధించి అక్రమ కేసులు బనాయించడం అన్యాయమని పౌర హక్కుల నేత క్రాంతి చైతన్యను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సిపిఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామాడ. సన్యాసిరావు,రాష్ట్ర నాయకులు మద్దిల. రామారావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు జుత్తు.వీరాస్వామి, బాలకృష్ణ , అరుణోదయ నాయకులు రామారావు, అఖిలభారత రైతు కూలి సంఘ నాయకులు పాపయ్య, పలాస రైతు సంఘ నాయకులు మామిడి మాధవరావు, దాసరి శ్రీరాములు, మూఢనమ్మకాల వ్యతిరేక సంఘ సభ్యులు పిట్ట. గీతారాణి మాట్లాడారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ప్రజాస్వామ్యక వాదులు, వివిధ సంఘాల నాయకులు హాజరై పౌర హక్కుల నేత క్రాంతి చైతన్యను వెంటనే విడుదల చేయాలని హక్కుల కోసం మాట్లాడే వారి పైన అక్రమ కేసులు పెట్టడం సరికాదని ముక్తకంఠంతో ఖండించారు.

## అశ్వాపురంలో మరో కీలక ప్రాజెక్ట్...రూ. 160 కోట్లు వ్యయంతో.. కేజీ రూ. 30 వేలు



**ప్రజావాణి ప్రతినిధి పినపాక నియోజకవర్గం జనవరి 29 :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రానికి మరో కీలక ప్రాజెక్ట్ రాబోతోంది. ప్రస్తుతం అశ్వాపురంలో ఉన్న భారజల ప్లాంట్‌కు అనుబంధంగా.. మరో కొత్త ప్రాజెక్ట్ రాబోతోంది. అదే ఆక్సిజన్-18 ప్లాంట్. సుమారు రూ. 160 కోట్ల వ్యయంతో 100 కిలోల సామర్థ్యం గల ఈ ప్లాంట్‌ను త్వరలోనే అశ్వాపురంలో ప్రారంభించబోతున్నారు. జనవరి 31న భారత అణుశక్తి కమిషన్ (ఏఈసీ) ఛైర్మన్ అజిత్‌కుమార్ మొహంతి ఈ ప్లాంట్?కు శంకుస్థాపన చేయబోతున్నారు. ఈ కొత్త ఆక్సిజన్ ప్లాంట్ దేశీయ అవసరాలను తీర్చడమే కాకుండా.. దీని ద్వారా ఉత్పత్తి చేసే ఆక్సిజన్-18ను ఇతర దేశాలకు ఎగుమతి చేసే అవకాశం కల్పించబోతోంది.అయితే అశ్వాపురంలో ఇలా ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ఇదే ప్రథమం కాదు. గతంలో 2022లో రూ. 50 కోట్ల వ్యయంతో.. సుమారు 10 లీటర్ల ఉత్పత్తి సామర్థ్యంతో ఇక్కడ తొలి ఆక్సిజన్-18 ప్లాంట్‌ను నెలకొల్పారు. అప్పట్లో ఆక్సిజన్-18 ఉత్పత్తిలో భాగంగా.. అమెరికా, ఆస్ట్రేలియా, చైనా, ఇజ్రాయెల్, రష్యాల తర్వాత ఆరో దేశంగా భారత్ నిలిచింది. ఇది విజయవంతంగా నడుస్తోంది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**టేక్మాల్ జనవరి 28 (మన ప్రజావాణి)** టేక్మాల్ మండలం బొడ్మాట్ పల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గంగమొల్ల జైపాల్ భార్య ప్రమీల కు 34,000 సీఎం సహాయ నిధి నుండి మంజూరు అయినా చెక్కును తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల ఫోరమ్ కార్యదర్శి అవినాష్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పు శంకరప్పా అందించారు. వారు మాట్లాడుతూ గ్రామంలో పార్టీలకు అతీతంగా ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలు ఉన్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానరసింహ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ ఆధ్వర్యంలో సేవలు అందిస్తున్నము అని అన్నారు.

# రేడియల్ రోడ్ సర్వేను అడ్డుకున్న రైతులు

- మా భూములు మాకు కావలని ప్రభుత్వానికి వినతి
- ప్రాణాలకు తెగించి రోడ్డు నిర్మాణానికి అడ్డుగా నిలుస్తాం
- మాజీ జెడ్పీటిసి బూర్కుంట సతీష్






**రాజేంద్రనగర్, జనవరి 28 (మన ప్రజావాణి) :** నర్కూడ గ్రామంలో రేడియల్ రోడ్ సర్వే చేయడానికి వచ్చిన రెవెన్యూ సిబ్బందిని రైతులు గ్రామస్తులు సర్వేను అడ్డుకున్నారు. బుధవారం శంషాబాద్ మండల పరిధిలోని నర్కుడ గ్రామంలో సర్వే నిర్వహిస్తున్న అధికారులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీస్ పెట్రోలింగ్ వాహనంతో అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడ డానికి ప్రయత్నించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పిటిసి బుర్కుంట సతీష్ మాట్లాడుతూ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులకు ఇతర అధికారులకు తమకున్న కష్టం గురించి వినతి పత్రాలు ఇచ్చామని ఆయన హెచ్ఎండిఏ అధికారులతో పాటు ఇతర అధికారులకు ఈ సర్వే చేయవద్దని తెలిపారు. సర్వే చేయడంతో పేదలకు చెందిన మా భూములన్ని కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు. రైతులకు జీవనాధారమైన మా భూములను లాక్కోవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ రోడ్ అలైన్మెంట్ను ఇక్కడి నుంచి మార్చాలని కోరారు. అందుకోసం మరో రెండు రోజులు సమయం కేటాయిస్తే మేము సంబంధిత అధికారులను కలిసి ఆర్డర్ తెచ్చుకుంటామని లేదా సర్వే చేయడానికి ఇతర రైతులను తో కలిసి సహకరిస్తామన్నారు. అయితే ఈ రోడ్డు నిర్మించడం వల్ల ఇక్కడ రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూరదని ఆ రోడ్డు 15 -20 ఫీట్ల ఎత్తు నుంచి వెళుతుందని, దానివల్ల ఎలాంటి ప్రయోజనం కలగదని ఈ రోడ్డు పక్కన ఉన్న రైతులకు కమర్షియల్ విదంగ లాభం చేకూరుతుందని విషయం అధికారులు చెప్పి రైతులను మభ్యపెడుతున్నారని అన్నారు రైతులను మభ్య పెట్టడం సమంజసం కాదని రైతులు మూకుమ్మడిగా చెప్పారు. దాదాపు మూడు గంటలు జరిగిన ఈ చర్చల్లో కొంతమంది రైతులను సమిదాయించి రేడియల్ సర్వే సిబ్బందిని మార్కింగ్ చేయకుండా మరో మారు అడ్డుకోవడంతో మళ్ళీ ఉద్రిక్తత చోటుచేసుకుంది .ఇలా దాదాపు 3 గంటలసేపు వాగ్వివాదం కొనసాగుతుండగా ఏరియల్ సర్వే సిబ్బంది మరో పక్కనుంచి సర్వే పనులు మొదలు పెట్టడంతో అర్థం కాని అయోమయ పరిస్థితి నెలకొంది. రైతులు సర్వేను ఆపి వెళ్ళిపొమ్మని అధికారులను వేడుకోగా వారు ఎవరో చెప్పి సందడించి పనులను అయితే అలాగే కొనసాగిస్తున్నారు. మొత్తం మీద షాబాద్ రోడ్డు 100 ఫీట్ల వెడల్పుతో ఉంది దాని పక్కనే మరో 100 ఫీట్ల దూరంలో ఈ రోడ్డు నిర్మించడం ఏమి ప్రయోజనంగా ఉంటుందని రైతులు ప్రశ్నిస్తున్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చాను నేను రైతునే అని చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ కొడంగల్ కు రాకపోకలకు తమ స్వగ్రామానికి అధికారంలో ఉండగానే రోడ్డు వేసుకోవాలనే పంతంతో ఈ రేడియల్ రోడ్డు వేయిస్తున్నారు. తప్పితే రంగారెడ్డి జిల్లా రైతులకు కానీ ఇతర ప్రాంతాల రైతులకు కానీ ఎలాంటి ప్రయోజనం ఉండదని వాదిస్తున్నారు. ఇది ఇలా ఉండగానే ఏరియల్ సర్వీసు సిబ్బంది తమ యంత్రాలను పెట్టి సర్వే పనులను పూర్తి భావించారు. ఇలా వివిధ రకాల పరిస్థితుల్లో ఉన్నారు. రేడియల్ రోడ్డు సమీపంలో పరిస్థితులు చోటు చేసుకున్నాయి. మొత్తం మీద ఈ రోడ్డు సర్వే జరిగిందా జరుగుతుందా అడ్డుకున్నారా రైతులు సహకరించారా లేదా అనే పరిస్థితి అంతుబట్టకుండా ఉంది. మొత్తం మీద రైతులైతే ఎట్టి పరిస్థితుల్లో రోడ్డు పనులను అడ్డుకుంటామని బీస్పించుకొని కూర్చున్నారు. అవసరమైతే ప్రాణాలకు తెగించి రోడ్డు నిర్మాణానికి అడ్డుగా నిలుస్తామని తెగేసి చెప్పేస్తున్నారు.

## కుక్కల సామూహిక హత్య నివారణపై అవగాహన సమావేశం



**చిలుకూరు జనవరి28 (ప్రజావాణి):** చిలుకూరు గ్రామపంచాయతీ సిబ్బందికి సూచనలు ,చట్టపరమైన అవగాహన కార్యక్రమంలో కుక్కలను చంపడం చట్టవిరుద్ధమని (ఐపిసి 428/429 ప్రకారం శిక్షార్హ నేరం).ప్రజలకు ఈ విషయం స్పష్టంగా తెలియజేయాలి స్టెరిలైజేష న్ (నిస్సంతానీకరణ) ప్రోత్సాహం వీధి కుక్కల జనాభా నియంత్రణకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఏబిసి ప్రోగ్రామ్?ను వివరించాలి.స్థానిక వెటర్నరీ డాక్టర్,ఎన్జీవో సహకారంతో క్యాంపులు ఏర్పాటు చేయాలి.రేబీస్,ఆరోగ్య భద్రత కుక్కలను చంపడం రేబీస్ నివారణకు పరిష్కారం కాదు.టీకాలు వేయడం,బాధ్యతాయుత సంరక్షణే సరైన మార్గం అని తెలియజేయాలి.మానవీయ ప్రవర్తనపై అవగాహన జంతువులపై హింస ఆనైతికం, అమానుషం అని ప్రజలకు చెప్పాలి.పిల్లలు,యువతలో జంతు ప్రేమను పెంపొందించాలి.ఫిర్యాదు,సహాయం వ్యవస్థ కుక్కలపై హింస జరిగితే ఎవరికీ, ఎక్కడ ఫిర్యాదు చేయాలో వివరించాలి.గ్రామపంచాయతీ కార్యాలయం, పోలీస్ స్టేషన్, వెటర్నరీ శాఖ నంబర్లు ఇవ్వాలి.సమావేశ నిర్వహణ విధానం గ్రామ సభలో ఈ అంశాన్ని చర్చించాలి.పోస్టర్లు, ఫ్లెక్సీలు, మైక్ ప్రకటనల ద్వారా అవగాహన కల్పించాలి.సిబ్బంది బాధ్యతలు గ్రామంలో కుక్కలపై హింస జరగకుండా పర్యవేక్షణ చేయాలి.సమస్యాత్మక కుక్కల విషయంలో వెటర్నరీ అధికారులను సంప్రదించాలి.

# గిరిజన భూములకు చట్టబద్ధత కల్పించిన అధికారులు ..

● న్యాయము చేసిన రెవిన్యూ అధికారులకు అభినందనలు



పలాస ప్రజావాణి ప్రతినిధి :శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం లోని మందస మండలం లోని కొంకడా పుట్టి గ్రామ గిరిజనుల భూములకు సర్వే చేసి చట్టబద్ధతను రెవిన్యూ అధికారులు కల్పించారు ..గతములో పిజి ఆర్ ఎస్ నందు దరఖాస్తు మేరకు జిల్లా సర్వేయర్ ఆధ్వర్యం లో సదరు విషయమై మేము కోరిన కొంకడాపుట్టి గ్రామస్తులు పెద్దలు అధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా సర్వేయర్ సహాయ సంసహాలకులు వారి కార్యాలయం నుండి డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వే టి ఎఫ్ వచ్చి మా యొక్క జిరాయితీ భూములు, హద్దులు మరియు సరి హద్దులు ప్రభుత్వ ఆదేశాలు మేరకు సక్రమంగా సర్వే చేసి నిజాయితీ గా వాళ్ళ భూమిని అప్పగించటం జరిగింది ..ఈ నేపథ్యం లో స్థానిక పెద్దలు, జిల్లా మానవ హక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సవర నారాయణరావు, జనసేన మండల ఉప అధ్యక్షుడు సవర శివ పరిష్కార దిశలో బాధితులుకు న్యాయం చే కుర్చేలా కృషి చేశారు .దీనికి అనేక గిరిజన గ్రామాలు ముందు తరాలు అభివృద్ధి చేయగలరని అభ్యర్థించారు...

# నామినేషన్ల కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో, డీఎస్పీ.

● ఎన్నికల నిబంధనలు పక్కాగా అమలు చేయాలి.







కోదాడ, జనవరి 28/ ప్రజావాణి:కోదాడ: మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ మొదటి రోజు కావడంతో కోదాడ పురపాలక కార్యాలయంలోని కేంద్రాలను ఆర్డీవో సూర్యనారాయణ రావు, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి బుధవారం సందర్శించారు. నామినేషన్ల స్వీకరణ తీరు, బందోబస్తు ఏర్పాట్లను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అభ్యర్థులు, అనుచరుల తాకిడి పెరిగే అవకాశం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిబంధనల ప్రకారం నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. వారి వెంట సీఐ శివశంకర్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తహసీల్దార్ వాజిద్ తదితరులు ఉన్నారు.

# చండూర్ మున్సిపాలిటీలో నామినేషన్ల పర్వం

నల్లగొండ బ్యూరో జనవరి 28 (ప్రజావాణి)చండూరు మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ ఎన్నికలకు నామినేషన్స్ స్వీకరణలో భాగంగా ఈ రోజు మొత్తం ముగ్గురు అభ్యర్దులు 4 నామినేషన్స్ వేయడం జరిగింది. 1వ వార్డుకు 1 స్వతంత్ర అభ్యర్థిగా, 2వ వార్డుకు 1 స్వతంత్ర అభ్యర్థిగా మరియు 4వ వార్డుకు ఒక అభ్యర్థి 2 నామినేషన్స్ వేయడం జరిగింది. అందులో 1 నామినేషన్ కాంగ్రెస్ పార్టీ నుండి 2వ నామినేషన్ జనసేన పార్టీ నుండి వేయడం జరిగింది.

# నల్లగొండ నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ Brs అభ్యర్థుల ప్రకటన




నల్లగొండ బ్యూరో జనవరి 28 (ప్రజావాణి)ఈరోజు నల్లగొండ పట్టణ కేంద్రంలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కంచర్ల భూపాల్ రెడ్డి గారు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నల్లగొండ కార్పొరేషన్ సంబంధించిన కార్పొరేషన్ అభ్యర్థులను ప్రకటించడం జరిగింది 3 వ డివిజన్ పేర్ల మల్లేశ్వరి అశోక్ ఎస్సీ ఉమెన్ 7, వ డివిజన్.. మారగోని భవాని గణేష్... జనరల్ వుమెన్. 9వ డివిజన్, బాణావతి దీప్లా నాయక్ ఎస్టీ జనరల్, 11వ డివిజన్, దండంపల్లి సుజాత సత్తయ్య జనరల్ వుమెన్ 13వ, డివిజన్, గుండ్రెడ్డి రాధిక యుగంధర్ రెడ్డి జనరల్.. 15వ డివిజన్ దొడ్డి రమేష్, ఎస్సీ జనరల్. 16వ డివిజన్ ఏర్పుల తర్షణ రవి ఎస్సీ ఉమెన్. 17వ డివిజన్ మందడి లిఖిత సైదిరెడ్డి జనరల్ వుమెన్. 20 వ డివిజన్ సిపిఎం. 21వ డివిజన్ అఫ్జల్ ఖాన్ జనరల్ 25వ డివిజన్ మాతంగి ఉమాదేవి జనరల్ ఉమెన్ 26వ డివిజన్ నాజ్మీన్ బీసీ ఉమెన్. 27వ డివిజన్ షమీనా సుల్తానా, జమాల్ ఖాద్రి, బీసీ ఉమెన్. 31వ డివిజన్ మిరియాల జ్యోతి స్వామి జనరల్ వుమెన్. 38వ డివిజన్ అల్లి గౌతమి శివశంకర్ బీసీ ఉమెన్. 39 వ డివిజన్ అల్లి వేణు యాదవ్ బీసీ జనరల్. 42వ డివిజన్ ఎం అనురాధ నాగరాజు జనరల్ వుమెన్. 47 వ డివిజన్, సింగం లక్ష్మీ రామ్మోహన్ జనరల్ మహిళ..

# సమ్మక్క -సారలమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన పినపాక ఎమ్మెల్యే





ప్రజావాణి ప్రతినిధిపినపాక నియోజకవర్గం జనవరి 29 :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం తొగూడెం మినీ మేడారంలో కొలువై ఉన్న ఆదివాసీల ఆరాధ్య దైవాలు సమ్మక్క--సారలమ్మ అమ్మవార్లను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి సంప్రదాయంగా ప్రసాదంగా పిలువబడే బంగారాన్ని తలపై ఎత్తుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సమృద్ధిగా ఉండాలని దేవతలను ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రజా సంక్షేమం, ప్రాంత అభివృద్ధి, శాంతి భద్రతలు నిలవాలని అమ్మవార్ల ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. మినీ మేడారంలో జరిగిన ఈ పూజా కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు. పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య శాంతియుతంగా సాగింది.

# హోమ్ లేన్ ఇంటీరియర్స్ ను ప్రారంభించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి,జనవరి 28(మన సమగ్ర ప్రజావాణి):-శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల మెయిన్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన హోమ్ లేన్ ఇంటీరియర్స్ ను ఈ రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథుగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ హోమ్ లేన్ ఇంటీరియర్స్ సంస్థ ఆధునిక డిజైన్లు,నాణ్యమైన మెటీరియల్?తో వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సమగ్ర ఇంటీరియర్ సేవలు అందించి అందరి మన్ననలు పొందుతూ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఇళ్లలో ఉన్న స్థలాన్ని సద్వినియోగం చేసుకునేలా కిచెన్, బెడ్‌రూమ్,లివింగ్ ఏరియా తదితర విభాగాలకు ఆకర్షణీయమైన మరియు ప్రయోజనకరమైన డిజైన్లు రూపొందించడం, సమయ




పాలనతో పనులను పూర్తిచేయడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.అలాగే, కస్టమర్ బడ్జెట్?కు అనుగుణంగా సముచిత ప్లానింగ్ చేసి,దీర్ఘకాలిక మన్నిక కలిగిన ఇంటీరియర్ పనులు అందించడం ద్వారా హోమ్ లేన్ ఇంటీరియర్స్ ప్రజల విశ్వాసాన్ని సంపాదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆధునిక సాంకేతికతతో పాటు అనుభవజ్ఞులైన కార్మికుల సహకారంతో ఈ సంస్థ గచ్చిబౌలి పరిసర ప్రాంత ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించి మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.సొంతంగా వ్యాపారం చేయడం కాకుండా పదిమందికి ఉపాధి కల్పించడం మంచి పరిణామం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడంతో,యువత స్వయం ఉపాధి పొందే మార్గం వైపు రావడం జరుగుతుందన్నారు.తదనంతరం హోమ్ లేన్ ఇంటీరియర్స్ యాజమాన్యం కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్,నల్లగండ్ల హుడా ఉపాధ్యక్షులు రంజిత్ పూరి,సీనియర్ నాయకులు శేఖర్,సుమన్,ప్రకాశ్,అజయ్, రమేష్,రాఘవేంద్ర,నర్సింగ్ రావు,స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ బరిలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ

- అద్భుతమైన మ్యానిఫెస్టోతో మి ముందుకు టి ఆర్ పి పార్టీ.
- ప్రజలే దేవుళ్ళు ప్రజలే పాలకులు అనే నినాదంతో మి ముందుకు.
- జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఉదయ్.



పెద్దపల్లి,మన ప్రజావాణి,జనవరి 28:తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజిని యాదవ్ పిలుపుమేరకు రాష్ట్ర కార్యదర్శి ఎండీ అఖిల్ పాషా, రాష్ట్ర నాయకుడు గుండవేన స్వామి యాదవ్,ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు కాసిపేట ఉదయ్ కుమార్ పెద్దపెల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ.. బీసీలకు అన్యాయం చేస్తున్న అగ్రవర్ణాల పార్టీల అహంకార అధికారాన్ని కత్తిరించేందుకు, దేశంలో మొదటి సారిగా కనివిని ఎరుగని మ్యానిఫెస్టో తో ప్రజలే దేవుళ్ళు,ప్రజలే పాలకులు అనే నినాదంతో ప్రతి ఒక్క పౌరునికి జవాబు దారితనంతో కూడిన పాలన అందివ్వాలని దృఢ సంకల్పంతో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కత్తెర గుర్తుతో మి ముందుకు వస్తుందని,బీసీల హక్కుల కోసం బీసీల రాజ్యం కోసం బిసి ఎస్సి ఎస్టి మైనారిటీల ఆశావహులకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ బి ఫామ్ లు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కాసిపేట ఉదయ్ తెలిపారు .పెద్దపల్లి, సుల్తానాబాద్,రామగుండం,మంథని ఆశావహులు నుండి జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ దరఖాస్తులు స్వీకరిస్తుందని, వాటిని పూర్తిచేసి తెలంగాణ రాజ్యాధికార పార్టీ నుండి బరిలో నిలవాలని పిలుపునిచ్చారు.పెద్దపెల్లి జిల్లాలో కాంగ్రెస్,బిఆర్ఎస్, బీజేపీ నుండి తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరడం జరిగిందని,మున్సిపల్ పోరులో నిలిచే ఆశావహులు సంప్రదిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గం,మండల నాయకులు పాల్గొనడం జరిగింది.

# హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

- ముస్లింలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి
- నిందితులను వెంటనే రిమాండ్ కు తరలించాలి

రాజేంద్రనగర్, జనవరి 28 (మన ప్రజావాణి): గ్రేటర్ శంషాబాద్ జోన్ లో తరుచుగా హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి, దీనికి కారణమైన వ్యక్తులను వెంబడే అరెస్ట్ చేయాల ని బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షులు మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ చేవెళ్ల మహేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంషాబాద్ సిధాప్ప రోడ్ రైల్వే కామన్ వద్ద గోవులను రక్షించిన హిందువులపై ముక్కుమూడీగా కొందరు ముస్లిమ్స్ చేసిన దాడిపై పోలీసులకు పిర్యాదు చేయడం జరిగింది. శంషాబాద్ హిందువుల పైన జరిగుతున్న దాడులపై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు ఇవ్వడం జరిగింది. గత కొన్ని రోజులుగా ఒకే స్థలములో హిందువులపై జరుగుతున్న దాడులకు ముస్లింలే కారణం అవుతున్న విధానాన్ని పోలీసులకు తెలిపారు. ఇలాంటి దాడులు తరచుగా జరుగుతున్న సందర్భంగా వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని నిన్న దాడిలో పాల్గొన్నటువంటి వ్యక్తుల పైన విచారణ జరిపి వారిని తక్షణమే రిమాండ్ కు తరలించాలని డిమాండ్ చేయడం జరిగింది. 1) పదే,




పదే శంషాబాద్ రైల్వే కమాన్ వద్ద హిందువులపైన దాడులను యావత్ హిందూ ప్రపంచం ఖండించడం జరుగుతుంది. 2) అనిమల్స్ ఆక్ట్ ప్రకారం గోవులను రక్షించే క్రమంలో పోలీస్ డిపార్ట్మెంట్ వారు శ్రద్ధదా వహించి గోవులను అక్రమా



తరలింపును అరికట్టాలి. 3) శంషాబాద్ బస్టాండ్ చౌరస్తాలో అర్ధరాత్రి ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్నటువంటి అనుమానిత వ్యక్తులను తరచూ తనిఖీలు నిర్వహించాలి.ఈ కార్యక్రమలో పాల్గొన్న నాయకులు బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షులు సేవెళ్ళ మహేందర్, మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్, భాస్కర్ రెడ్డి, వంశీ, గోవర్ధన్, రాహుల్, వేమారెడ్డి, జనార్ధన్, రాజి రెడ్డి, జనార్ధన్ రెడ్డి, జగదీష్ గౌడ్, వినేయ్, వరుణ్, తరుణ్, చరణ్, అఖిల్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ బరిలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ

- ప్రజలే పాలకులు అనే నినాదం తో మి ముందుకు.
- అగ్రవర్ణాల పార్టీల అధికార అహంకారాన్ని కత్తరించేందుకు.
- జిల్లా అధ్యక్షుడు బుర్ర మల్లేశం గౌడ్.

రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :ప్రజలే దేవుళ్ళు, ప్రజలే పాలకులు అనే నినాదం తో మొదటి సారి కానివిని ఎరుగని మేనిఫెస్టో తో ప్రజల ముందుకు మున్సిపల్ బరిలోకి తెలంగాణ రాజ్యాధికారి పార్టీ అడుగుపెడుతుందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజిని యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఎండీ అఖిల్ పాషా, రాజన్న సిరిసిల్ల జిల్లా రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు బుర్ర మల్లేశం గౌడ్ జిల్లా పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ.... బీసీలకు అన్యాయం చేస్తున్న అగ్రవర్ణాల పార్టీల అహంకార అధికారాన్ని కత్తిరించేందుకు, దేశంలో మొదటి సారిగా కనివిని




ఎరుగని మ్యానిఫెస్టో తో ప్రజలే దేవుళ్ళు,ప్రజలే పాలకులు అనే నినాదంతో ప్రతి ఒక్క పౌరునికి జవాబు దారితనంతో కూడిన పాలన అందివ్వాలని దృఢ సంకల్పంతో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కత్తెర గుర్తుతో మి ముందుకు వస్తుందని,బీసీల హక్కుల కోసం బీసీల రాజ్యం కోసం బిసి ఎస్సి ఎస్టి మైనారిటీల ఆశావహులకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ బి ఫామ్ లు ఇవ్వడానికి సిద్ధంగా



ఉందని తెలపడం జరిగింది.తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా నియోజకవర్గ కన్వీనర్ గుండవేణి దేవరాజు ముదిరాజ్, టౌన్ ప్రెసిడెంట్ చంద్రమౌళి, వేములవాడ కన్వీనర్, దూడశీ సత్యం, మండల అధ్యక్షులు ఆంజనేయులు, వెంకటేష్, భాస్కర్, మొగిలి బాబు, గాంధీ బాబు, హరీష్, జిల్లా మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ లో హెల్మెట్ సీట్ బెల్ట్ తప్పని సరి

- రోడ్డు భద్రత వారోత్సవాల భాగంగా పాఠశాల విద్యార్థులచే అవగాహన.
- జిల్లా రవాణా శాఖ అధికారి వి. లక్ష్మణ్.

గంభీరావుపేట//ప్రజావాణి:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ మండలం లింగన్నపేట గ్రామంలో రోడ్డు భద్రతా మాసఉత్సవం సందర్భంగా, గ్రామానికి చెందిన ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు లింగన్నపేట బస్టాండ్ ఆవరణలో, రోడ్డు భద్రత పై ఆట పాట లతో మంచి విన్యాసం చేసి డ్రైవింగ్ పై నిర్లక్ష్యం ఉండవద్దని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమన్ని వాహనదారులు ప్రజలందరూ ఆశక్తి గా తిలకించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి వి. లక్ష్మణ్ ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం అయన మాట్లాడు తూ....ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్



ధరించాలని, అదేవిధంగా కారు ఇతర వాహనములు నడుపే సమయంలో తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం తాగి వాహనం నడపద్దని, మొబైల్ ఫోను మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని, సరుకు రవాణా వాహనములను అధికలోడు వేయొద్దని, సీట్లకు మించి ప్రయాణికులు ప్రయాణం చేయొద్దని సూచించారు. మన ప్రాణాలు మన చేతుల్లో ఉండాలని డ్రైవింగ్ చేసే



సమయంలో జాగ్రత్త వహించాలని అజాగ్రత్త వలన కుటుంబం రోడ్డున పడే పరిస్థితి వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ మోటర్ తనిఖీ అధికారి రజిని,జిల్లా రవాణా శాఖ మెంబర్ సంగీతం శ్రీనాథ్, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల కరస్పాండెంట్ 200 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఐద్వా కేంద్ర కమిటీకి పాలడుగు ప్రభావతి ఎన్నిక



**నల్లగొండ బ్యూరో జనవరి 28 ( ప్రజావాణి)** ఈనెల25 వ తేదీ నుండి 28వ తేదీ వరకు హైదరాబాదులో జరిగిన అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలల్లో కేంద్ర కమిటీకి సభ్యురాలుగా ఎన్నికైనట్లు పాలడుగు ప్రభావతి ఒక ప్రకటన ద్వారా తెలియజేసినారు.1992 సంవత్సరంలో సాక్షరత ఉద్యమ ప్రభావంతో ప్రజల్లో చైతన్యం తేవడానికి నా వంతు ప్రయత్నం చేయాలని ఉద్దేశంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన అక్షరాస్యత ఉద్యమంలో చురుకుగా పాల్గొని కళారూపాల ద్వారా ప్రజలకు చదువు అవసరం తెలియజేయడం జరిగిందని అన్నారు. తరువాత గ్రామీణ ప్రాంతాల్లో నూటికి 80% ఉన్న వ్యవసాయ కూలీల సమస్యలపైన పనిచేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘంలో చేరి కూలీ పోరాటాల ఉద్యమంలో విస్తృతంగా పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఆ తర్వాత సమాజంలో సగభాగం ఉన్న స్త్రీలు దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు, విద్యా, వైద్యంలో అన్ని రంగాలలో వివక్ష గురవుతున్న పరిస్థితి చూసి మహిళల సమస్యలపై పోరాడుతున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) సంఘంలో చేరి వారు నిర్వహిస్తున్న అనేక ఉద్యమాల్లో పాలుపంచుకోవడం జరిగిందని తెలిపారు. గ్రామస్థాయి నుండి ప్రారంభమైన ఉద్యమ ప్రస్థానం మండల కార్యదర్శిగా, జిల్లా కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా అవకాశం కల్పించిన ఐద్వా సంఘం నేడు హైదరాబాదులో జరిగిన జాతీయ మహాసభల్లో కేంద్ర కమిటీ సభ్యురాలిగా ఎన్నుకున్నారని తెలిపారు.ఈ సందర్భంగా మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ఇంకా పరిష్కారం కావలసి ఉన్నాయని ఉన్నారు. సమాజంలో నేటికీ పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, పర్యావరణ సంక్షోభం ఎదుర్కొంటుందని ఇవన్నీ మహిళలకు మరింత భారంగా మారాయని అన్నారు. మహిళలకు స్వంత ఆదాయం లేకపోవడం వల్ల కుటుంబ పరిస్థితుల్లో నిర్ణయ సామర్థ్యం తగ్గిపోతోందని తెలిపారు. నిరక్షరాస్యత ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో బాలికల విద్యపై నిర్లక్ష్యం కొనసాగుతోందని ఆవేదన వెలిబుచ్చారు. మహిళపై హింస, లైంగిక దాడులు, గృహ హింస, వేధింపులు, అత్యాచారాలు హత్యలు వంటి సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. ప్రధానంగా మహిళలు ఆరోగ్యం, పోషకాహార సమస్యలు,ప్రసూతి ఆరోగ్యం, పౌష్టికాహార లోపం వంటి అంశాలు అవసరమైన ప్రాధాన్యం పొందడం లేదని అన్నారు. ఇవి పరిష్కారం కావాలంటే మహిళలకు చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్ల అమలు చేయాలని అందుకు చట్టం కూడా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. పాలకులు మద్యం, మత్తు పదార్థాలు నిషేధించక పోవడం వల్ల నూటికి 90 శాతం మహిళలపై వీటి వల్ల దాడులు జరుగుతున్నాయని ఎప్పటికైనా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో నిషేధించాలని కోరారు. సినిమాలలో అశ్లీలత, సోషల్ మీడియాలో విచ్చలవిడితనం అరికట్టాలని, మహిళలను వ్యాపార ఆట వస్తువులుగా ప్రకటనలు కూడా నిషేధించాలని సూచించారు. మహిళా కేసులు కోర్టులలో వేలాదిగా పెండింగులో ఉంటున్నవని ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి త్వరితగతిన పరిష్కారం చూపి నిందితులకు శిక్షలు వేసే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించాలి విబిజీరామ్ చట్టాన్ని తొలగించాలి, కులం పేరా, మతం పేరా స్త్రీలను రెండవ పౌరురాలుగా చూస్తున్న మత ఉన్మాదుల నుండి మహిళలను రక్షించు కోవడానికి ప్రతి మహిళ పోరాడాలని అందుకు రానున్న కాలంలో అన్ని వర్గాల మహిళలను సమీకరించి మరిన్ని ఉద్యమాలు చేపడతామని ప్రభావతి తెలియజేశారు.ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా నుండి కేంద్ర కమిటీ ఎన్నికైనా పాలడుగు ప్రభావతికి జిల్లా, మండల, గ్రామస్థాయి మహిళా సంఘ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# చెరువు మాదారం ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ





**ఖమ్మం ప్రతినిధి మన ప్రజావాణి:**నూతనంగా ఏర్పాటు చేసిన చెరువు మాదారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ ఆకస్మికంగా సందర్శించి అక్కడ రోగులకు అందుతున్నటువంటి సేవలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేస్తూ మరింతగా సేవలను అందించాలని తద్వారా ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. అదేవిధంగా కొత్తగా మంజూరు కాబడిన షెడ్ నిర్మాణమును మరియు ఇతర తాత్కాలిక రిపేర్లను పరిశీలించి పనులను త్వరగా పూర్తిచేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.లికాగా చెరువు మాదారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాట్లు ఆ తర్వాత ప్రస్తుతం అందుతున్న సేవల ఆవశ్యకతపై అనాడు ప్రజావాణి తెలుగు దినపత్రిక ఖమ్మం బ్యూరో ప్రతినిధి సమగ్ర కథనాలు అందించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు జిల్లా స్థాయి అధికారులతో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని వైద్యులను కేటాయించి చెరువు మాదారం రాజారంపేట అజయ్ తండా బుద్ధారం రాయగూడెం కొంగర కట్టు కాసారం గ్రామాలకు చెందిన రోగులకు వైద్యం అందే విధంగా చర్యలు తీసుకున్నారు ఆ మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సిబ్బంది నిత్యం సేవలు అందించడం పట్ల రోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, ఇతర వైద్యాధికారులు డాక్టర్ నాగమణి డాక్టర్ సన గ్రామ సర్పంచ్ ఎల్లయ్య సిహెచ్ఓ శాంత కుమారి హెచ్ ఈ ఓ లు చంద్రశేఖర్ వీరన్న , సీనియర్ నర్సింగ్ అధికారి మార్తమ్మ, నర్సింగ్ అధికారులు, ఫార్మసిస్టు జోష్ణ , ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనిల్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, భర్త వెంకన్న చౌదరిలే లక్ష్యంగా అసత్య ప్రచారాలు..

- ఇంటర్వ్యూ ఇవ్వలేదని ఇష్టానుసారంగా తప్పుడు ప్రచారం..ఎందుకు
- ఓ టీవీ ఛానల్ రిపోర్ట్ పై మండి పడుతున్న తెలుగు దేశము పార్టీ...
- కాశీబుగ్గ, మందస పోలీసు లకు పిర్యాదు చేసిన తెలుగు దేశము పార్టీ నేతలు







**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస నియజక వర్గాన్నీ వందల కోట్ల రూపాయలు తో అబివృద్ధి చేస్తున్న పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష చేస్తున్న అబివృద్ధి నీ చూసి ఓర్వ లేక ఆమెపై అలాగే ఆమె భర్త వెంకన్న చౌదరిల పై నిరాధార ఆరోపణలు చేస్తూన్న ఓ టీవీ ఛానల్ రిపోర్ట్ పై పలాస నియజక వర్గ తెలుగు దేశము పార్టీ తీవ్రంగా మండి పడ్డారు.. ఆ ఛానల్ రిపోర్ట్ పై ఈ మేరకు కాశీబుగ్గ అలాగే మందస పోలీసులకు పిర్యాదు చేశారు.. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అలాగే ఆమె భర్త వెంకన్న చౌదరిల పై తప్పుడు ప్రచారం చేసిన ఓ టివి ఛానల్ రిపోర్ట్ పై కాశీబుగ్గ పోలీసులకు తెలుగు దేశము సీనియర్ నేత పీరు కట్ల విఠల్ పిర్యాదు చేశారు.. ఈ మేరకు వారు ప్రకటన విడుదల చేశారు.. తమ చానల్ కు ఇంటర్వ్ కావాలని ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారని తెలిపారు.. ప్రస్తుతం ప్రజా సంక్షేమ పథకాలు అమలు కోసము వెళుతున్నానని తర్వాత ఇంటర్వ్ ఇస్తానని చెప్పినందుకు అహంకారము తో అసత్య ప్రచారం చానల్ లో ప్రచారం చేశారని ఆ ప్రకటనలో వివరించారు .. అబద్ధాలు అసత్య ప్రచారాలు చేస్తూ , మీడియా ముసుగులో అర్థిక దందా చేస్తున్నారని ఆరోపించారు . అనతి కాలంలో ఎంతో అబివృద్ధి చేసిన నిజాయితీ గల ఎమ్మెల్యే గౌతు శిరీష పై ఆధారాలు లేని ఆరోపణలు ప్రచారము చేసిన చానల్ రిపోర్ట్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కాశీబుగ్గ ఎస్ఐ నరసింహ మూర్తి పిర్యాదు చేశారు.అలాగే మందస మండలం తెలుగు దేశము పార్టీ మందస పోలీసకు ఛానల్ రిపోర్ట్ పై పిర్యాదు చేశారు..మీడియా ముసుగులో అర్థిక దందా కోసము ముఖ్య నేతలను టార్గెట్ చేసి అర్థిక దందా చేస్తూ పబ్బం గడుపుతూ హీరో గా చలామణి అవ్వాలని అనుకుంటున్న ఆ టివి ఛానల్ రిపోర్ట్ ర్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని తెలుగు దేశము పార్టీ నేతలు డిమాండ్ చేశారు..

# మైలారం గ్రామంలో గర్భ ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిఖరం





**నస్రుల్లాబాద్ జనవరి 28 (ప్రజావాణి)** నసురుల్లాబాద్ మండలం పరిధిలో మైలారం గ్రామం బుధవారం రోజున పశు సంవర్ధిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిఖరం నిర్వహించడం జరిగింది. ఈ శిఖరానికి గ్రామ సర్పంచ్ కే బాల హరిచంద్ర రెడ్డి ఉప సర్పంచ్ కర్ణం భాస్కర్ ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా పశు వైద్య అధికారి మారుతి పాల్గొని. పాడి రైతులకు పశుగ్రాసాల పెంపడం, దూడల పెంపకం, లింగ నిర్ధారణ వీర్యం ఎదుగు లక్షణాలు గురించి రైతులకు వివరించారు. 22 కృత్రిమ గర్భ ధారణ, నాలుగు సాధారణ చికిత్స, ఏడున్నట్టల నివారిణి, 22 మొత్తము 55 ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. అలాగే నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో పశువు వైద్య అధికారి మారుతి జే వి ఓ తుకారం ఎల్ ఎస్ ఏ వెంకటేష్. వి ఏ సురేష్. సూపర్వైజర్ తిరుపతి. గోపాల మిత్రులు జంపల సాయిలు యాదవ్. అంజని కుమార్. సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పై కుట్రలు చేస్తే సహించేది లేదు

- బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాష్ట్ర చైర్మన్ లింగాల రవికుమార్



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజాసంఘాల రాష్ట్ర చైర్మన్ దళిత బహుజన సామాజిక ఉద్యమ నేత లింగాల రవికుమార్ హెచ్చరించారు. సింగరేణి నైని కోల్ బ్లాక్ టెండర్లలో అక్రమాలు జరిగాయని భట్టి విక్రమార్క పై మీడియాలో అసత్య కథనాలు ప్రచారం చేయడం ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేయడం రాజకీయ దురుద్దేశంతో కూడినవని బట్టి విక్రమార్క ఎదుగుదలను చూసి ఓర్వలేక కుట్రలు చేస్తున్నారని లింగాల రవికుమార్ ఆరోపించారు నాడు బి ఆర్ఎస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోభాలతో చేర్చుకుని దళితుడైన భట్టి విక్రమార్క కు ప్రతిపక్ష హోదా దక్కకుండా కుట్రలు చేశారని నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా భట్టి విక్రమార్క ప్రజాపాలనలో కీలక పాత్ర పోషిస్తూ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి సంక్షేమానికి రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారని లింగాల రవికుమార్ అన్నారు నాలుగు పర్యాయాలు శాసనసభ్యుడుగా ఎమ్మెల్సీగా ప్రజల చేత ఎన్నికై అన్ని వర్గాల ప్రజాభిమానాన్ని చూరగొన్న భట్టి విక్రమార్క పై నిందలు వేస్తే ప్రజలు సహించబోరని లింగాల రవికుమార్ పేర్కొన్నారు దేశ సంపదను అంబానీ ఆదాని లకు దోచిపెడుతున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ పెద్దలు బట్టి విక్రమార్కను విమర్శించడం విడ్డూరంగా ఉందని లింగాల రవికుమార్ పేర్కొన్నారు భట్టి విక్రమార్క ఉన్నత విద్యావంతుడుగా గొప్ప విజనరీ కలిగిన నేతగా అత్యంత శక్తివంతమైన రాజకీయవేత్తగా లింగాల రవికుమార్ అభివర్ణించారు.

# నిత్యజీవితములోని బోధనలో సమాచార భావ ప్రసార సాంకేతికతను జోడించండి-

- చైతన్య జైని జిల్లా విద్యాశాఖ అధికారి



**ఖమ్మం ప్రతినిధి, మన ప్రజావాణి :**పీఎం శ్రీ పాఠశాలల్లో పనిచేసే ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు ఐసిటి అంశాల పైన రెండు రోజుల శిక్షణా తరగతులు జిల్లా విద్యా శిక్షణ సంస్థ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ప్రారంభమైనాయి.ఈ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్గా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని, ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ కంటెంట్, పెడగాజి, అసెస్మెంట్ మరియు కమ్యూనికేషన్ అంశాలలో కూడా ఐసిటి వినియోగాన్ని పెంచడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ తద్వారా మెరుగైన అభ్యసన ఫలితాలను సాధించవచ్చని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ రెండు రోజులలో గూగుల్ అంశాల పైన అనగా గూగుల్ ఫామ్స్, గూగుల్ షీట్లు, గూగుల్ డాక్యుమెంట్లు, గూగుల్ స్లైడ్ లను ఎలా రూపొందించాలి,వాటిని ఎలా వినియోగించుకోవాలి,వాటి అవసరం ఏమిటి, వాటి ద్వారా పిల్లలకు మెరుగైన బోధన అభ్యసన ప్రక్రియలను ఏ విధంగా జరపవచ్చో తదితర అంశాల పైన ఇంటర్ ఆక్టివ్ గా వివరిస్తూ మరియు వచ్చిన ఉపాధ్యాయులతో అన్ని శిక్షణ అంశాలను సాధన చేయించడం జరుగుతుంది అని ఈ శిక్షణ చాలా ఉపయోగకరం-సరస్వతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూసుమంచి, ఖమ్మం, కరోనా సమయంలో కరోనా అనంతరం జరిగిన మార్పుల నేపథ్యంలో విద్యాబోధనలో సాంకేతిక వినియోగం చాలా పెరిగింది. నిరంతరం పై అధికారుల నుండి గూగుల్ ఫార్మ్స్ షీట్లు, డాక్యుమెంట్లను పంపిస్తే వాటిని నింపడం వరకే చేస్తున్నాము కానీ వాటిని ఎలా తయారు చేసుకోవాలి ఎలా వినియోగించుకోవాలి వాటి వలన మా విద్యార్థులకు ఏమి ఉపయోగం జరుగుతుందో ఈ శిక్షణ కార్యక్రమంలో స్పష్టంగా తెలుసుకున్నాం దీనివల్ల మా విద్యార్థులకు మేలు జరుగుతుంది. మొత్తం ఖమ్మం జిల్లాలోని 28 పీఎంశ్రీ పాఠశాలల్లోని 508 ఉపాధ్యాయులకు రెండు విడుతలగా సాంకేతిక వినియోగము, ఐసిటి అంశాల పైన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. పీఎం శ్రీ పాఠశాలలుగా ఎంపికైన ఉన్నత పాఠశాలలో సాంకేతిక వినియోగం విస్తృతంగా పెరిగింది .దీని నేపథ్యంలో ప్రతి పాఠశాలకు ఒక లాప్టాప్ ను మరియు ఉపాధ్యాయులకు ట్యాబ్ లను అందజేశారు. ఈ ట్యాబ్లను ఉపయోగిస్తూ, సాంకేతిక అంశాల పైన విద్యార్థులకు నాణ్యమైన బోధన ఏ విధంగా అందించవచ్చు అనేది ఈ శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని కోర్సు కోఆర్డినేటర్ గా ఉన్న జిల్లా ఏ ఎం ఓ పెసర ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# పెబ్బేరు మున్సిపాలిటీ బిఆర్ఎస్ ప్రధాన నాయకులు కాంగ్రెస్ లో చేరిక

- ఎమ్మెల్యే తుడి మేగా రెడ్డి అభివృద్ధి వైపు అడుగులు



**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :**పెబ్బేరు మున్సిపాలిటీకి చెంది న మాజీ ఎంపిటిసి, మాజీ కోఆప్షన్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్, మాజీ వార్డు సభ్యుడు అయిన ఐజాక్ తో పాటు బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గంధం వెంకటయ్య, నరేందర్ లు బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి డీసీసీ అధ్యక్షులు శివసేన రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కాంగ్రెస్ పార్టీకి అవసరం ఉన్న సమయంలో మీరు రావడం అభినందనీయమని రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించేందుకు మీరు మనస్ఫూర్తిగా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ హయంలో పదవుల్లో ఉన్నామే తప్ప ఎలాంటి మర్యాదలు ఉండేవి కావని నేను కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాలు ప్రతి నిరుపేద కందుతున్నాయని ఆకర్షితులమై నేడు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వారు పేర్కొన్నారు కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గురుకుల విద్యార్థి సంగీత మృతి పై సమగ్ర విచారణ చేయాలి.

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రూసేగాం భూమయ్య.



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ ప్రతినిధి జనవరి ఆర్ సి ప్రతినిధి.28:** కామారెడ్డి జిల్లా గురుకుల విద్యార్థి సంగీత మృతి పై సమగ్ర విచారణ చేయాలి విద్యార్థి కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలి. వారి కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రూసేగం భూమయ్య మాదిగ డిమాండ్ చేశారు. అయన మాట్లాడుతూ...ప్రిన్సిపాల్ సునీత క్లాసు టీచర్ మరియు ఆటో డ్రైవర్ కాశీనాథ్ ఆటోలో మరో వ్యక్తి అంగోత్ దుర్గ తప్పుడు సమాచారం ఇచ్చిన వ్యక్తి సస్పెండ్ చేయాలి క్లాస్ టీచర్ ను విచారణ చేసి అరెస్ట్ చేయేలాన్నారు.బోర్లం ఎస్సీ గురుకుల పాఠశాలలో విద్యార్థి సంగీత మృతి అత్యంత దురదృష్టకరమైన ఘటన అని, దీనికి కారణమైన వారిపై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. రాత్రి సమయంలో విద్యార్థులు (1)సంగీత(2) అంజలి (3)భాను శ్రీ( 4)మానస (5)వైశాలి(6) కృష్ణవేణి ఆరు గురు బయటకు ఎందుకు పంపించారో స్పష్టమైన సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. విద్యార్థులతో పనులు చేయించటం, శ్రమకు గురి చేయడం అమానుషం, సిగ్గుచేటు అని తీవ్రంగా ఖండించారు. గురుకుల పాఠశాలలపై విద్యాశాఖ అధికారుల సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని అన్నారు. వెంటనే సంబంధిత శాఖాపరమైన విచారణతో పాటు క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించి, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం సంపూర్ణంగా అండగా నిలవాలని కోరారు.ఈ ఘటనపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఇకపై ఇలాంటి ఘటనలు జరగకుండా గురుకుల వ్యవస్థపై ప్రత్యేక పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేయాలని కూడా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ వెండి యాదవరావు మండల అధ్యక్షులు శంకర్ మాదిగ ఉపాధ్యక్షులు లోకొండే తుకారం మాదిగ జుక్కల్ మండల ప్రధాన కార్యదర్శి సురేష్ శేఖాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులులోకొండే గంగాధర్ దిగంబర్ నాందేవ్ సాయిలు ఎమ్మార్పీఎస్ తదితరులు పాల్గొన్నారు.

# రేడియల్ రోడ్డు నిర్మాణం నిలిపివేయాలి



**రాజేంద్రనగర్, జనవరి 28 (మన ప్రజావాణి):** నర్కూడ లో రేడియల్ రోడ్ సర్వే పనులను అడ్డుకున్న రైతులు సర్వే నిర్వహిస్తున్న అధికారులను ఎలా నిర్వహిస్తున్నారని రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఓబీసీ మోర్చా కిసాన్ ప్రధాన కార్యదర్శి నాన్న వాళ్ల కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం శంషాబాద్ మండల పరిధిలోని నర్కూడ గ్రామంలో విలేకరుల సమావేశంలో కుమార్ యాదవ్ మాట్లాడుతూ శంషాబాద్ నుండి షాబాద్ వరకు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న ఈ రేడియల్ రోడ్డు నిర్మాణం ఎందుకోసం ఎవరికి ఉపయోగ ఉంటుందని అధికారులను ప్రశ్నించారు. రైతుల జీవితాలతో ఆడుకుంటున్న రోడ్డు నిర్మాణ పనులకు మేము అంగీకరిస్తున్నామని, ఈ యొక్క ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. నూతన రోడ్డు నిర్మాణ ప్రతిపాదన ద్వారా వేలాది మంది రైతులు జీవనం కోల్పోతుందని అన్నారు. ప్రభుత్వానికి ఏ మాత్రం సిద్ధ శుద్ధి ఉన్న శంషాబాద్ షాబాద్ రోడ్డు ను పూర్తి చేసి కొత్త రోడ్డు నిర్మాణ పనులకు ప్రతిపాదన తీసుకురావాలని సూచించారు. కొత్త రోడ్లకు ప్రతిపాదనతో ప్రభుత్వ కమిషన్ల కోసమే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని తీవ్రంగా ఆరోపించారు. అధికారులను అడ్డుకున్న రైతులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతి పట్ల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సంతాపం




**నల్లగొండ బ్యూరో జనవరి 28 (ప్రజావాణి):** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ అకాల మరణం పట్ల రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రజా నేతగా ఎదిగిన అజిత్ పవార్ మరణం మహారాష్ట్ర రాజకీయాలకు,ఆ రాష్ట్ర ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. ప్రజా సేవలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఈ దుఃఖ సమయంలో పవార్ కుటుంబ సభ్యులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అజిత్ పవార్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబానికి ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం ఇవ్వాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.

# మమత మెడికల్ కళాశాలకు నేత్ర , అవయవ దానం

- కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన వైద్య విద్యార్థులు సిబ్బంది



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** ఖమ్మం జిల్లా చింతకాని మండలం ఈనాడు రిపోర్టర్ చావా అరుణ్ కుమార్ మామ బొబ్బిల్లి ఆదినారాయణ (85) ఖమ్మం నగరం బురహాన్‌పురంలో బుధవారం ఉదయం గుండెపోటుతో కన్నుమూయడం తో మరణ వార్త కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు, పరిచయస్తులను తీవ్రంగా కలచివేసింది.ఆయన మరణానంతరం కూడా మానవ సేవే మాధవ సేవే లక్ష్యంగా, బొబ్బిల్లి ఆదినారాయణ కుటుంబ సభ్యులు ఆదినారాయణ కళ్లను ఖమ్మం నేత్ర నిధికి దానం చేయడం, అలాగే వారి పార్థివ దేహాన్ని మమత కళాశాల వైద్య విద్యార్థుల విద్యా ప్రయోజనార్థం అందజేయడం అభినందనీయం, ఆదర్శప్రాయమైన నిర్ణయమని ఈ మహోన్నత సేవ ద్వారా ఇరువురికి కంటి(చూపు) వెలుగు కలిగించడంతో పాటు, మమత వైద్య కళాశాల విద్యార్థులకు విజ్ఞానం అందనుంది. కుటుంబ సభ్యులు చేసిన అవయవ దానం పట్ల మమత మెడికల్ కళాశాల వైద్య విద్యార్థులు కళాశాల సిబ్బంది ప్రశంసించి కృతజ్ఞతలు తెలిపారు.

# క్లస్టర్ ఇన్చార్జిగా ముచ్చు వీర వెంకట సత్యనారాయణ నియమకం



**ప్రజావాణి ప్రతినిధి దేవీపట్నం జనవరి 28 :** రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఇందుకూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ముచ్చు వీర వెంకట సత్యనారాయణ ను, రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిర్యాల శిరీషదేవి, మరియు నియోజకవర్గ పరిశీలకులు కొల్లు బోయిన శ్రీనివాస్ యాదవ్ ఆదేశాలతో దేవీపట్నం మండలం క్లస్టర్ ఇన్చార్జిగా నియమిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గోళ్ల చంటిబాబు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వారు మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి శమబిత స్థానాలు కల్పించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ విధి విధానాలు లోబడి పని చేయాలని ఆయన అన్నారు.

# జమ్మికుంట హుజురాబాద్ లో ఎన్నికల కేంద్రాలను తనిఖీ చేసిన

- పోలీస్ కమిషనర్,సిపి గౌష్ ఆలంనేడు క్షేత్రస్థాయిలో పర్యటించారు
- హుజూరాబాద్ఏసీపీ మాధవి జమ్మికుంట ఇన్?స్పెక్టర్ రామకృష్ణహుజూరాబాద్ ఇన్?స్పెక్టర్ కరుణాకర్,






**జమ్మికుంటజనవరి 28 (ప్రజావాణి):** హుజూరాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీల్లో త్వరలో జరగనున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం నేడు క్షేత్రస్థాయిలో పర్యటించారు ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలు స్ట్రాంగ్ రూమ్‌లు కౌంటింగ్ కేంద్రాలను ఆయన వ్యక్తిగతంగా పరిశీలించారుముఖ్య పర్యవేక్షణ అంశాలునామినేషన్ కేంద్రాలు: హుజూరాబాద్, జమ్మికుంట పురపాలక సంఘ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి, అక్కడ కల్పించిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు?స్ట్రాంగ్ రూమ్‌లు ఽ కౌంటింగ్ కేంద్రాలు: హుజూరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, జమ్మికుంట డిగ్రీ పీజీ కళాశాలల్లో ఏర్పాటు చేయబోయే కౌంటింగ్ కేంద్రాలను, బ్యాలెట్ బాక్సుల భద్రత కోసం కేటాయించిన స్ట్రాంగ్ రూమ్‌లను సిపి క్షుణ్ణంగా తనిఖీ చేశారుభద్రతా సూచనలు: ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద నిరంతరం నిఘా ఉంచాలని, బందోబస్తు విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని సూచించారుఈ పర్యటనలో సిపితో పాటు ఏసీపీ మాధవి, జమ్మికుంట ఇన్?స్పెక్టర్ రామకృష్ణహుజూరాబాద్ ఇన్?స్పెక్టర్ కరుణాకర్, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# పలాస జంట పట్టణాల్లో వైద్యము పేరుతో భారీ ఆర్థిక దోపిడి ,?

- మధ్య వర్తులకు గాలము వేసి మెడికల్ ఆర్థిక దందా నడుస్తుంది..
- సీరియస్ అయిన రోగులు పేరుతో అర్థిక దందా నడుస్తుంది..
- నార్మల్ డెలివరీకు అవకాశము ఉన్న.. పెరుగుతున్న సిజేరియన్ ఆపరేషన్లు.?
- ఎబ్ సాటమి అలాగే ఫోర్ షిప్స్ వైద్యం మరిచి పోయిన వైద్యులు
- జంట పట్టణాల్లో 78 శాతము సిజరేయన్లనేని గణాంకాలు వెల్లడిస్తున్నాయి..
- అమలు కాని సర్కార్ నిబంధనలు..
- అవకాశం ఉన్న ధనం కోసం సిజేరియన్ సర్జరీలు..
- ఓ స్వచ్ఛంద సంస్థ వెల్లడించిన వివరాలు





**పలాస ప్రజావాణి ప్రతినిధి:** వైద్య నారాయణ హరి అన్న సమేతకు అనుకూలంగా భగవంతుడు తర్వాత దేవుడు అని పేరుగాంచిన వైద్యులు ఇప్పుడు కొందరు దక్షర్లు ధనార్జనే ధ్యేయంగా వైద్యము చేయడం వల్ల ఇక్కడ పెద్ద చర్చ జరుగుతుంది. భగవంతునితో సమానంగా పేరు తెచ్చుకున్న వైద్యులు కొందరు తమ జేబులు నింపుకునేందుకు వీలుగా నిబంధనలకు విరుద్ధంగా వైద్యం వైద్యం పేరుతో అక్రమ సంపాదనకు పూనుకున్నారు. దీనికి సంబంధించి ఒక స్వచ్ఛంద సంస్థ వివరాలు ఎలా ఉన్నాయి. గర్భస్థ మహిళలపై ఆదాయం పెంచుకునేందుకు వీలుగా ఇక్కడ వైద్యం అందిస్తున్నారు అన్న సమాచారం ఉంది..ముఖ్యంగా అవసరం లేకుండా సిజేరియన్ అంటే తల్లి లేదా బిడ్డకు వైద్యపరమైన కారణాలు లేనప్పటికీ, తల్లి అభ్యర్థనపై చేయించుకోవడం, దీనిని 'తల్లి కోరికపై సిజేరియన్ డెలివరీ' ఇది ఒక శస్త్రచికిత్స, కానీ వైద్యులు సాధారణంగా సాధారణ ప్రసవానికి ప్రాధాన్యత ఇస్తారు.. నార్మల్ డెలివరీ అవకాశమున్న దనార్జన కోసం అవసరం లేకుండా సిజేరియన్ ఆపరేషన్ చేస్తున్నారని ఓ స్వచ్ఛంద సంస్థ వెల్లడి చేసింది..మహిళలు గర్భస్థం డెలివరీ టైంలో తీసుకోవలసిన వైద్యులు. ఫోర్ సిప్స్ అబ్ సాటమీ లాంటి వైద్యం అందించే పరిస్థితి ఉన్నప్పటికీ.. అది కష్టతరమని దానికి సమయం ఎక్కువగా తీసుకుంటుందని ఆలోచించుకొని కొందరు వైద్యులు సిజేరియన్ కి నువ్వు చూపుతున్నారని ఆ సంస్థ వెల్లడించింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి ప్రసవ సమయం లో సమస్యలు తలెత్తినప్పుడు (ఫేటల్ డిస్ట్రెస్, కార్డ్ ప్రొలాప్స్) లేదా తల్లికి గుండె జబ్బులు వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు సిజేరియన్ అవసరం కావచ్చు, కానీ ఆరోగ్యకరమైన గర్భంలో అవసరం లేకపోతే సాధారణ ప్రసవమే ఉత్తమం.సిజేరియన్ అవసరమయ్యే పరిస్థితులు (వైద్యపరంగా)ప్లాసెంటా ప్రివియా: మాయ గర్భాశయ ద్వారం కవరేజ్ ను కప్పివేయడం.అమ్నిలికల్ కార్డ్ ప్రోలాప్స్:బిడ్డ కన్నా ముందు బొడ్డుతాడు జారిపోవడం. ఫేటల్ డిస్ట్రెస్: బిడ్డ గుండె కొట్టుకునే వేగంలో సమస్యలు. బ్రీచ్ ప్రెజెంటేషన బిడ్డ పాదాలు లేదా పిరుదులు ముందు ఉండటం (కొన్ని సందర్భాల్లో).అబ్స్ట్రక్టెన్ పెద్ద పైతాయుడు లేదా కటి ఎముక విరగడం వంటివి.గతంలో సిజేరియన్: కొన్నిసార్లు గతంలో సిజేరియన్ అయినవారికి కూడా మళ్ళీ సిజేరియన్ అవసరం కావచ్చు. తల్లి కోరికపై సిజేరియన్ కొన్నిసార్లు, వైద్యపరమైన అవసరం లేనప్పటికీ, తల్లులు వ్యక్తిగత కారణాల వల్ల సిజేరియన్ కోరుకోవచ్చు:ప్రసవ భయము( ఫీవర్ అఫ్ పైన్): యోని ప్రసవంలో నొప్పిని నివారించడానికి.నొప్పిని నివారించడం (వైద్దు పైన్) ప్రసవ సమయంలో కలిగే నొప్పిని తప్పించు కోవడం.నియంత్రణ ప్రణాళిక ప్రసవ తేదీని ముందుగా నిర్ణయించుకోవడం.ఆందోళన యూరిన్జీ ప్రసవం గురించి అధిక ఆందోళన ఉండటం.ముఖ్య గమనిక వైద్యులు సాధారణంగా సిజేరియన్ అనేది అవసరమైనప్పుడు మాత్రమే చేయాలని సూచిస్తారు,

# యాసంగి సీజన్ లో రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము.



**జమ్మికుంట జనవరి 28 (ప్రజావాణి):** జమ్మికుంటలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము. మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా 15 వేల రూపాయలు తక్షణమే నిధులు విడుదల చేయాలని అన్నారు. పొలాల్లో రైతు చెమట చిందుతోంది కానీ ప్రభుత్వ ఖజానా తలుపులు మాత్రం రైతన్నకు ఇంకా తెరుచుకోలేదు రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. రైతు భరోసా పేరుతో ప్రకటించిన పెట్టుబడి సాయం ఈ సీజన్ లోనూ రైతులకు రైతు భరోసా అందకపోవడం వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపిస్తోందివంట కాలం మొదలయ్యే సమయం లో. పెట్టుబడి సాయం అందిస్తేనే ఆ పథకానికి అర్థం ఉంటుంది. కానీ సంక్రాంతి పండుగ దాటినా పెట్టుబడి సాయంపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయలేకపోయింది. దీంతో మాపో విడుదల అంటూ మాటలకే పరిమితమైన పాలకుల ధోరణి రైతులను అయోమయంలోకి నెట్టుతుంది అన్నారు. రైతులు బ్యాంకులు, ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో రైతు బంధు పథకం సీజన్ కు ముందే రైతుల ఖాతాల్లో జమ అయ్యేది. మధ్యవర్తులు లేకుండా, రాజకీయ ప్రచారం లేకుండానే పెట్టుబడి సాయం నేరుగా రైతన్న చేతికి చేరింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు డిక్లరేషన్లో ఇచ్చిన హామీల అమలుపై అనుమానాలు మొదలయ్యాయి. ఎకరానికి ఏటా రూ.15 వేల పెట్టుబడి సాయం ఇస్తామనే హామీ మాటల్లోనే మిగిలి,అమల్లో రూ.12 వేలకే పరిమితమైంది. అదీ సకాలంలో అందకపోవడం వల్ల రైతు భరోసా పథకం పేరుకేపరిమితమవుతోందన్న విమర్శలు బలపడుతున్నాయి. యాసంగి సీజన్లో వరి చివరి దశకు నాట్లు చేరుకున్నాయి.. ఈ కీలక సమయంలో పెట్టుబడి సాయం అందితే రైతులకు ఊరట కలిగేది. కానీ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబించడం వల్ల రైతులకుఆశలు ఆవిరయ్యాయి. వ్యవసాయం మీద ఆధారపడి జీవించే అన్నదాతను ఇలా అనిశ్చితిలో ఉంచడం సమంజసం కాదు అని. రైతు భరోసా నిధులు విడుదల చేస్తారన్న ప్రచారం జరిగినా, అది కేవలం రాజకీయ లెక్కలకే పరిమితమైందన్న భావన రైతుల్లో పెరుగుతోంది. ఎన్నికల ముందు హామీలు, తర్వాత నిర్లక్ష్యం అన్న దృశ్యం రైతన్నను మరింత ఆగ్రహానికి గురిచేస్తోంది. రైతు భరోసా పథకం రైతుకు మేలు చేయాలంటే మాటలకన్నా చర్యలు అవసరం. సీజన్ మధ్యలో కాదు, సాగు ప్రారంభంలోనే పెట్టుబడి సాయం అందాలి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతు భరోసాను తక్షణమే విడుదల చేయాలని అన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ కోరారు



**నల్లగొండ బ్యూరో జనవరి 28 (ప్రజావాణి):** జిల్లాలోని 6 మున్సిపాలిటీలు,నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని, వార్డు సభ్యులకు నిర్వహించే ఎన్నికల సందర్భంగా బుధవారం అన్ని మున్సిపాలిటీలలో ఎన్నికల నోటిఫికేషన్ ప్రచురించడం జరిగిందని తెలిపారు.ఈనెల 28 నుండి 30 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని,ఈ నెల 31న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 3 న నామినేషన్ల ఉపసంహరణ అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రచురించడం జరుగుతుందని, ఫిబ్రవరి 11 న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ఉంటుందని, ఫిబ్రవరి 13 న ఉదయం 8 గంటల నుండి ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నామినేషన్ల స్వీకరణకు ప్రతి మున్సిపాలిటీలో నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 70 మంది రిటర్నింగ్ అధికారులు, 68 మంది సహాయ రిటర్నింగ్ అధికారులను నియమించామని, ప్రతి ఆర్ ఓ కు రెండు లేదా మూడు వార్డులు వస్తాయని ,అన్ని నామినేషన్ కేంద్రాలలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేశామని, మున్సిపల్ ఎన్నికలలో బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేయడం జరుగుతుందని, బ్యాలెట్ పేపర్ ముద్రణ ,ఇతర అన్ని చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.అభ్యర్థులు నామినేషన్ వేసిన రోజు నుండి ఎన్నికల ఖర్చు బుక్ చేయడం జరుగుతుందని, నామినేషన్లు వేసే సమయంలో అభ్యర్థితో పాటు, మరో ఇద్దరిని నామినేషన్ వేసే ఆర్ ఓ గదిలోకి అనుమతించడం జరుగుతుందని, అలాగే రెండు వాహనాలకు అనుమతి ఉంటుందని తెలిపారు. మున్సిపాలిటీలలో నామినేషన్ వేసే జనరల్ అభ్యర్థులు డిపాజిట్ కింద 2500, ఎస్సీ ఎస్టీలు 1550, మున్సిపల్ కార్పొరేషన్ లో జనరల్ అభ్యర్థులు 5000, ఎస్సీ, ఎస్టీ, బీసీలు 2500 డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని, కార్పొరేషన్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థి లక్షల 50 వేల వరకు, మున్సిపాలిటీ లో పోటీ చేసే అభ్యర్థులు లక్ష రూపాయల వరకు ఎన్నికలలో ఖర్చు చేసేందుకు అనుమతి ఉంటుందని తెలిపారు.పార్టీ తరఫున ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు నామినేషన్లు ఉప సంహరణ అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటించే లోపు ఏ,బి ఫారం లు సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి తక్షణమే అమల్లోకి వచ్చినందున మున్సిపాలిటీలలో బ్యానర్లు ,హోర్డింగులు, జెండాల వంటి అన్నింటిని తొలగించడం జరిగిందని ,ఎఫ్ ఎస్ టి ,ఎస్ఎస్ టి బృందాలన్ని నిన్నటి నుండే రంగంలోకి దిగాయని ,ఎన్నికల ప్రవర్తన నియమావళి ఎన్నికలు జరిగే ప్రాంతాలలోనే అమలులో ఉంటుందని తెలిపారు.జిల్లాలో మిర్యాలగూడ, దేవరకొండ, నందికొండ, హాలియా, చిట్యాల, చండూరు మున్సిపాలిటీలతో పాటు నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కలుపుకొని 3 లక్షల 9 వేల 97 మంది ఓటర్లు ఉన్నారని ,162 వార్డులు, 475 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు కల్పించడం జరిగిందని, పోలింగ్ రోజున 100 మీటర్ల పరిధిలో బి ఎం ఎస్ ఎస్163వ సెక్షన్ అమల్లో ఉంటుందని, ఓటర్లను ప్రలోభ పెట్టే పనులు ఎవరు చేయకూడదని అన్నారు. ఫిబ్రవరి 13 న నిర్వహించే ఓట్ల లెక్కింపు సందర్భంగా అలాగే పోలింగ్ రోజున ఏజెంట్ నియామకానికి పేర్లను ముందే ఇవ్వాలన్నారు. జిల్లాకు జనరల్ అబ్జర్వర్ గా రాష్ట్ర ఎస్ సి అర్బీ డైరెక్టర్ రమేష్ ను రాష్ట్ర ఎన్నికల సంఘం నియమించడం జరిగిందని ,జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అందరు సహకరించాలని కోరారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులు ఉన్నట్లయితే జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 కి తెలియజేయాలని కలెక్టర్ కోరారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛగా నిర్వహించడంలో రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని, ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు నామినేషన్ మొదలుకొని, కౌంటింగ్ వరకు అన్ని నియమ, నిబంధనలు తప్పకుండా పాటించాలని, ప్రచారానికి ముందస్తు అనుమతులు తీసుకోవాలని, ర్యాలీలలో పాల్గొనేవారి సంఖ్య ,రూట్ ను ముందే పోలీసులకు తెలియజేయాలని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య వార్తలు నమ్మవద్దని, ఎన్నికలు స్వేచ్ఛగా నిర్వహించేలా సహకరించాలని కోరారు.

# సీఎం కప్ మండల స్థాయి క్రీడ పోటీలు కు సమావేశం

- మున్సిపాలిటీ పరిధిలో రిజిష్ట్రేషన్ చేసుకోవాలి
- ఎంపీడీఓ పద్మావతి తెలిపారు



**జమ్మికుంట జనవరి 28(ప్రజావాణి ) :** జమ్మికుంట మండలంలోని పలు గ్రామాల్లోతో నెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరుగవలసిన మున్సిపల్ మండల స్థాయి సిఎం -కప్ క్రీడా పోటీలను అనివార్య కారణాలవల్ల వాయిదా పడినట్లు ఎంపీడీఓ పద్మావతి తెలిపారు.తిరిగి ఫిబ్రవరి 2/02/2026 03/02/2026 తేదీలలో జరిగే మండల స్థాయి కి విధక్షస్థలో అనగాకోరపల్లి, మడిపల్లి, బిజిగిరిషరీఫ్, మాచనపల్లి,తనుగుల, వావిలాల క్లస్టర్లలో సెలెక్ట్ అయిన క్రీడాకారులు హాజరు కావాలి. అదే విధంగామున్సిపాలిటీ పరిధిలో రిజిష్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులు అందరూ కూడా ఈ క్రీడాపోటీలకు జెడ్.పి.హెచ్.ఎస్ కోరపల్లి స్కూల్ మైదానంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్లేయర్ జిరాక్స్ కాపీ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు తో హాసరుకావాల్సిందిగా మండల విద్యాధికారి హేమలత తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వైద్య,, ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ వివిధ విభాగాల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పి.హెచ్.సి. లలో పని చేసే ప్రతి సిబ్బంది అటెండెన్స్ ను పర్యవేక్షించాలని, అనుమతిలేని సెలవులు, గైర్హాజరుపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏఎన్సి రిజిస్ట్రేషన్ వంద శాతం జరగాలన్నారు. 4 సార్లు పరీక్షలు జరిగివుండాలని తెలిపారు. ప్రతి వైద్యాధికారి తన పరిధిలోని ఆశా కార్యకర్తలతో రెగ్యులర్ గా సమావేశాలు పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రయివేటు ఆసుపత్రుల్లో ఆపరేషన్లు ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రతి కేసును పరిశీలించి, అవసరంలేని ఆపరేషన్లు నిరోధించాలన్నారు. గర్భిణీ లకు చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహించిన ప్రైవేట్ ఆసుపత్రులపై కూడా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా తమ పరిధిలో ఇంటింటి సర్వే చేస్తూ గర్భిణి మహిళల వంద శాతం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల దగ్గర ఉన్న వసతులు ప్రైవేటు ఆసుపత్రులలో లేవని దీనిపై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వీలైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సి సెక్షన్ డెలివరీలను నివారించాలని అన్నారు. ప్రతి సెక్షన్ ఆపరేషన్ పై ఆడిట్ రిపోర్ట్ ఉండాలని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో వంద శాతం పిల్లలకు టీకాలు వేయించాలని, వైద్య అధికారులు టీకాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి ఆశా కార్యకర్త ఫాలో అప్ చేయాలని అన్నారు. ఎల్ఎంపి రిజిస్టర్స్ రాయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో ఎన్.సి.డి. సర్వే పూర్తి చేసి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, వైద్య అధికారులు తమ పరిధిలో ఆశా కార్యకర్తలతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపాలని అన్నారు. ఎన్.సి.డి. సర్వె నిర్వహణలో ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం, ఎం.ఎల్.హెచ్.పి. పాత్ర ఎంత ఉండాలో నిర్దేశించుకోవాలని అన్నారు. ఆరోగ్య మహిళకి వైద్యాధికారికి లక్ష్యాలు ఇచ్చి, వాటిని ఆన్లైన్ చేసి, మానిటరింగ్ చేయాలన్నారు. టీబీ నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, నిర్దేశించిన లక్ష్యం మేరకు అనుమానితులను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షల ఫలితాలు త్వరగా అందించేలా చూడాలని అన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రానికి సంబంధించి ఎంత మంది ఓపి, ఎన్ని సాంపుల్ సేకరించింది, ఎన్ని రిపోర్టులు 24 గంటల్లో అందించింది, ఎన్ని తిరస్కరించింది వివరాల నివేదిక ప్రతినెలా సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పరీక్షలు జరిగినప్పుడు ప్రజలకు మనపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి.కి లక్ష్యాలు కేటాయించి వైద్య పరీక్షల శాంపిల్స్ సేకరించాలని అన్నారు. ఆర్బిఎస్ కె టీమ్ వంద శాతం పిల్లల్ని స్క్రీనింగ్ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లాలని, ప్రభుత్వ వసతి గృహాలు రెగ్యులర్ గా సందర్శించి, అవసరమైన పిల్లలకు వైద్య సేవలు అందించాలని అన్నారు. సికిల్ సెల్ లక్ష్యం పూర్తి చేయాలని, గుర్తించిన వారికి తగు చికిత్స అందించాలని తెలిపారు. ఎయిడ్స్ పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. మధిరలో క్రొత్త బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో ఆపరేషన్ల అవసరం గుర్తించిన వారికి ఆపరేషన్లు చేపట్టాలని అన్నారు. దత్తత నియమాల ప్రకారం పొందేలా చూడాలన్నారు. మూడవ అమ్మాయి పుట్టినచోట వారిని ట్రాక్ చేయాలన్నారు. వేసవికాలంలో హీట్ వేవ్ దృష్ట్యా ఓఆర్ఎస్, ప్రథమ చికిత్స మందులు అన్ని ఆరోగ్య కేంద్రాల్లో తగినంత అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. చందు నాయక్, డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి డా. వేణు మనోహర్, పీవో లు డా.సుబ్బారావు,డా. బిందుశ్రీ, డా. ప్రవీణ, ప్రోగ్రామ్ అధికారులు, వైద్యాధికారులు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల పర్వం ప్రారంభమైంది పట్టణంలోని 30 వార్డులలో బిజెపి అభ్యర్థులుసిద్ధం

- బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు బిజెపినాయకులు





**జమ్మికుంట జనవరి 28 (ప్రజావాణి)**భారతీయ జనతా పార్టీ జమ్మికుంట మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు నామినేషన్ల పర్వం ప్రారంభమైంది పట్టణంలోని 30 వార్డులలో బిజెపి అభ్యర్థులు అందరూ నామినేషన్లు వేస్తున్నారని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కనుమల్ల విజయ, పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ అన్నారుఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జమ్మికుంట ఎన్నికల ప్రబారి పుప్పాల రఘు, సహ ప్రబారి దొంతర రమేష్ యాదవ్, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి, సర్పంచ్ దాట్ల వీరస్వామి, అబిడి తిరుపతిరెడ్డి ,మట్ట పవన్ రెడ్డి, ఈ ప్రభాకర్ రావు, కుమార్, తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికలలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ విజయం దిశగా అడుగులు



**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :**అమరచింత మండలంలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యకర్తలతో మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ సిద్ధం కావాలని తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు యువ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి పార్టీ సంబంధించిన దిశా నిర్దేశం చేయడం జరిగింది ఈ సందర్భంగా విజయ్ యాదవ్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాలని మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్ని వార్డులలో పోటీ చేసి ఎస్సీ ఎస్టీ బిసి లా సత్తా చాటాలని తెలియజేస్తూ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు విజయ్ యాదవ్ తో పాటు అమరచింత యువ నాయకులు పాల్గొన్నారు

# కండే పోషం కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు





**మంథని,మన ప్రజావాణి జనవరి 28:**రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో, రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం నాన్న కండె మల్లయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా,వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,అనంతరం వారికుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి,ఈ కష్ట సమయంలో తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# ఎన్నికల హామీ అమలు పోతుగల్ లో మూడు తాండాలకు తాగునీటి భరోసా

- దాత సహకారంతో మూడు కొత్త బోర్ల పనులు ప్రారంభం... ప్రజల్లో హర్షం





**షాబాద్// జనవరి 28( ప్రజావాణి):**పోతుగల్ గ్రామపంచాయతీ పరిధిలోని తాండాల ప్రజలు ఏళ్లుగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేస్తూ, దాత మహమ్మద్ ముక్రమ్ షరీఫ్ సహకారంతో గౌరవ సర్పంచ్ పామెన నర్సింలు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీకి చెందిన మూడు తాండాల్లో మూడు కొత్త బోర్లను వేయించేందుకు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పామెన నర్సింలు, ఉపసర్పంచ్ నేరెట్ల సావిత్రి, గ్రామ కార్యదర్శి అశోక్?తో పాటు వార్డు సభ్యులు కేశవల్లి కరుణాకర్ రెడ్డి, మూడవత్ గోపాల్, కుమ్మరి చంద్రశేఖర్, విస్లావత్ తారాసింగ్ పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు పీరంపల్లి యాదయ్య, కావలి శ్రీనివాస్, కేతావత్ బాల్య నాయక్, కేతావత్ కిషన్ నాయక్, సయ్యద్ మోసిన్, సయ్యద్ ఆసిఫ్ అలీ, సయ్యద్ నవాజ్, పామెన రాజు, నేరెట్ల నరేందర్, కామారెడ్డి విజయ్ కుమార్, కేతావత్ సంజు ప్రసాద్ నాయక్, కేతావత్ నాగేష్, నాగరకుంట మహేందర్, రాజ్ కుమార్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా గ్రామపంచాయతీ పాలన కొనసాగుతుందని తెలిపారు. ముఖ్యంగా తాండాల ప్రజల దాహార్తిని తీర్చే ఈ నిర్ణయం గ్రామాభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. మూడు తాండాల్లో బోర్ల పనులు ప్రారంభం కావడంతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందనే ఆశ ప్రజల్లో వ్యక్తమైంది. ఎన్నికల హామీని మాటలకే పరిమితం చేయకుండా కార్యరూపం దాల్చేలా చేసిన గ్రామపంచాయతీ పాలకవర్గానికి, అలాగే దాత మహమ్మద్ ముక్రమ్ షరీఫ్‌కు తాండాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# నిజాయితీ గల ఉద్యోగికి నిత్యాదరణ.

- ఉత్తమ ఆర్డీవో సూర్యనారాయణకు ఘన సన్మానం.
- విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య.



**కోదాడ, జనవరి 28/ ప్రజావాణి:** విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే అధికారులకు ఎప్పుడూ ఆదరణ ఉంటుందని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. బుధవారం కోదాడ ఆర్డీవో కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీల చేతుల మీదుగా 'ఉత్తమ ఆర్డీవో' అవార్డు అందుకున్న సూర్యనారాయణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ సూర్యనారాయణ వంటి నిజాయితీ గల అధికారులు వ్యవస్థకు గర్వకారణమని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి అవార్డు అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో వారు మరిన్ని ఉన్నతమైన పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ కార్యదర్శి రఘు వర ప్రసాద్ ,ఆర్థిక కార్యదర్శి వీరబాబు, సీనియర్ సిటిజెన్ అధ్యక్షులు గడ్డం నర్సయ్య , పొట్లా జగన్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులతో పేదింటి వారి కల నెరవేరుస్తుంది..

- కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి జనవరి 28:**కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని గుండురు గ్రామంలో నూతనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది. గుండురు గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ప్రశాంత్ బుధవారం రోజున లబ్ధారుల యొక్క కాళీ స్థలంలో యువ నాయకులు ప్రశాంత్ ఆధ్వర్యంలో ముగ్గు వేశారు. గ్రామానికి నూతన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో ఇరు కుటుంబాల సభ్యులు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ యువ నాయకులు ప్రశాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో అన్ని వర్గాల వారికి సముచిత స్థానాలు కల్పిస్తూ వారికి ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ పథకాలు లబ్ది చేకూర్చడం జరుగుతుందని, తెలిపారు. గత ప్రభుత్వ హయంలో పేదలకు ఇండ్లను ఇవ్వకుండా సామాన్య ప్రజలకు మోసం చేశారు. అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇందిరమ్మ హాయంలో ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వం గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం పాలనకు నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ప్రశాంత్, లబ్ధిదారులు అనిత సంజీవ్, పంచాయతీ కార్యదర్శి నాగనాథ్, మాజీ ఉపసర్పంచ్ బస్వంత్ పటేల్ , గ్రామ అధ్యక్షులు మారుతి పటేల్, సంజు పటేల్, బాలాజీ పటేల్, సురేష్ పటేల్, మాజీ ఎంపిటిసి దత్తు, విట్టల్ ,కాశీనాథ్, మారుతి, మాధవ్, లింగురాం, మారుతి తదితరులు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ,పాల్గొన్నారు.

# ఘనంగా విజయ గణపతి దేవాలయం 21వ వార్షికోత్సవం.

- కనులపండువగా స్వామివారి కళ్యాణం.





**కోదాడ, జనవరి 28/ ప్రజావాణి:** కోదాడ పట్టణంలోని శ్రీ విజయ గణపతి స్వామి దేవాలయ 21వ వార్షికోత్సవం బుధవారం కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా తెల్లవారు జామునే స్వామివారికి విశేష అభిషేకములు, గణపతి హోమం శాస్త్రోక్తంగా జరిపారు. తీరొక్క పూలతో స్వామివారిని అందంగా అలంకరించారు. అనంతరం సిద్ధి బుద్ధి సమేత విజయ గణపతి స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు కనులపండువగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమం అనంతరం భక్తులకు భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చలపతి హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి కృష్ణయ్య, అన్నదాత ఓరుగంటి బ్రహ్మం, కోశాధికారి వంగవీటి లక్ష్మణరావు, కొక్కు లక్ష్మీనారాయణ, చలపాటి శివకుమార్, భాస్కర్ రావు, సుందరి వెంకటేశ్వర్లు, బుడిగం వెంకటరమణ, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# మేజర్ సాయి భార్గవ్ వర్మ ను శాలువాతో సత్కరించిన హై స్కూల్ యాజమాన్యం



**చిలుకూరు జనవరి28(ప్రజావాణి)** చిలుకూరు మండల పరిధిలోని రామాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక గ్రామానికి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థి తిపిరిశెట్టి గురువయ్య కుమారులు భారతదేశ సైన్యంలో పూణేలో గల రాజ్రిఫ్ విభాగ మేజర్ తిపిరిశెట్టి సాయి భార్గవ్ వర్మ.వారు పాఠశాలను సందర్శించి విద్యార్థిని, విద్యార్థులకు భారత సైన్యంలోనీ జవాన్ నుంచి అత్యున్నతస్థాయి లెఫ్టినెంట్ జనరల్ వరకు గల వివిధ హోదాలను ప్రాధాన్యతలను వివరించారు,కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ, నైతిక విలువలు, అలవర్చుకున్న ఏడల ఆత్మస్థైర్యంతో అత్యున్నత స్థాయిలో స్థిరపడతారని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో చెన్నారం గ్రంథాలయం

- ఒకప్పుడు విజ్ఞాన కేంద్రం
- నేడు పెచ్చులూడి... అలంకారప్రాయం



**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి జనవరి 28** :ఒకప్పుడు విజ్ఞాన భాండాగా రంగా వర్ధిల్లిన నేపథ్యం. 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ భవనం కళాకాంతులు లేకుండా పెచ్చులూడి శిథిలావస్థలో చేరిన పరిస్థితి. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామపంచాయతీ గ్రంథాలయం శిథిలావస్థకు చేరి అలంకారప్రాయంగా మిగిలినట్లు గ్రామ యువత గ్రామస్తులు అంటున్నారు. ఈ గ్రంథాలయంలో గత కొన్ని సంవత్సరాలు ఎంతోమంది యువత కు విజ్ఞానాన్ని పంచింది. నేడు ఓ స్థాయిలో ఉన్న కొందరి కి ఆ గ్రంథాలయం నేర్పిన విజ్ఞానమే అనేది స్పష్టం. మళ్లీ ఆ గ్రామంలో విద్యా కుసుమాలు విద్యా వైభవం పునరావృతం కావాలంటే ప్రభుత్వ నిధులతో గ్రంథాలయాన్ని నిర్మించి ప్రారంభించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని గ్రామస్తులు యువత విద్యార్థులు అంటున్నారు. కాగా రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు కేటాయించి గ్రంథాలయం నిర్మించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించి 25 కిలోల రైస్ బ్యాగ్ అందజేసిన ఆశా వర్కర్స్



**జమ్మికుంట జనవరి 28 (ప్రజావాణి):** కరీంనగర్. జిల్లా జమ్మికుంట మండలంలోని పాపక్కపల్లె గ్రామానికి చెందిన పిట్టల వీరమల్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు పాపక్కపల్లె గ్రామానికి సంబంధించిన ఆశా వర్కర్ శనిగరపు లక్ష్మి అంగన్వాడి టీచర్ జ్యోతి మృతుని యొక్క కుటుంబాన్ని పరామర్శించి వారు తన వంతుగా ఒక 25 కిలోల బియ్యం బస్తా మృతిని కుటుంబానికి అందజేయడం జరిగినది.

# మంత్రిని కలిసిన సర్పంచ్ దేశ్ పాండే నరసింహారావు

- గ్రామ అభివృద్ధి తమ లక్ష్యం



**టేక్మాల్ జనవరి 28: (మన ప్రజావాణి)** టేక్మాల్ మండలందాదాయిపల్లి గ్రామ సర్పంచ్ దేశ్ పాండే నర్సింగరావు, తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ మర్యాదపూర్వకంగా కలుసుకొని, దాదాయ పల్లి గ్రామానికి సంబంధించిన ముఖ్యమైన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. గ్రామంలో ఉన్న మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంబంధిత అవసరాలు, అభివృద్ధి పనులపై సవివరంగా వివరణ ఇవ్వగా, మంత్రి దామోదర్ రాజనర్సింహ సానుకూలంగా స్పందించి, త్వరలోనే అవసరమైన నిధులు మంజూరు చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న సర్పంచ్ దేశ్ పాండేకు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నాయకత్వం వల్ల మన గ్రామం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇకముందు మన గ్రామానికి మంచి రోజులు రాబోతున్నాయని తెలిపారు

## మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని, మళ్ళీ సీఎం కావాలని కోరుతూ

- మేడారం సమ్మక్క సారలమ్మ వార్లకులకి ముడుపులు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించిన
- భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు




**జమ్మికుంటజనవరి 28( ప్రజావాణి):**తాడ్వాయి మండలం మేడారం భారతదేశంలో మహా కుంభమేళం మేడారం సమ్మక్క సారలమ్మ జాతర లో భాగంగా మంగళవారం వేకువజాం భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు వనదేవతలను దర్శించుకొని ముడుపులు కట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, మళ్ళీ సీఎం కావాలని రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవార్లను వేడుకుంన్నారు. మేడారం జాతరకు వస్తున్నా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనేక సౌకర్యాలు కల్పించిన మంత్రి సీతక్క కీ, సీఎం రేవంత్ రెడ్డి లకు రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో భక్తులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా పని చేయాలి..

- ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు





**ఖమ్మం టౌన్ ప్రతినిధి మన ప్రజావాణి జనవరి 28** :దీ.28.01.2026 ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ అధ్యక్షతన 5 మున్సిపాలిటీల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు..ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయాలనే లక్ష్యంతోనే సమావేశాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో విచ్చేసిన నాయకులు, కార్యకర్తలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్నారని,ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను మాత్రమే కాకుండా,హామీ ఇవ్వని అనేక సంక్షేమ పథకాలను కూడా బ్రహ్మాండంగా అమలు చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ముఖ్యంగా పేదల కోసం సన్నబియ్యం పంపిణీ, మహిళలందరికీ ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం,ఆరోగ్యశ్రీ పథకం కింద పేదవాడికి రూ.10 లక్షల వరకు ఆరోగ్య బీమా,అర్హులైన వారికి రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని తెలిపారు. అదేవిధంగా పేదవాడు ఆత్మగౌరవంతో జీవించేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో సొంతింటి కలను నిజం చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు..రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయడం ద్వారా రైతు కుటుంబాల్లో ఆనందం నింపిందని,ఈ అన్ని సంక్షేమ కార్యక్రమాల వల్ల కాంగ్రెస్ పార్టీ నేడు ప్రజాభిమానం పొందిన పార్టీగా ఎదిగిందని స్పష్టం చేశారు..ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కూడా ప్రజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించారని గుర్తు చేశారు..అదే విధంగా గ్రామాల్లోనే కాకుండా పట్టణాల్లో కూడా కాంగ్రెస్ పార్టీపై ప్రజల విశ్వాసం పెరిగేలా మున్సిపల్ ఎన్నికల్లో మనమంతా కలిసికట్టుగా పనిచేసి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు...

# భూపాలపల్లి జిల్లాలో అగ్నిప్రమాదం




**జయశంకర్ భూపాలపల్లి, జనవరి 28:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని సింగరేణికి సంబంధించిన కేటీకే-5 గనిలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. గని లోపలికి వెళ్లే కార్మికులకు సంబంధించిన ల్యాంప్ రూమ్లో ఈ మంటలు వ్యాపించడంతో తీవ్ర ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ప్రమాదం ఎలా జరిగిందంటే. అధికారుల ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఈ ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ ప్రధాన కారణమని తెలుస్తోంది. ల్యాంప్ రూమ్‌లో బ్యాటరీలకు ఛార్జింగ్ పెట్టే పాయింట్ల వద్ద విద్యుత్ హెచ్చుతగ్గుల వల్ల మంటలు అంటుకున్నాయి. చూస్తుండగానే గది అంతా వ్యాపించాయి. తప్పిన పెను ప్రమాదం. ఈ ప్రమాద సమయంలో గని సిబ్బంది, కార్మికులు వెంటనే అప్రమత్తమయ్యారు. ల్యాంప్ రూమ్ సమీపంలోనే పెట్రోల్?ను కూడా భద్రపరిచారు. మంటలు వ్యాపించడాన్ని గమనించిన సిబ్బంది.. ప్రాణాలకు తెగించి పెట్రోల్ క్యాన్లను వెంటనే బయటకు తరలించారు. ఒకవేళ పెట్రోల్ నిల్వలకు మంటలు అంటుకుని ఉంటే అది భారీ పేలుడుకు దారితీసి గని ఉపరితల ప్రాంతం మొత్తం ధ్వంసమయ్యేదని కార్మికులు తెలిపారు. భారీగా ఆస్తి నష్టం. ఈ అగ్నిప్రమాదంలో ప్రాణనష్టం జరగకపోయినప్పటికీ, సింగరేణి సంస్థకు భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. సుమారు 1,500 మైనింగ్ ల్యాంప్?లు అగ్నిలో కాలిపోయినట్లు సింగరేణి అధికారులు వెల్లడించారు. వీటి విలువ దాదాపు రూ.50 లక్షల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. వైరింగ్?లో వచ్చిన సమస్యలతో. సింగరేణిలో ప్రతి కార్మికుడికి ల్యాంప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. చీకటి గనుల్లోకి వెళ్లేటప్పుడు ఈ ల్యాంప్స్ తప్పనిసరిగా వినియోగిస్తారు. 1,500 ల్యాంప్‌లు కాలిపోవడంతో తదుపరి షిఫ్ట్ కార్మికులకు ల్యాంప్‌ల కొరత ఏర్పడే అవకాశం ఉంది. దీనివల్ల బొగ్గు ఉత్పత్తిపై కూడా కొంత ప్రభావం పడే ప్రమాదం ఉంది. మైనింగ్ రంగంలో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండాలంటే కొన్ని కఠిన మైన చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరారు. ల్యాంప్ రూమ్‌ల లో వైరింగ్‌లో వచ్చిన సమస్యలతో షార్ట్ సర్క్యూట్ జరిగి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై అధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

# కేసీఆర్ నల్లగొండను దత్తత తీసుకుని అభివృద్ధి చేశారు




**నల్లగొండ, జనవరి 28 :** నల్లగొండలోని బీఆర్ఎస్ క్యాంప్ ఆఫీస్‌లోఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ మున్సిపాలిటీని గతంలో కాంగ్రెస్ పాలకులు నిర్లక్ష్యం చేశారన్నారు. నల్గొండను సుందర నగరంగా మార్చింది బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ నల్లగొండను దత్తత తీసుకుని అభివృద్ధి చేశారన్నారు. రూ.1300 కోట్లతో పట్టణంలో ఐటీ హబ్, మెడికల్ కళాశాల, రోడ్ల అభివృద్ధి, త్రాగు నీరు, శానిటేషన్,అండర్ గ్రౌండ్ డ్రైనేజి, ట్రాఫిక్ జంక్షన్ లు, అభివృద్ధి చేసుకున్నామన్నారు. కేటీఆర్ ప్రత్యేక చొరవతో వందల కోట్ల నిధులు తెచ్చి నల్గొండ అభివృద్ధి చేసుకున్నాం. కార్పొరేషన్‌కు అర్హత వచ్చింది అంటే అది బీఆర్ఎస్ చొరవే. అందరి సౌకర్యం కొరకు ఏర్పాటు చేసిన ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌ను మంత్రి క్యాంపు కార్యాలయంగా మార్చుకున్నారు. ఫ్లైఓవర్, ఔటర్ రోడ్డు కాంట్రాక్టర్లను బెదిరించి వసూలు చేసిన డబ్బులతో స్కూల్ కట్టి వాళ్ల పేరు పెట్టుకున్నారు. రూ.36 కోట్ల నిధులతో ఎన్‌జీ కళాశాల అభివృద్ధికి నిధులు తీసుకొచ్చినం. కళా భారతికి 90 కోట్ల నిధులు శాంక్షన్ ఐయింది. కానీ పనులు ప్రారంభం కాలేదని కంచర్ల భూపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఛాయా సోమేశ్వరాలయం అభివృద్ధి పనులకు టెండర్ ఎందుకు పిలువడంలేదని ప్రశ్నించారు. నల్గొండ మున్సిపల్ అభివృద్ధికి బీఆర్ఎస్ కట్టుబడి ఉంది. నల్గొండ అభివృద్ధికి ఇప్పటివరకు ఎన్ని నిధులు తెచ్చినవని ఆర్ అండ్ బి మినిస్టర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# అజిత్ పవార్ మరణం మహారాష్ట్ర రాజకీయాలకు తీరని లోటు



**హైదరాబాద్, జనవరి 28:** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ నాయకుడు అజిత్ పవార్ బుధవారం ఉదయం బారామతి వద్ద జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మృతి చెందారు. ఆయన మృతిపట్ల ప్రధాని మోదీ సహా కేంద్రమంత్రులు, ప్రముఖ నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, మంత్రి సీతక్క, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి కేటీఆర్ తదితరులు పవార్ మృతికి సంతాపం తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కేసీఆర్ సంతాపం. అజిత్ పవార్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌సంతాపం ప్రకటించారు. రైతు ఉద్యమ నేతగా తన ప్రజా జీవితాన్ని ప్రారంభించి, మహారాష్ట్ర రాజకీయాల్లో సీనియర్ రాజకీయ నేతగా ఎదిగి, పలు హోదాల్లో పనిచేసిన పవార్ మరణం ఆ రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటు అన్నారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మంత్రి సీతక్క దిగ్భ్రాంతి అజిత్ పవార్ అకాల మరణం పట్ల మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం మహారాష్ట్ర రాజకీయాలకు, ప్రజా జీవితానికి తీరని నష్టమని పేర్కొన్నారు. ప్రజాసేవలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ఈ విషాద సమయంలో పవార్ కుటుంబ సభ్యులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు ప్రగాఢ సానుభూతి తెలిపారామె. వారి ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబానికి దుఃఖాన్ని తట్టుకునే శక్తి ఇవ్వాలని మంత్రి సీతక్క భగవంతుణ్ని ప్రార్థించారు. టీపీసీసీ చీఫ్ సంతాపంఅజిత్ పవార్ చనిపోవడం పట్ల టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్) తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మహారాష్ట్ర రాజకీయాల్లో గొప్ప నాయకుడిగా ఎదిగిన వ్యక్తి అజిత్ పవార్ అని, ఆయన మరణం రాష్ట్ర రాజకీయాల్లో తీరని లోటు అని అన్నారు. అజిత్ మృతిపట్ల తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అజిత్ పవార్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానని ఆయన అన్నారు. షాక్‌కు గురయ్యా: కేటీఆర్మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మృతికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్సంతాపం తెలియజేశారు. అజిత్ పవార్ మరణ వార్త విని షాక్‌కు గురైనట్లు తెలిపారు. అజిత్ పవార్ మృతి ఆ రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటు అని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి కేటీఆర్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# రాజీనామా చేయలే ఇంకా ఆ పార్టీలోనే ఉన్నా ఎమ్మెల్యే దానం నాగేందర్ ఊహించని ట్విస్ట్





**ఖైరతాబాద్ :** ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. ఈ నెల 30వ తేదీన ఉదయం స్పీకర్ కార్యాలయంలో హాజరుకావాలని దానం నాగేందర్‌ను ఆదేశించారు. దానంతో పాటు ఆయనపై ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి కూడా నోటీసులు అందాయి. 30న ఉదయం 10:30 గంటలకు బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరగనుండగా.. మధ్యాహ్నం 12:00 గంటలకు బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరగనుంది. ఈ క్రమంలోనే.. ఈ ఎపిసోడ్ లో కీలక పరిణామం చోటుచేసుకుంది. తాను బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి రాజీనామా చేయలేదని.. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. తన అనర్హత పిటిషన్‌పై అఫిడవిట్ దాఖలు చేసిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్.. ఆ పిటిషన్‌ను కొట్టివేయాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. పార్టీ మారినట్లు చెబుతున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, ఆధారాలు లేనివని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తనను చేసినట్లు ఇప్పటివరకు తనకు ఎలాంటి అధికారిక సమాచారం అందలేదని కూడా అఫిడవిట్‌లో పేర్కొన్నారు. 2024 మార్చి నెలలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సమావేశానికి హాజరైన విషయాన్ని దానం నాగేందర్ అంగీకరించారు. అయితే ఆ సమావేశానికి తాను పూర్తిగా వ్యక్తిగత హోదాలోనే వెళ్లానని, పార్టీ ప్రతినిధిగా గానీ, పార్టీ మారాలనే ఉద్దేశంతో గానీ తాను హాజరుకాలేదని స్పష్టం చేశారు. ఒక రాజకీయ నాయకుడిగా వివిధ సమావేశాలకు హాజరవడం సహజమని, దానిని పార్టీ ఫిరాయింపుగా చిత్రీకరించడం సరికాదన్నారు. మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగానే తాను పార్టీ మారినట్టు బీఆర్ఎస్ భావిస్తోందని, కానీ మీడియా కథనాలు చట్టపరమైన ఆధారాలు కాదని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. కేవలం ఊహాగానాలు, వార్తా కథనాల ఆధారంగా అనర్హత పిటీషన్‌ను కొనసాగించ డం తగదని ఆయన అభిప్రా యపడ్డారు. తనపై పార్టీ ఫిరాయింపుల ఆరోపణలకు ఎలాంటి బలమైన ఆధారాలు లేవని, అందు వల్ల తనపై దాఖలైన అనర్హత పిటీషన్‌ను కొట్టివేయాలని దానం నాగేందర్ స్పీకర్‌ను కోరారు. ఈ వ్యవహారంపై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది.. రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది. ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు స్పీకర్ నోటీసులు జారీ చేసిన తరుణంలో ఆయన అఫిడవిట్ దాఖలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నెల 30న విచారణకు హాజరుకావాలన్న స్పీకర్ దానం నాగేందర్‌కు నోటీసులు జారీ చేశారు. ఆయనపై అనర్హత పిటిషన్ వేసిన కౌశిక్?రెడ్డిని కూడా అదే రోజు విచారణకు రావాలని ఆదేశించారు. ఈ క్రమంలో దానం అఫిడవిట్ పొలిటికల్‌గా కొత్త చర్చకు తెరలేపింది.

Printed, Published and Owned by **RAYINIPATLA KUMARASWAMY**, Printed at **RAMANI WEB OFFSET PRINTERS**, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : **RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS**, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/26/A0019. Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# బస్సులో వెళ్తున్న విద్యార్థికి ఊహించని ప్రమాదం

**కోనసీమ జిల్లా, జనవరి 28:** జిల్లాలోని ముమ్మిడివరం మండలం అన్నంపల్లి టోల్ ప్లాజా వద్ద జరిగిన ప్రమాదంలో ఓ విద్యార్థి మరణించాడు. మృతుడిని అన్నంపల్లి పంచాయతీ పరిధిలోని లక్ష్మిదేవిలంక గ్రామానికి చెందిన సోంపల్లి వెంకట రవీంద్ర(16)గా




గుర్తించారు. రవీంద్ర అమలాపురంలోని నారాయణ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం ఉదయం ఆర్టీసీ బస్సు ఎక్కి కళాశాలకు వెళ్లేందుకు బయలుదేరాడు. బస్ ఎక్కిన కొద్దిసేపటికే టోల్ ప్లాజా వద్ద బస్?లో నుంచి తల బయటకు పెట్టగా, టోల్‌గేట్ వద్ద ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు.దీంతో ఆ విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ దుర్ఘటనతో స్థానికంగా విషాద వాతావరణం నెలకొంది. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంతో బస్సులోని ప్రయాణికులు, స్థానికులు షాక్‌కు గురయ్యారు. విద్యార్థి మృతి తెలియజేశారు. దీంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. కాలేజ్‌కు వెళ్లేందుకు బయలుదేరిన తమ కుమారుడు కాసేపటికే ఇలా విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# మేజర్ మల్లాకు రూ.1.25 కోట్ల బహుమతి

**- 'కీర్తి చక్ర' అవార్డుకు అందించిన ప్రభుత్వం**



**అమరావతి:** శ్రీకాకుళం జిల్లాకు చెందిన మేజర్ మల్లా రామగోపాల్ నాయుడుకి ప్రభుత్వం 1.25 కోట్ల నగదు బహుమతి ప్రకటించింది. ఈమేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు ఉత్తర్వులు జారీ చేశారు. మేజర్? మల్ల రామగోపాల్ నాయుడుకి కేంద్ర ప్రభుత్వం 2024లో స్వాతంత్ర్య దినోత్సవం రోజున 'కీర్తి చక్ర' అవార్డు ప్రదానం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్మ్డ్ ఫోర్సుల్లో 'చక్ర' అవార్డు గ్రహీతలకు నగదు బహుమతులు ప్రకటించింది. చర్యలు తీసుకోవాలని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌కు ఆదేశించింది.

# ఏపీలో ఇంట్రస్టింగ్ సీన్ మంత్రికి మరో మంత్రి రిక్వెస్ట్

**అమరావతి, జనవరి28 :** ఏపీలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. ఓ మంత్రికి మరో మంత్రి వినతి పత్రం సమర్పి ంచారు. ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు.. రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. సాధారణంగా ప్రజలు, రాజకీయ నేతలకు, ప్రభుత్వ అధికారులకు వినతి పత్రాలు సమర్పిస్తూ ఉంటారు. తమ ప్రాంతంలోని సమస్యలను ఏకరవు పెడుతూ.. వాటిని పరిష్కరించాలంటూ వినతి



పత్రాలు, విజ్ఞాపనలు చేస్తుంటారు. కానీ ఇక్కడ ఓ మంత్రి.. మరో మంత్రికి వినతి పత్రం సమర్పించడం విశేషం. ఇక అసలు విషయానికి వస్తే..ఏపీ ప్రభుత్వం ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి భూముల మార్కెట్ విలువలు పెంచాలని నిర్ణయం తీసుకుంది. భూముల మార్కెట్ విలువ పెంపుతో రిజిస్ట్రేషన్ ఛార్జీలు, స్టాంప్ డ్యూటీ ఫీజులు పెరగనున్నాయి. ఈ నేపథ్యంలో భూముల మార్కెట్ విలువ పెంపు ప్రతిపాదనలను రాయచోటి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధిలో ఆపివేయాలంటూ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.. ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్?ను కోరారు. రాయచోటి ప్రాంతవాసులు, రియల్ ఎస్టేట్ రంగం ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని నిలిపివేయాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్?రెడ్డి.. అనగాని సత్య ప్రసాద్?ను కోరారు. సచివాలయంలో మంత్రి అనగాని సత్యప్రసాద్?ను కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ వినతిపై అనగాని సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది.మరోవైపు ఈ భేటీ సందర్భంగానే రాయచోటి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మండిపల్లి.. మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటి ఉన్న సమయంలో.. భూముల మార్కెట్ విలువను భారీగా పెంచిన సంగతిని గుర్తు చేశారు. అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని ఏపీ ప్రభుత్వం ఇటీవల రాయచోటి నుంచి మదనపల్లెకి మార్చిన విషయం తెలిసిందే. మార్చిన నేపథ్యంలో పాత మార్కెట్ విలువను కొనసాగిస్తే రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతింటుందని మండిపల్లి వివరించారు. వాస్తవ మార్కెట్ ధరల కంటే ప్రభుత్వ మార్కెట్ ధరలు, రిజిస్ట్రేషన్ విలువలు ఎక్కువగా ఉండటంతో రిజిస్ట్రేషన్ల సంఖ్య తగ్గిందని వివరించారు.

# టీటీడీ నెయ్యి కల్తీపై నివేదికపై ఏపీ కేబినెట్‌లో చర్చ

**అమరావతి:**(బుధవారం) సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో టీటీడీ నెయ్యి కల్తీ నివేదికపై చర్చ జరిగింది. నెయ్యి కల్తీపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారంపై కేబినెట్ మీటింగ్ లో మంత్రులు పలు విషయాలను సీఎంకు వివరించారు. అప్పటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన బ్యాంకు అకౌంట్ లో రూ.4.50 కోట్లు జమ అయ్యాయని మంత్రులు అన్నారు.



అధికారులు కూడా సీఎంకు పలు విషయాలను వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నెయ్యి కల్తీ జరిగిందనేది యదార్థమని అధికారులు తెలిపారు. కాంట్రాక్ట్ తీసుకున్న డెయిరీకి పాల సేకరణ సామర్థ్యం లేదని అధికారులు వెల్లడించారు.ఈ సమావేశంలో కల్తీ నెయ్యికి సంబంధించి మంత్రులు మరికొన్ని విషయాలను సీఎం వద్ద ప్రస్తావించారు. కాంట్రాక్ట్ తీసుకున్న డెయిరీలు కొన్ని రసాయనాలు మిశ్రమం ఉపయోగించి నెయ్యి తయారు చేశారని మంత్రులు వెల్లడించారు. వైసీపీ హయాంలో తప్పు చేసి ఇప్పుడు కూటమి ప్రభుత్వం మీద నెట్టే ప్రయత్నం చేశారని మంత్రులు అన్నారు. సిట్ నివేదిక వచ్చిన తరువాత మాట్లాడుదామని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. వైసీపీ నేరప్రవృత్తి అలానే ఉంటుందని, కోడి కత్తి, బాబాయి గొడ్డలి, గులక రాయి కేసులు ఎలా చేశారో మీరు చూశారు కదా? అని సీఎం అన్నారు.

# జగన్ హయాంలో ఏపీని గంజాయి మయంగా మార్చారు

**విజయవాడ, జనవరి 28 :** వైసీపీ అధినేత వైఎస్.జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో ఏపీని గంజాయి మయంగా మార్చారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో గంజాయిని స్కూల్ వరకు తీసుకువచ్చారని ఆగ్రహించారు. ఎన్టీఆర్ జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై దండయాత్ర పేరుతో బుధవారం ర్యాలీ నిర్వహించారు. రామలింగేశ్వర నగర్ నుంచి బెంజి సర్కిల్ వరకు ఈ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మీడియాతో మాట్లాడుతూ.. డ్రగ్స్‌పై దండయాత్ర పేరుతో ప్రజల్లో అవగాహన తెచ్చేలా?ల కార్యక్రమాలు చేపట్టారని వెల్లడించారు.డ్రగ్స్‌పై ఉక్కుపాదం.చంద్రబాబు సీఎంగా బాధ్యతలు స్వీకరించాక.. నేడు ఉన్నతస్థాయిలో డ్రగ్స్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారని తెలిపారు. ఈగల్‌ను ఏర్పాటుచేసి మత్తు పదార్థాల రవాణాపై తమ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని చెప్పుకొచ్చారు. ఏపీలో ఎక్కడామత్తు పదార్థాలు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారని అన్నారు. నేడు




కూటమి ప్రభుత్వంలో గంజాయి సాగు అనేది లేకుండా నిర్మూలించారని చెప్పుకొచ్చారు. సమాజం హితం కోసం అధికారులు డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో మహిళా కానిస్టేబుళ్లు సైకిల్ యాత్ర చేస్తున్నారని వెల్లడించారు.డ్రగ్స్ సమాచారం తెలిస్తే పోలీసులకు చెప్పాలి..డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేం దుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని సూచించారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు చెప్పాలని కోరారు. ఇలాంటి అవగాహన యాత్ర ద్వారా ప్రజల్లో మార్పు రావాలని ఆకాంక్షించారు. డ్రగ్స్ బారిన పడిన వారి వివరాలు తెలిసినా చెప్పాలని పేర్కొన్నారు. వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మార్పు తెస్తారని తెలిపారు. ఈ డ్రగ్స్ వల్ల ఎన్నో జీవితాలు, కుటుంబాలు వీధిన పడుతున్నాయని వెల్లడించారు. పోలీసులు స్వయంగా యాత్రలు చేపట్టి ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ప్రయత్నించడం మంచి పరిణామమని తెలిపారు.

# కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో పవన్ భేటీ కీలక అంశాలపై చర్చ

**న్యూఢిల్లీ, జనవరి 28:** ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్‌తో పవన్ సమావేశమయ్యారు. పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అనేక కీలక అంశాలపై ఈ సమావేశంలో వినతిపత్రం సమర్పించారు పవన్. పీఎం గతి శక్తి పథకం కింద పిఠాపురం పరిధిలో సామర్లకోట - ఉప్పాద రోడ్డుపై రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా చేపట్టాలని కోరిన పవన్.. ఇది ట్రాఫిక్ సమస్యలను తగ్గిస్తుందని అన్నారు. జాతీయ రైల్వే ప్రణాళిక - 2030లోని మాన్యువల్ లెవల్ క్రాసింగ్‌లను తొలగించాలనే లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుందని పవన్ వివరించారు.ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పిఠాపురం రైల్వే స్టేషన్‌ను మోడల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయాలని పవన్ విజ్ఞప్తి చేశారు. శక్తిపీఠం, పాదగయ, శ్రీపాద వల్లభస్వామి ఆలయాలు ఉన్న ఈ పట్టణానికి తగిన మౌలిక వసతులు, ఆధునిక



సౌకర్యాలు కల్పించాలని కోరారు. పిఠాపురం నుంచి కాకినాడకు నేరుగా రైలు కనెక్టివిటీ ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం సామర్లకోట మీదుగా వెళ్లాల్సి ఉండటంతో ప్రయాణికులు, సరుకు రవాణాకు ఎక్కువ సమయం పడుతోందని, అనేక ఇబ్బం దులు ఎదురవుతున్నాయని కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు.కాగా.. ఢిల్లీ పర్యటనలో భాగంగా పవన్ కళ్యా ణ్ మరికొంత మంది కేంద్రమంత్రులతో భేటీ అవనున్నారు. సాయంత్రం 5 గంటలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పవన్ సమావేశమవుతారు. అలాగే కేంద్ర వ్యవసాయ శాఖ మం త్రి శివరాజ్ సింగ్ చౌహాన్?తో డిప్యూటీ సీఎం భేటీ అవన ఇు న్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు పెండింగ్ అంశా లను త్వరగా పరిష్కరించాలని సందర్భంగా కేంద్రమ ంత్రులను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరనున్నట్లు తెలుస్తోంది.

# అజిత్ పవార్ మృతిపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

**అమరావతి, జనవరి28 :** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్(66) విమాన ప్రమాదంలో దుర్మరణం చెందడం దేశ రాజకీయాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక నేతగా ఉన్న అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం బుధవారం ఉదయం ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో అజిత్ పవార్ సహా మొత్తం ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘోర ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు(తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా అజిత్ పవార్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.అజిత్ పవార్ మృతిపై సీఎం చంద్రబాబు సంతాపం. ఉదయం విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్య మంత్రి అజిత్ పవార్ హఠాత్తుగా మరణించడం నన్ను దిగ్భ్రాంతికి గురిచేసింది. తీవ్ర బాధకు గురిచేసింది. ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు, అనుచరులకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను' అని సీఎం చంద్రబాబు అందులో పేర్కొన్నారు.అజిత్ పవార్ మృతిపై కేబినెట్ సంతాపం. విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మృతిపై ఏపీ కేబినెట్ సంతాపం వ్యక్తం చేసింది. మంత్రి మండలి సమావేశం ప్రారంభ సమయంలో అజిత్ పవార్ విమాన ప్రమాద ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించారు. ప్రమాదంలో అజిత్ పవార్‌తో సహా ఐదుగురు చనిపోవడంపై విచారం వ్యక్తం చేశారు. అజిత్ పవార్?తో తనకు ఉన్న పరిచయాన్ని సీఎం గుర్తు చేసుకున్నారు. ముంబై నుంచి బారామతి వెళ్తుండగా జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ మరణంతో దిగ్భ్రాంతికి లోనయ్యానని తెలిపారు.



మహారాష్ట్ర రాజకీయాల్లో అజిత్ పవార్ మృతి తీరని లోటని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.అజిత్ పవార్ మృతిపై పవన్ కళ్యాణ్ సంతాపం.మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్‌సీపీ అధ్యక్షుడు, ఎన్‌డీఏ కూటమి నాయకులైన అజిత్ దాదా పవార్ ఈరోజు జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మరణించారనే విషాద వార్త విని తాను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం సోషల్ మీడియా వేదికగా అజిత్ పవార్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆయన చేసిన అంకితభావంతో కూడిన ప్రజాసేవ, మహారాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అందించిన అపారమైన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ప్రజల పట్ల అజిత్ పవార్‌కున్న నిరంతర నిబద్ధతను గౌరవంతో స్మరించుకుంటారని తెలిపారు. ఆయన మరణం పట్ల నేను ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఈ తీవ్ర దు:ఖ సమయంలో అజిత్ పవార్? కుటుంబ సభ్యులకు, అభిమానులకు, పార్టీ కార్యకర్తలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.అజిత్ పవార్ మృతిపై పీవీఎన్ మాధవ్ విచారం.అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మృతి చెందడంపై ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హృదయ విదారక ఘటన తనను తీవ్రంగా కలచి వేసిందని పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో మృతుల కుటుంబాలకు తన హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. మృతుల కుటుంబాలకు భగవంతుడు ధైర్యం చేకూర్చాలని ఆకాంక్షించారు.అజిత్ పవార్ మృతికి రామ్మోహన్ సంతాపం.అజిత్ పవార్ మృతికి కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. బారామతిలో జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ దుర్మరణం చెందడం అత్యంత విషాదకరమని తెలిపారు. ఈ ఘటనతో ఆయన కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు, అలాగే ఈ నష్టంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక సానుభూతి వ్యక్తం చేశారు. ప్రజాజీవితంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలవాలని, ఈ కఠిన సమయంలో శోకతప్తులైన కుటుంబానికి, అభిమానులకు ధైర్యం, బలం కలగాలని రామ్మోహన్ నాయుడు ఆకాంక్షించారు.రాజకీయాల్లో కీలక నేత పవార్..మహారాష్ట్ర రాజకీయాల్లో అజిత్ పవార్ అత్యంత ప్రభావవంతమైన నేత. అనేక పర్యాయాలు ఉప ముఖ్యమంత్రిగా, మంత్రిగా పనిచేశారు. మహారాష్ట్ర రాష్ట్ర అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. ఈ విషాద వార్త నేపథ్యంలో మహారాష్ట్రలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# జగన్ హయాంలో భూములు దోచుకున్నారు మాధవీరెడ్డి ధ్వజం

**కడప, జనవరి 28 :** కడప టీడీపీ ఎమ్మెల్యే మాధవీరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు పంపిణీ చేస్తున్న పట్టాదారు పాసుపుస్తకాలపై ఉన్న రాజముద్రను చూసి వైసీపీ నాయకులు భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. భూమి రీసర్వే పేరుతో జగన్ రెడ్డి చేసిన దోపిడీలు, దుర్మార్గాలు, అక్రమాలు ప్రజలు మర్చిపోలేదని అన్నారు. బుధవారం కడపలో మాధవీరెడ్డి పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు.వేల ఎకరాలు దోచుకున్నారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల భూములను జగన్ రెడ్డి వేల ఎకరాలు దోచుకున్నారని మాధవీరెడ్డి ఆరోపణలు చేశారు. భూ సర్వే రాళ్లపై జగన్ రెడ్డి బొమ్మ వేయడానికి రూ.650 కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ధ్వజమెత్తారు. పట్టాదారు పాసుపుస్తకాల్లో జగన్ బొమ్మ వేసుకోవడానికి రూ.20 కోట్లు దుర్వినియోగం చేశారని



మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజలకు మేలు చేశామని చెప్పుకొచ్చారు.జగన్ అరాచకాలకు భయపడ్డారు.జగన్ అరాచకాలకు భరించలేకనే ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని ఎమ్మెల్యే మాధవీరెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత రెవెన్యూ సదస్సులు నిర్వహించి.. 5 లక్షల ఫిర్యాదులు స్వీకరించిందని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు ప్రారంభించిందన్నారు. కేవలం సంవత్సరం వ్యవధిలోనే ఎన్నో భూ సమస్యలు పరిష్కరించి ప్రభుత్వ పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిందని ఎమ్మెల్యే వెల్లడించారు.

# జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అంశం వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు

**అమరావతి, జనవరి28 :** ఏపీ రాజకీయాల్లో రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అంశం సంచలనం రేపుతోంది. ఈ అంశం మీద వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. బుధవారం రోజున భీమవరం నియోజకవర్గ నేతలు, ముఖ్య కార్యకర్తలతో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అంశంపై జగన్ స్పందించారు. చంద్రబాబు, ఆయనకు మద్దతు ఇస్తున్న ఎమ్మెల్యేలు ఏస్థాయికి వెళ్లారో తెలియడం లేదని వైఎస్ జగన్ విమర్శించారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యే ప్రభుత్వ ఉద్యోగి అయిన మహిళను బెదిరించి, భయపెట్టారని జగన్ ఆరోపించారు. ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్? వేధింపులు భరించలేక ఓ మహిళ ఆత్మహత్యాయత్నం చేసుకుందని ఆరోపించారు.సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మహిళను బలాత్కారం చేస్తే.. అధికార దుర్వినియోగం చేసి ఆ కేసును క్లోజ్ చేయించు కున్నారని వైఎస్ జగన్ ఆరోపించారు. మంత్రి సంధ్యారాణి పీఏ మీద ఒక ప్రభుత్వ ఉద్యోగిని ఫిర్యాదు చేస్తే.. బాధిత మహిళనే జైలుకు పంపారని మండిపడ్డారు. మంత్రి వాసంశెట్టి సుభాష్? రికార్డింగ్ డ్యాన్సులు వేశారంటూ జగన్ కూటమి ఎమ్మెల్యేలు, మంత్రులపై ఆరోపణలు చేశారు. రాష్ట్రం జంగిల్ రాజ్?గా మారిపోయిందని.. రాజకీయ కక్షలకు పాల్పడుతున్నారని వైఎస్ జగన్ ఆరోపించారు. తప్పుడు కేసులు పెడుతున్నారని.. తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారని అన్నారు.చంద్రబాబు అధికారంలోకి



వచ్చి సుమారుగా రెండేళ్లు అవుతోందన్న జగన్. ఈ రెండేళ్లలో ప్రజలకు ఒక్క మంచైనా జరిగిందా అని ప్రశ్నించారు. తమ హయాంలో ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించామని.. ప్రతి నెలా ప్రజలను ఆదుకున్నామన్నారు. ప్రతి హామీని నిలబెట్టుకున్నామని.. ప్రభుత్వ సమస్యలకన్నా ప్రజల సమస్యలకే అధిక ప్రాధాన్యం ఇచ్చామన్నారు. చంద్రబాబు మాత్రం సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ అబద్ధపు హామీలు ఇచ్చారని.. ఆయనలా ప్రజలను మోసం కాదన్నారు.మద్యం షాపులో అవినీతి.. జగన్ ఆరోపణమరోవైపు ఏపీలోని మద్యం షాపులు అన్నీ చంద్రబాబు మనుషులేనన్న జగన్. దగ్గరుండి బెల్టుషాపులు కూడా నడిపిస్తున్నారని ఆరోపించారు. ఏపీలో ఎమ్మార్పీ రేట్లకు మద్యం దొరకడం లేదని.. బెల్టుషాపుల వద్ద 20 నుంచి 30 రూపాయలు పెంచి అమ్ముతున్నారని అన్నారు. అలాగే ఐదు బాటిళ్లకు ఒక కల్తీ బాటిల్ అమ్ముతున్నారంటూ జగన్ సంచలన ఆరోపణలు చేశారు. 150 నియోజక వర్గాలలో పాదయాత్ర.. వైఎస్ జగన్మ రోవైపు భీమవరం నేతలతో భేటీ సందర్భంగా పాదయాత్రపై జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏడాదిన్నర పాటు పాదయాత్ర చేస్తానన్న జగన్.. 150 నియోజకవర్గాల మీదుగా పాదయాత్ర ఉంటుందన్నారు. జగన్ 2.Oలో కార్యకర్తలకు పెద్దపీట ఉంటుందని..కార్యకర్తల ద్వారా ప్రజలకు మరింత మంచి జరుగుతుందని వైఎస్ జగన్ అభిప్రాయపడ్డారు.

గురువారం , జనవరి 29 , 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# బహుళ ప్రయోజనాల ఒప్పందం!

ట్రంప్ టారిఫ్‌లతో ప్రపంచం అల్లకల్లోలం అవుతున్నది. అంతేగాకుండా సామ్రాజ్య విస్తరణ కాంక్ష పెరుగు తోంది. సొంతదేశం అమెరికాలోనే ట్రంప్ పట్ల తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఓ వైపు టారిఫ్‌లు మరోవైపు వీసాల కట్టడితో భారత్ లక్ష్యంగా ట్రంప్ పరోక్ష యుద్ధం మొదలు పెట్టాడు. ఒకవైపు ట్రంప్ టారిఫ్‌ల దూకుడు, మరోవైపు చైనా ఆధిపత్యం, కీలక ఉత్పత్తుల సరఫరాలపై నియంత్రణలతో ప్రపంచ వాణిజ్యంలో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఈయూ-భారత్ ఒప్పందంతో అటు అమెరికా దూకుడుకు అడ్డుకట్ట వేయడం, ఇటు చైనా ఆధిపత్యానికి చెక్ పెట్టడం సాధ్యమవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్య ఒప్పందంపై 2007లో చర్చలు మొదలయ్యాయి. వివిధ కారణాలతో మధ్యలో నిలిచిపోయాయి. అంటే గత యూపిఎ హయాంలోనే ఈ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని చెప్పుకోవాలి. తిరిగి 2022లో చర్చలు ప్రారంభమయ్యాయి. మొత్తంగా రెండు దశాబ్దాల అనంతరం ఒప్పందం కుదిరింది. గ్రీన్‌లాండ్ అంశంలో ట్రంప్ వ్యవహారశైలి, అమెరికా లేకుంటే యూర్‌పను ఎవరూ పట్టించుకోబోరన్న వ్యాఖ్యలు, టారిఫ్ విధిస్తానంటూ బెదిరించడం తో.. ఆగ్రహంతో ఉన్న ఈయూ భారత్‌తో ఒప్పందంపై చర్చలను వేగవంతం చేసింది.ఈక్రమంలో భారత్ ఆచితూచి మసలు కుంటోంది. ప్రపంచ దేశాలతో సయోధ్యకు యత్నిస్తోంది. కొందు చెప్పినట్లుగా అమెరికాను ఎదరించడం ఇప్పుడున్న పరిస్థితుల్లో సాధ్యం కాదు. ఎందుకంటే మన వాణిజ్యానికి తోడు, మన దేశీయులు లక్షల్లో అక్కడ ఉన్నారు. వారి ప్రయోజనాలు కూడా ముఖ్యం. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు మోడీని విమర్శించడమే లక్ష్యంగా మన విదేశాంగ విధానంపై దుమ్ము పోస్తున్నారు. కానీ ఇది సరైన విషయం కాదు. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఎడారిలో ఒయాసిస్సు లాంటిది. వాణిజ్యం కోసం అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడం, ఇతర మార్కెట్లను అందిపుచ్చు కోవడం దిశగా భారత్ ముందడుగు వేస్తున్న క్రమంలో కొత్త వాణిజ్య ఒప్పందం ఓ పెద్ద ముందడుగా భావించాలి. యూరప్ దేశాలకు ఎగుమతి చేసే చాలా రకాల ఉత్పత్తులపై సుంకాలు పూర్తిగా తొలగి పోనున్నాయి. దీనితో భారత వ్యాపారులు, ఎగుమతిదారులకు దీర్ఘకాలిక ప్రయోజనం కలగనుంది. యూరప్ దేశాల నుంచి భారత్‌కు దిగుమతి అయ్యే కార్లు, వైన్స్, అత్యవసర ఔషధాలు వంటి వాటి ధరలు కూడా



తగ్గనున్నాయి. యూరోపియన్ యూనియన్, భారత్ మధ్య భారీ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. దీన్ని 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్' గా అభివర్ణించవచ్చు. ఇటు భారత్‌లోని 140 కోట్ల మంది, ఈయూలోని కోట్లాది మంది ప్రజలకు అద్భుతమైన అవకాశాలు లభిస్తాయి. భారత్, ఈయూ ఉమ్మడి జీడీపీ ప్రపంచ జీడీపీలో 25శాతం. ఇది ప్రపంచ వాణిజ్యంలో మూడో వంతుతో సమానం అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్‌లో భాగమైన 27 దేశాల్లో ఈ ఒప్పందంపై చట్టాలు చేసిన త ర్వాత పూర్తిస్థాయిలో అమల్లోకి రానుంది. ఇందుకోసం ఆరు నెలల నుంచి ఏడాది సమయం పట్టవచ్చని అంచనా వేస్తున్నారు. కాగా, భారత్-ఈయూ సదస్సులో భాగంగా యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్, యూ రోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియా కోస్టాలతో ప్రధాని మోదీ భేటీ అయి.. వాణిజ్యంతోపాటు ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత పరిణామాలపై చర్చించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం తోపాటు మొత్తం 13 అంశాలపై ఒప్పందాలు కుదుర్చుకున్నారు. వచ్చే ఐదేళ్లకు సంబంధించిన ఉమ్మడి వ్యూహాత్మక ఎజెండాను ఆమోదించారు. నిజానికి ఇదో పెద్ద ముందడుగుగా భావించాలి. భారత్ వేస్తున్న అడుగులను ట్రంప్ కూడా గమనిస్తున్నారు. బెదరింపు ధోరణులతో భారత్‌ను కట్టడి చేయడం సాధ్యంకాదని ఈ ఒప్పందంతో అర్థం కానుంది. ముఖ్యంగా భారత్ వస్తువులకు మార్కెట్ అవసరం. అది ఇప్పుడు కొంత తీరనుంది. 2030 నాటికి భారత్, ఈయూ మధ్య వాణి జ్యం, పెట్టుబడులు, డిజటల్ కనెక్టివిటీ బలోపేతం చేసేందుకు.. ఉమ్మడి సమగ్ర, వ్యూహాత్మక ఎజెండాను అనుసరించాలని నిర్ణయించారు. ఇది యూరప్ దేశాల్లో భారత యువత ఉద్యోగాలు, విద్య, పరిశోధన రంగాల్లో మంచి అవకాశాలు పొందేందుకు కూడా తోడ్పడనుందని విశ్లేషణలు వస్తున్నాయి. శాస్త్ర సాంకేతిక భాగస్వామ్య ఒప్పందం పొడిగింపు, గ్రీన్ హైడ్రోజన్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు, రహస్య సమాచారం పరస్పర మార్పిడి ఒప్పందంపై చర్చలు చేపట్టడంపైనా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా కార్ల దిగుమతిపై భారత్ యూరోపియన్ యూనియన్‌పై ఆధారపడుతోంది. యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై ప్రస్తుతం 125శాతం వరకు సుంకాలు ఉన్నాయి. తాజా ఒప్పందం ప్రకారం కార్లపై సుంకాలు 40శాతానికి తగ్గుతాయి. తర్వాత దశలవారీగా 10శాతానికి తగ్గిస్తారు. దీనితో యూర్‌పకు చెందిన బీఎండబ్ల్యూ, ఆడి, మెర్సిడెజ్, లాంబోర్గిని, పోర్షే వంటి కార్ల ధరలు భారీగా తగ్గుతాయి. మరోవైపు భారత్ నుంచి యూరప్ దేశాలకు ఎగుమతి చేసే కార్లపైనా అక్కడి సుంకాలను 10శాతానికి తగ్గిస్తారు. ఇది భారత కంపెనీలకు ప్రయోజనం కలిగిస్తుంది. ఇలా పరస్పరం సుంకాల మినహాయింపు వల్ల మన ఉత్పత్తుకు కూడా ఎగుమతి మార్కెట్ లభిస్తుంది. ఇకపోతే యూరప్ దేశాల నుంచి భారత్‌కు వచ్చే వైన్, విస్కీ, వోడ్కా, బీర్ వంటివాటిపై 150శాతం వరకు దిగుమతి సుంకాలు ఉన్నాయి. క్యాన్సర్ ఔషధాలు, బరువు తగ్గించే మందులు సహా కీలక ఫార్మా ఉత్పత్తుల ధరలు 11 శాతం వరకు, వైద్య పరికరాలు ధరలు 25శాతం వరకు తగ్గుతాయి. మందుల తయారీకి వాడే ముడి పదార్థాల ధరలు తగ్గడం వల్ల దేశంలో ఫార్మా కంపెనీలకు ప్రయోజనం కలగనుంది. విమానాలు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై భారత సుంకాలు తగ్గుతాయి. దీనితో యూరప్ నుంచి వచ్చే సంబంధిత ఉత్పత్తుల ధరలు తగ్గుతాయి. ఇక భారత్ నుంచి యూరప్ దేశాలకు వస్త్రాలు, తోలు ఉత్పత్తులు, ఆభరణాల ఎగుమతులు గణనీయంగా పెరుగుతాయి.బిస్కట్లు, పాస్తా, చాకోలెట్లు, పండ్ల రసాలు వంటి ప్రాసెస్డ్ ఉత్పత్తులు, ఆలివ్ ఆయిల్, ఇతర నూనెలపై సుంకాలు ఎత్తివేయడం వల్ల ధరలు తగ్గే అవకాశం ఉంటుంది. నిజానికి ఇదో పెద్ద విజయంగా, కీలక పరిణామంగా చూడాలి. ప్రపంచంతో పోటీపడి మన ఉత్పత్తులను అమ్ముకోవడానికి అవకాశం ఏర్పడింది. అమెరికా విధిస్తున్న టారిఫ్‌ల బెడద నుంచి ఉపశమనానికి ఈ ఒప్పందం కీలకం కానుందనడంలో సందేహం లేదు.

# పట్టపగ్గాలు లేని బంగారం వెండి ధరలు

రూ.3,220 మేర పెరిగిన బంగారం
పదివేలు పెగిని 4లక్షలకు చేరిన వెండి
ఇన్వెస్టర్ల పెట్టుబడులతో ధరల ర్యాలీ

ముంబై,జనవరి28(ఆర్ఎన్ఎ): బంగారం, వెండి ధరలు మరింత పెరిగాయి. పరుగు ఆపకుండా ముందుకు సాగుతున్నాయి. బంగారం ధర పది గ్రాములకు రూ.3,220 మేర పెరిగింది. వెండి కిలోకు రూ.10 వేల మేర పెరిగింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గ చూపుతుండడంతో బంగారం, వెండికి డిమాండ్ కొనసాగుతోంది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1,65,170కి చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.2,950 మేర పెరిగి రూ. 1,51,400కి చేరింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ. 1,65,300కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 1,51,550కి చేరుకుంది. మరోవైపు వెండి కూడా జోరు చూపిస్తోంది. నిన్నటితో పోల్చుకుంటే కిలోకు పది వేల రూపాయల మేర పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.4,00,00కు చేరుకుంది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ.3.8 లక్షలుగా ఉంది. ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్‌లో బంగారం కంటే వెండి ధరలే హాట్ టాపిక్‌గా మారాయి. 2025 జనవరిలో కేవలం 30 డాలర్లు ఉన్న ఔన్సు వెండి ధర.. 2026 జనవరి నాటికి 115 డాలర్లు దాటేసి ఇన్వెస్టర్లను విస్మయానికి గురిచేస్తోంది. కేవలం 12 నెలల్లోనే 270 శాతానికి పైగా పెరగటం సామాన్యమైన విషయం కాదు. అయితే ఈ పెరుగుదల వెనుక ఉన్న అసలు కారణాలు ఏమిటి? ఇది నిజమైన డిమాండా లేక కేవలం తాత్కాలిక బుడగనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, సోలార్ ప్యానెళ్లు, ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల తయారీలో వెండి వినియోగం పెరగడంతో ధరలు పరుగులు తీస్తున్నాయని అంటున్నారు. వెండి విడిగా మైనింగ్ అయ్యే లోహం కాదు. ఇది జింక్ వంటి ఇతర లోహాలను తవ్వి తీసేటప్పుడు బై-ప్రొడక్ట్‌గా వస్తుంది. అందుకే డిమాండ్ పెరిగినంత వేగంగా సరఫరాను పెంచడం సాధ్యం కాదు. వెండిపై కేవలం పారిశ్రామిక డిమాండ్ మాత్రమే కాదు.. ఇన్వెస్టర్ల నుంచి వచ్చే 'ఇన్వెస్ట్‌మెంట్ డిమాండ్' కూడా ధరలను ఆకాశానికి చేర్చుతోంది. నవంబర్ 2025 నాటి 'సిల్వర్ ఇన్‌స్టిట్యూట్' నివేదిక ఒక ఆసక్తికరమైన విషయాన్ని బయటపెట్టింది. పారిశ్రామిక వినియోగదారుల నుంచి వెండి డిమాండ్ 4 శాతం తగ్గిందని ప్రముఖ ఆర్థిక నిపుణులు గుర్తుచేశారు. కానీ.. మరోపక్క ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ మార్కెట్‌లో డిమాండ్ ఏకంగా 225 శాతం పెరిగింది. అంటే ప్రస్తుతం జరుగుతున్న ర్యాలీలో మెజారిటీ వాటా పెట్టుబడిదారులదే అది పారిశ్రామిక డిమాండ్ కంటే ఎక్కువని గుర్తించాలి. అంటే పరిశ్రమల కంటే రిటైల్ ఇన్వెస్టర్ల వల్లే సిల్వర్ రేట్ల బబుల్ క్రియేట్ అయ్యింది. వాస్తవానికి ఇన్వెస్టర్లు వెండి ఈటీఎఫ్-లను కొను గోలు చేసినప్పుడు.. వెనుక ఉన్న ఫండ్ హౌస్‌లు భౌతికంగా వెండిని కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇది ధరలను మరింత పెంచుతోందన్నమాట. ఇదంతా ఫోమో వల్ల క్రియేట్ అయిన అనవరసరపు రేట్ల ర్యాలీ అని నిపుణులు తేల్చి చెబుతున్నారు. వెండి ధరలు పెరుగుతున్నాయని ఇప్పుడు కొత్తగా పెట్టుబడులు పెట్టేవారిని హెచ్చరించారు. వెండికి ఒక భయంకరమైన చరిత్ర ఉందని.. గతంలో ధరలు పడిపోయినప్పుడు దాదాపు 80-90 శాతం విలువను కోల్పోయిందని గుర్తు చేశారు. ప్రస్తుతం షార్ట్-సెల్లర్లు తమ నష్టాలను పూడ్చుకోవడానికి చేసే ప్రయత్నాలు ధరలను పైపైకి నెడుతున్నాయని హెచ్చరించారు. వెండి ధరలు ప్రస్తుతం ఒక మ్యాడ్నెస్ స్థితిలో ఉన్నాయని చెప్పవచ్చు. పారిశ్రామిక అవసరాల కంటే పెట్టుబడిదారుల అత్యుత్సాహమే ధరలను నడిపిస్తోంది. కాబట్టి ఈ దశలో వెండిని కొత్తగా కొనడం కంటే, మార్కెట్ గమనాన్ని పరిశీలిస్తూ జాగ్రత్తగా ఉండటమే ఉత్తమం. ఒకవేళ ఇన్వెస్ట్ చేయాలనుకుంటే మీ రిస్క్ ఆధారంగా ఎంత వరకూ నష్టాన్ని తట్టుకోగలరో గమనించి లెక్కలు వేసుకుని ముందుకెళ్లాలని నిపుణులు చెబుతున్నారు.






# నేడు భీష్మ ఏకాదశి

విష్ణు సహస్రనామాలు బోధించిన శుభదినం

తిరుమల,జనవరి28(ఆర్ఎన్ఎ): మాఘ మాసంలో శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశినే జయ ఏకాదశి అని పిలుస్తారు. గురువారం నాడు భీష్మ ఏకాదశి. ఇదే రోజున రవి యోగం కూడా ఏర్పడుతోంది. ఈశుభ దినాన గంగానదిలో స్నానం చేయడం శుభప్రదంగా భావిస్తారు. అంతేకాకుండా రోజంతా ఉపవాసం ఉండి శ్రీహరిని పూజించడం వల్ల మేలు జరుగుతుంది. ఏకాదశి వ్రతాన్ని ఆచరించడం వల్ల కష్టాలు, చింతలన్నీ తీరిపోతాయి. భీష్మ ఏకాదశి లేదా జయ ఏకాదశి అనేది హిందు సంప్రదాయంలో అత్యంత విశిష్టమైన ఏకాదశి తిథి. అంపశయ్యపై ఉన్న భీష్ముడు ఈరోజున కృష్ణుడుని స్తుతించి మోక్షం పొందడం వల్ల దీనికి భీష్మ ఏకాదశి అని పేరు. భీష్మపితామహుడు ఇదే రోజున పాండవులకు చేసిన మహోపదేశం శ్రీ విష్ణు సహస్ర నామం. కాబట్టి ఈ భీష్మ ఏకాదశి తిథి రోజే శ్రీ విష్ణు సహస్రనామం జయంతిని కూడా జరుపుకుంటారు. అంపశయ్యపై ఉన్న భీష్మ పితామహుడు ఈ ఏకాదశి రోజున పాండవులకు శ్రీ విష్ణు సహస్రనామం అందించాడని పురాణ ప్రతీతి. అలాగే భీష్మ పితామహుడు ఉత్తరాయణ పుణ్యకాలంలో తన ప్రాణాలను వదిలి మోక్షం పొందిన రోజు కాబట్టి దీనిని భీష్మ ఏకాదశి అంటారు. ఇది ఉత్తరాయణ పుణ్యకాలంలో వస్తుంది. దీనిని అత్యంత పవిత్రమైన రోజుగా భావిస్తారు. ఈ రోజునే ఏకాదశి వ్రతం ఆచరించడం, శ్రీమహావిష్ణువు, లక్ష్మీదేవిని పూజించడం చేయాలి. భారత సంగ్రామం పూర్తి అయిన తర్వాత భీష్మపితామహుడు అంపశయ్యపైనే ఉండి పొయ్యాడు. ఎక్కడి వాళ్ళు వారి వారి రాజ్యాలకు వెళ్ళి పోయారు. సుమారు నెల రోజులు గడిచాయి, పాండవులు శ్రీకృష్ణుడు సల్లాపాలు ఆడుకొనే ఒక సమయంలో ఒక నాడు హటాత్తుగా శ్రీకృష్ణుడు పాండవులతో మాట్లాడుతూ ఆగిపోయాడు. పాండవులకు గాబరా వేసింది. ఏమైంది అని శ్రీకృష్ణుడిని అడిగారు. శ్రీకృష్ణుడు వారికి సమాధానం చెబుతూ 'మాంధ్యాతి భగవాన్ భీష్మః తపోమే తద్గతం మనః' కురుక్షేత్రంలో అంపశయ్యపై పవళించి ఉన్న భీష్మపితామహుడు నన్ను స్మరించు కుంటున్నాడు. అందుకే నామనస్సు అక్కడికి వెళ్ళి పోయింది. 'హే పాండవులారా! బయలుదేరండి, భీష్ముడి దగ్గరికి. ఎందుకంటే భీష్ముడు ఆస్తికాగ్రేసరుడు, ధర్మాలను అవపోశణం పట్టినవాడు. శాస్త్రాలను పూర్తిగా ఆకలింపు చేసిన మహనీయుడు. మానవాళి తరించడానికి కావల్సిన మార్గాలను స్పష్టంగా తెలిసిన మహనీయుడు. సులభంగా జీవకోటిని తరింపజేయడం ఎట్లానో అవగతం చేసుకొన్న మహనీయుడు. ధర్మ విషయంలో ఏ సంశయాలు ఉన్నా ప్రామాణికంగా తీర్చగలిగిన ఏకైక మహానుభావుడు. ఆయన దేహం నుండి నిష్క్రమించే సమయం ఆసన్నమవుతుంది. ఆయన అస్తమిస్తే లోకంలో ధర్మ సంశయాలని తీర్చే వ్యక్తులు ఎవ్వరూ ఉండరు. అందుకే సూక్ష్మ విషయాలను తెలుసుకుందురు రండి' అని భీష్మ పితామహుడి వద్దకు తీసుకు వచ్చాడు. భీష్ముడు సుమారు నెలన్నర నుండి అంపశయ్యపైనే ఉన్నాడు. స్వచ్ఛంద మరణం తెచ్చుకోగలడు, కాని ఆయన ఇన్ని బాధలు భరిస్తూ ఉండిపొయ్యాడు. ఉత్తరాయణం వరకు ఉండాలి అని అనుకున్నాడు. ఒక ఏకాదశి నాడు దేహం నుండి నిష్క్రమించాలని భగవంతుడిని తలచుకుంటున్నాడు. మనస్సులో శ్రీకృష్ణుడిని సాక్షాత్కరించు కోగలిగేవాడు ఆయన. తన హృదయ మందిరంలోనే శ్రీకృష్ణుడితో మాట్లాడగలిగే వాడు ఆయన. భీష్ముడు తనకి 'మాతా పితా భ్రాతా నివాసః శరణం సుహ్రుత్ గతిః గమ్యం సర్వం నారాయణః' అని అనుకున్న మహనీయుడు. ఆయనకు సర్వం శ్రీకృష్ణుడే అని విశ్వసించేవాడు. అందుకు ఆయన ఏనాడు మరణించినా భగవంతుడి సాయిజ్యం కలగక మానదు. చేసిన ప్రతి దోషం శరీరం పైనే రాసి ఉంటుందట! అది తొలగితే తప్ప సద్గతి ఏర్పడదట. ఏ దోషం చేసాడాయన ? ద్రౌపతికి సభామధ్యంలో అవమానం జరుగుతుంటే ఏం చేయలేక పోయాడు. భగవత్ భక్తురాలికి అవమానం జరుగుతుంటే చూస్తు కూర్చుండి పోయాడు. ద్రౌపతికి శ్రీకృష్ణుడంటే అత్యంత ప్రేమ. తన గురువు వసిష్ఠులవారు చెప్పారట 'మహత్యాపది సంప్రాప్తే స్మర్తవ్యః భగవాన్ హరిః' హే ద్రౌపతి! ఇత్రులు ఎవ్వరు తొలగించని ఆపద వచ్చినప్పుడు శ్రీహరిని స్మరించుకో అని. భీష్మ పితామహుడు ఆనాడు ధర్మరాజుకు తలెత్తిన సందేహాలను తీరుస్తుంటే, ప్రక్కనే ఉన్న ద్రౌపతి నవ్వుతూ 'తాతా! ఆనాడు నాకు అవమానం జరుగుంటే ఏమైయ్యాయీ ధర్మాలు' అని అడిగిందట. అందుకు భీష్ముడు 'అవును ద్రౌపతి! నా దేహం దుర్యోదనుడి ఉప్పు తిన్నది, నా ఆధీనంలో లేదు. నాకు తెలుసు నీకు అవమానం జరుగుతుందని, కానీ నా దేహం నా మాట వినలేదు. అంతటి ఘోర పాపం చేసాను కనక, ఆ పాప ప్రక్షాళన కోసం ఇన్నాల్లూ అంపశయ్యపై పడి ఉన్నాను'అని చెప్పాడు. శ్రీకృష్ణుడు వరం ఇచ్చి, భీష్ముడి ద్వారా ధర్మ సారాన్ని పాండవులకు ఉపదేశం చేయించాడు. భగవద్గీత శ్రీకృష్ణుడు నేరుగా చెప్పాడు, శ్రీవిష్ణు సహస్రనామాల్ని భీష్ముడి ద్వారా చెప్పించాడు. అందుకే శ్రీవిష్ణు సహస్రనామాల వల్ల సులభంగా తరించ వీలు ఉంది. ముఖ్యంగా విష్ణు సహస్ర నామ జపం, ధ్యానం వల్ల భయం తొలగుతుంది, శుభం కలుగుతుంది.



# ఐసీసీ ర్యాంకింగ్స్‌లో మళ్లీ టాప్‌టెన్‌లోకి సూర్యకుమార్



ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ20 ర్యాంకింగ్స్ లో భారత క్రికెట్ జట్టు సారథి సూర్యకుమార్ యాదవ్ టాప్ టెన్ (ఏశీజూ 10) బ్యాట్స్‌మెన్ జాబితాలో తిరిగి చోటు దక్కించుకున్నాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్?ల టీ20 సిరీస్‌లో అదరగొడుతున్న సూర్యకుమార్.. ఐదు స్థానాలు ఎగబాకి 717 రేటింగ్ పాయింట్లతో ఏడో స్థానానికి ఎగబాకాడు.పొట్టి క్రికెట్?లో పరుగులు సాధించడానికి ఇబ్బందిపడుతున్న సూర్యకుమార్ మళ్లీ ఫామ్?లోకి వచ్చాడు. న్యూజిలాండ్?తో జరిగిన రెండో టీ20లో 82, మూడో టీ20లో 57 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. భారత ఓపెనర్ అభిషేక్ శర్మ కూడా మూడో టీ20లో 68 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్? ఆడాడు. కేవలం 14 బంతుల్లోనే అర్ధసెంచరీ చేశాడు.నాగపూర్‌తో జరిగిన తొలి మ్యాచలో 35 బంతుల్లో 84 పరుగులు చేశాడు. తాజా ఐసీసీ ర్యాంకింగ్స్?లో 929 రేటింగ్ పాయింట్లతో తన అగ్రస్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ఇంగ్లండ్? క్రికెటర్ ఫిల్ సాల్ట్ (849), తిలక్ వర్మ (781) వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా నాలుగు స్థానాలు ఎగబాకి 13వ ర్యాంకులో నిలిచాడు.అదేవిధంగా మూడో టీ20లో మూడు వికెట్లు తీసి రాణించాడు. ఆల్ రౌండర్ల విభాగంలో హార్ధిక్? పాండ్య ఒక స్థానం ఎగబాకి మూడో ర్యాంకుకు, శివమ్ దుబే ఐదు స్థానాలు ఎగబాకి పదకొండవ ర్యాంకుకు చేరుకున్నారు. అక్షర్ పటేల్ 3 స్థానాలు పడిపోయి 13వ ర్యాంకులో ఉన్నాడు.

# భారత్‌తో మ్యాచ్ ఆడకపోతే పాకిస్థాన్ బికారే

పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రస్తుతం నిప్పు మీద నడుస్తోంది. టీ20 వరల్డ్ కప్ 2026లో భాగంగా ఫిబ్రవరి 15న భారత్‌తో జరగాల్సిన హై-వోల్టేజ్ మ్యాచ్?ను బహిష్కరించాలనే ఆలోచన పీసీబీని ఇరకాటంలో పడేసింది. రాజకీయ కారణాల వల్ల లేదా భారత్ తమ దేశానికి రావడం లేదనే కోపంతో మ్యాచ్ ఆడకూడదని నిర్ణయిస్తే, దాని పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయి. ఈ ఒక్క మ్యాచ్ బహిష్కరణ వల్ల పాకిస్థాన్ దాదాపు 38 మిలియన్ డాలర్ల (సుమారు రూ.348 కోట్లు) నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.ఎందుకు ఇంత భారీ జరిమానాప్రపంచ క్రికెట్‌లో భారత్-పాకిస్థాన్ మ్యాచ్ అంటేనే కాసుల వర్షం. బ్రాడ్?కాస్టర్లు, స్పాన్సర్లు, అడ్వర్టైజింగ్ కంపెనీలు ఈ ఒక్క మ్యాచ్ ద్వారానే వందల కోట్లు సంపాదిస్తాయి. ఒకవేళ పాకిస్థాన్ తప్పుకుంటే, బ్రాడ్?కాస్టర్ కంపెనీకి జరిగే నష్టాన్ని పీసీబీ నుంచి వసూలు చేసేందుకు వారు చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. ఐసీసీతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం.. పీసీబీకి అందే వార్షిక ఆదాయం నుంచి ఈ జరిమానా మొత్తాన్ని కోత విధించే అవకాశం ఉంది. ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్‌కు ఇది కోలుకోలేని దెబ్బ.పీసీబీ ముందున్న ప్రత్యామ్నాయాలుపాకిస్థాన్ మీడియా కథనాల ప్రకారం.. బోర్డు చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో భేటీ అయి పలు అంశాలపై చర్చించారు. వారి ముందు ప్రస్తుతం నాలుగు ఆప్షన్లు ఉన్నట్లు తెలుస్తోంది:టోర్నమెంట్ మొత్తాన్ని బహిష్కరించడం. కేవలం భారత్‌తో మ్యాచ్‌కు దూరంగా ఉండటం.నల్ల బ్యాడ్జీలు ధరించి అన్ని మ్యాచ్‌లు ఆడటం.టోర్నీలో తమ విజయాలను బంగ్లాదేశ్‌కు అంకితం చేయడం





ద్వారా నిరసన తెలపడం. కానీ, మొదటి రెండు ఆప్షన్లు పాక్ క్రికెట్‌ను సర్వనాశనం చేస్తాయి. ఐసీసీ నుంచి నిషేధం ఎదుర్కోవడమే కాకుండా, భవిష్యత్తులో జరిగే మెగా టోర్నీలకు కూడా అనర్హత వేటు పడే ప్రమాదం ఉంది.నిర్ణయం ఎప్పుడుఈ తీవ్రమైన సమస్యపై తుది నిర్ణయం శుక్రవారం లేదా వచ్చే సోమవారం లోపు వెలువడే అవకాశం ఉంది. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఈ వివాదాన్ని ఆసక్తిగా గమనిస్తున్నారు. ఒకవేళ పాకిస్థాన్ మెట్టు దిగి మ్యాచ్ ఆడితే సమస్య సద్దుమణుగుతుంది, లేదంటే పాక్ క్రికెట్ చరిత్రలో ఇది ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోతుంది. సొంత గడ్డపై తమ పరువు కాపాడుకోవాలా లేక ఆర్థికంగా చితికిపోవాలా అనే సందిగ్ధంలో పాకిస్థాన్ ప్రభుత్వం కొట్టుమిట్టాడుతోంది.

# వరల్డ్ కప్ 2024 ఫైనల్ రిపీట్

: టీ20 వరల్డ్ కప్ 2026 సమరం మొదలవడానికి సమయం దగ్గర పడింది. ఈ మెగా టోర్నీకి ముందు టీమిండియా తన సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. ఫిబ్రవరి 7 నుంచి అధికారికంగా టోర్నమెంట్ ప్రారంభం కానుండగా, దానికి ముందు అన్ని జట్లు వార్మప్ మ్యాచ్?లలో తలపడనున్నాయి. ఇందులో భాగంగా భారత జట్టు తన ఏకైక వార్మప్ మ్యాచ్?ను పటిష్టమైన సౌత్ ఆఫ్రికాతో ఆడనుంది. 2024 వరల్డ్ కప్ ఫైనల్ ప్రత్యర్థుల మధ్య జరగనున్న ఈ పోరు అభిమానుల్లో అప్పుడే ఆసక్తిని రేకెత్తిస్తోంది.టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహాల్లో భాగంగా భారత క్రికెట్ జట్టు తన వ్యూహాలకు పదును పెడుతోంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియా, ఫిబ్రవరి 4న నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో సౌతాఫ్రికాతో తలపడనుంది. గతేడాది జరిగిన టీ20 వరల్డ్ కప్ ఫైనల్?లో ఈ రెండు జట్లు తలపడగా, భారత్ విజయం సాధించి ట్రోఫీని గెలుచుకుంది. ఇప్పుడు మళ్లీ అదే ప్రత్యర్థితో వార్మప్ మ్యాచ్ జరుగుతుండటంతో ప్రాక్టీస్ మ్యాచ్ అయినప్పటికీ దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు ప్రారంభం కానుంది.ఈ మెగా టోర్నమెంట్ ఫిబ్రవరి 7 నుంచి అధికారికంగా ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్, నెదర్లాండ్స్ జట్లు తలపడతాయి. విశేషమేమిటంటే.. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా వంటి అగ్రశ్రేణి జట్లు ఎలాంటి అధికారిక వార్మప్ మ్యాచ్?లు ఆడటం లేదు. అవి నేరుగా ద్వైపాక్షిక సిరీస్‌ల ద్వారా ప్రాక్టీస్ చేయాలని





నిర్ణయించుకున్నాయి. మరోవైపు పాకిస్థాన్ కూడా ఒకే ఒక వార్మప్ మ్యాచ్?ను ఫిబ్రవరి 4న ఐర్లాండ్‌తో కొలంబో వేదికగా ఆడనుంది. బంగ్లాదేశ్ స్థానంలో వచ్చిన స్కాట్లాండ్ జట్టు మాత్రం రెండు వార్మప్ మ్యాచ్‌లు ఆడబోతోంది.భారత ప్రధాన జట్టుతో పాటు, ఇండియా-ఏ జట్టు కూడా ఈ ప్రాక్టీస్ సెషన్లలో భాగం కానుంది. దేశవాళీ, యువ ఆటగాళ్లకు అంతర్జాతీయ జట్లతో తలపడే అవకాశం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఫిబ్రవరి 2న నవీ ముంబైలో ఇండియా-ఏ, యూఎస్ఏ జట్లు తలపడనుండగా, ఫిబ్రవరి 6న బెంగళూరులో నమీబియాతో ఇండియా-ఏ తలపడనుంది. ఈ మ్యాచ్?లు యువ ఆటగాళ్లకు తమ టాలెంట్?ను నిరూపించుకోవడానికి ఒక మంచి వేదికగా నిలవనున్నాయి.

# బడ్జెట్ అనే పదం ఎక్కడి నుండి వచ్చింది





దేశ కేంద్ర బడ్జెట్ 2026 ఆదివారం ఫిబ్రవరి 1వ తేదీ నాడు పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్. ఇది నిర్మలమ్మకు తొమ్మిదవ కేంద్ర బడ్జెట్. ఆమె ఉదయం 11 గంటలకు తన బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభిస్తారు. ట్రంప్ సుంకాలపై ప్రపంచ ఉద్రిక్తతల మధ్య, మోడీ ప్రభుత్వ బడ్జెట్?లో ఏది ప్రత్యేకంగా ఉంటుందో తెలిసిపోనుంది. దానికి ముందు దేశ బడ్జెట్ గురించి మీకు తెలియని కొన్ని ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. "బడ్జెట్" అనే పదం ఎక్కడి నుండి వచ్చింది ప్రజలు తరచుగా బడ్జెట్ గురించి చర్చిస్తారు. ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగాన్ని నిశితంగా పరిశీలిస్తారు. కానీ "బడ్జెట్" అనే పదం ఎక్కడ ఉద్భవించిందో మీకు తెలుసా ఇది ఫ్రెంచ్ పదం "బుల్గా" నుండి ఉద్భవించింది. అంటే సాధారణ పరిభాషలో తోలు సంచి అని అర్థం. ఫ్రెంచ్ పదం "బౌగెట్" "బల్గా" నుండి ఉద్భవించింది. దీని నుండి ఆంగ్ల పదం "బాగెట్" వచ్చింది. ఈ పదం "బాగెట్" నుండి "బడ్జెట్" అనే పదం వాడుకలోకి వచ్చింది. దాని పేరుకు తగ్గట్టుగానే బడ్జెట్‌లను చాలా కాలం పాటు తోలు సంచులలో తీసుకెళ్లేవారు. కాలానుగుణంగా బడ్జెట్ బ్రీఫ్ కేసును మార్చారు.బడ్జెట్ అనే పదం వచ్చిన తర్వాత ప్రపంచంలో మొదటి సాధారణ బడ్జెట్‌ను ఎక్కడ ప్రవేశపెట్టారో, ఎప్పుడు ప్రవేశపెట్టారో, ఎవరు ప్రవేశపెట్టారో తెలుసుకుందాం. బడ్జెట్ చరిత్రను పరిశీలిస్తే ప్రభుత్వం ప్రజలకు సమర్పించే సంవత్సరానికి దేశ ఆదాయం మరియు వ్యయాల ఖాతా అయిన బడ్జెట్ పత్రం మొదట బ్రిటన్?లో ప్రారంభించారని నివేదికలు చెబుతున్నాయి. భారతదేశపు తొలి బడ్జెట్ (భారతదేశపు తొలి బడ్జెట్) బ్రిటిష్ కాలంలో ప్రవేశపెట్టారు. దీనిని బ్రిటిష్ ప్రభుత్వ ఆర్థిక మంత్రి జేమ్స్ విల్సన్ 1860 ఏప్రిల్ 7న బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.బ్రిటిష్ వారి నుండి స్వాతంత్ర్యం పొందిన తర్వాత స్వతంత్ర భారతదేశం తొలి బడ్జెట్ చరిత్రను పరిశీలిస్తే, దీనిని 1947 లో పార్లమెంటులో ప్రవేశపెట్టారు. బ్రిటిష్ వారు దేశం విడిచి వెళ్ళిన తర్వాత ఆర్.కె. షణ్ముఖం చెట్టి దేశానికి తొలి ఆర్థిక మంత్రి అయ్యారు. ఆయన నవంబర్ 26, 1947 న దేశ బడ్జెట్?ను ప్రవేశపెట్టారు. 1892 లో జన్మించిన షణ్ముఖం చెట్టి వృత్తిరీత్యా న్యాయవాది. అలాగే ప్రసిద్ధ ఆర్థికవేత్త.

# భారత్, యూరోపియన్ యూనియన్‌లు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని విజయవంతంగా ముగించాయి.

వాషింగ్టన్ సుంకాల విధానాల వల్ల ఏర్పడిన అస్థిర ప్రపంచ వాతావరణం, వాణిజ్య అడ్డంకుల మధ్య ఈ ఒప్పందం కుదిరింది. ఈ ఖీూా యూరోపియన్ యూనియన్?కు భారత్? ఎగుమతులను రూ.64 లక్షల కోట్లు పెంచుతుందని భావిస్తున్నారు. ఇది భారతదేశ ూవీజులు, తయారీదారులు, రైతులు, నిపుణులకు జుఖ మార్కెట్లను కూడా తెరుస్తుంది. ఇది 9,425 టారిఫ్ లైన్లను తొలగించడం, వస్త్రాలు, దుస్తులు, తోలు, రత్నాలు, నగలు, హస్తకళలు, టీ, సుగంధ ద్రవ్యాలు, సముద్ర ఉత్పత్తులు, అలాగే ఇంజనీరింగ్ వస్తువులు, ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్, వైద్య పరికరాలతో సహా హైటెక్ ఎగుమతుల వంటి శ్రమ-ఇంటెన్సివ్ రంగాలకు మార్కెట్ ప్రాప్యతను పెంచాలని ప్రతిపాదిస్తుంది.ఈ అంశాలన్నింటిలో ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ ఖీూా అనేక రాష్ట్రాలకు భారీ ప్రయోజన చేకూరనుంది. వాటిలో మన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్? కూడా ఉన్నాయి. ఈ ఒప్పందం చిన్న రాష్ట్రాలకు, పెద్ద రాష్ట్రాలకు గణనీయంగా ప్రయోజనం చేకూరుస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఉత్తరప్రదేశ్ నుండి తమిళనాడు వరకు డజనుకు పైగా రాష్ట్రాలు, పెద్దవి, చిన్నవి రెండూ ఎగుమతి ప్రయోజనాలు పొందనున్నాయి. ఈ ఒప్పందం నుండి తెలంగాణ, ఏపీ ఏ విధంగా ప్రయోజనం పొందుతాయో ఇప్పుడు చూద్దాం.తెలంగాణ.తెలంగాణ రాష్ట్రం వస్త్ర, అధునాతన తయారీ రంగాల సమతుల్య కలయిక నుండి ప్రయోజనం పొందుతుంది. హైదరాబాద్-వరంగల్ లింక్ వస్త్ర, దుస్తుల ఎగుమతులను విస్తరించగలదు, మీూవీజులు, శ్రమ-ఇంటెన్సివ్ యూనిట్లలో ఉపాధిని పెంచుతుంది. హైదరాబాద్ ఔషధాలు, ఎలక్ట్రానిక్స్, వైద్య పరికరాలు, ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతులు పెరుగుతాయి. ఇది అధిక-విలువైన ప్రపంచ సరఫరా గొలుసులలో రాష్ట్ర పాత్రను బలోపేతం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్.యూరోపియన్ యూనియన్ నుండి పెరుగుతున్న డిమాండ్, విలువ జోడింపు ద్వారా ఆంధ్రప్రదేశ్ తీరప్రాంత ఎగుమతి ఆర్థిక వ్యవస్థ బలంగా ప్రయోజనం పొందుతుందని భావిస్తున్నారు. విశాఖపట్నం, కాకినాడలలో రొయ్యలు, సముద్ర ఆహార ఎగుమతులు పెరుగుతాయని, మత్స్య, ప్రాసెసింగ్, కోల్డ్-చైన్ రంగాలలో ఉపాధిని సృష్టిస్తుందని భావిస్తున్నారు. విశాఖపట్నం ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు కూడా పెరుగుతాయి.



# కిలో వెండి రూ.3.62లక్షలు- బంగారం రూ.1.65లక్షలు- రికార్డు స్థాయిలో పెరిగన ధరలు





బంగారం, వెండి ధరలు మరోసారి కొత్త రికార్డులు సృష్టించాయి. హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,65,200కు చేరగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,49,150గా ఉంది. కేవలం 10 గ్రాములపై రూ.3,200 పెరగడం గమనార్హం. అదే సమయంలో వెండి ధర కూడా ఆకాశాన్ని తాకుతోంది. హైదరాబాద్?లో కిలో వెండి ధర రూ.3,62,000గా ఉంది.హైదరాబాద్‌లో పది గ్రాముల బంగారం ధర రూ.1,65,200గా ఉంది. కిలో వెండి ధర రూ.3,62, 000గా ఉంది.విజయవాడలో 10 గ్రాముల పసిడి ధర రూ.1,65, 200గా ఉంది. కిలో వెండి ధర రూ.3,62,000గా ఉంది.విశాఖపట్నంలో పది గ్రాముల పుత్తడి ధర రూ.1,65,200గా ఉంది. కిలో వెండి ధర రూ.3,62,000గా ఉంది.ప్రొద్దుటూరులో 10 గ్రాముల పసిడి ధర రూ.1,65,200గా ఉంది. కిలో వెండి ధర రూ.3,62,000గా ఉంది. ధరలు పెరగడానికి కారణాలు ఇవే!ఇంతవరకు ఎప్పుడూ లేనంతగా ధరలు పెరగడంతో ఆభరణాల కొనుగోలుదారులు, వివాహ శుభకార్యాల కోసం బంగారం కొనుగోలు చేయాలనుకునేవారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత వారం వరకు ఉన్న ధరలతో పోలిస్తే కేవలం కొన్ని రోజుల్లోనే వేల రూపాయల మేర ధరలు పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న రాజకీయ, ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడిగా బంగారాన్ని ఆశ్రయించడంతో పసిడి ధరలు ఒక్కసారిగా భారీగా పెరిగాయి.తొలిసారి 5వేల డాలర్ల మార్క్ అయితే అంతర్జాతీయంగా కూడా బంగారం ధరలు మరోసారి రికార్డు స్థాయిని అందుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్?లో సోమవారం ఔన్స్? బంగారం ధర తొలిసారి 5వేల డాలర్లు దాటింది. స్పాట్? బంగారం ధర 1.98 శాతం పెరిగి 5 వేల 100 డాలర్లకు చేరింది. అమెరికా ద్రవ్య విధాన సడలింపు, కేంద్ర బ్యాంకుల బలమైన కొనుగోళ్లు, ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్స్?లోకి రికార్డు స్థాయిలో నిధుల ప్రవాహం వంటి కారణాలతో గతేడాది బంగారం 64 శాతం పెరిగింది.డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాల వల్లేఈ ఏడాది ఇప్పటికే పసిడి ధరలు 17 శాతం కంటే ఎక్కువగా పెరిగాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్ అంతర్జాతీయ సంబంధాలను కొత్తగా మలచడం సహా పెట్టుబడిదారులు సార్వభౌమ బాండ్లు, కరెన్సీల నుంచి బయటకు రావడం కూడా ఈ వృద్ధికి కారణమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అస్థిర పరిస్థితుల దృష్ట్యా బంగారం వైపు మొగ్గుచూపిన ఇన్వెస్టర్లుమరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న అనూహ్య నిర్ణయాలు మార్కెట్‌లో అనిశ్చితిని పెంచుతున్నాయి.ఈ ఏడాది చివరి నాటికి బంగారం ధర మరింతగా!ముఖ్యంగా గ్రీన్?లాండ్?ను దక్కించుకునే క్రమంలో యూరోపియన్ దేశాలపై టారిఫ్లు వేస్తామన్న హెచ్చరికలు ఇన్వెస్టర్లలో ఆందోళన కలిగించాయి. చైనాతో వాణిజ్య ఒప్పందం చేసుకుంటే కెనడాపై 100 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రకటించడం ఉద్రిక్తతలకు దారితీసింది. ఫ్రాన్స్?తో వివాదం, బోర్డ్ ఆఫ్ పీస్ వంటి కొత్త అంతర్జాతీయ వేదికల ఏర్పాటు వల్ల ఐక్యరాజ్యసమితి ప్రాధాన్యత తగ్గుతుందన్న భయాలు నెలకొన్నాయి. చైనా వంటి దేశాల కేంద్ర బ్యాంకులు వరుసగా 14వ నెల కూడా భారీగా బంగారాన్ని కొనుగోలు చేయడం ధరల పెరుగుదలకు తోడైంది. ఈ ఏడాది చివరి నాటికి బంగారం ధర ఔన్స్‌కు 5,500 నుంచి 6,000 డాలర్ల వరకు చేరే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అస్థిర పరిస్థితుల దృష్ట్యా సురక్షితమైన పెట్టుబడిగా ఇన్వెస్టర్లు బంగారం వైపు మొగ్గు చూపుతున్నట్లు చెబుతున్నారు.



## ఒక్క హిట్‌తోనే ఎనలేని గుర్తింపు

ఈ క్రమంగా ఆ సినిమా టైటిల్ వారి ఇంటి పేరు కంటే బలంగా మారిపోతుంది. రంగుల ప్రపంచంలో తమకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న ఆ నటులు, తమ అసలు పేర్ల కంటే సినిమా పేర్లతోనే పాపులర్ అయ్యారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఇలా సినిమా పేర్లనే తమ గుర్తింపుగా మార్చుకున్న ఆ నటులు ఎవరు? ఆ పేర్లు రావడానికి కారణమైన ఆయా సినిమాల విశేషాలేంటి 'సత్యం' నుంచి 'ఆహుతి' వరకు సినిమానే ఇంటి పేరుగా మార్చుకున్న ప్రముఖుల గురించి తెలుసుకుందాం..సత్యం రాజేష్‌కామెడీతో పాటు విలక్షణమైన పాత్రలతో అలరిస్తున్న రాజేష్‌కు 'సత్యం' అనే పేరు ఎలా వచ్చిందో తెలుసా నితిన్ హీరోగా వచ్చిన 'సత్యం' సినిమాలో రాజేష్ చేసిన కామెడీ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఆ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అవ్వడంతో, అప్పటి వరకు కేవలం రాజేష్‌గా ఉన్న ఆయన 'సత్యం' రాజేషగా మారిపోయారు. ఇప్పుడు ఆయన ఏ సినిమా చేసినా ఆ పేరే బ్రాండ్‌గా నిలుస్తోంది.ఆహుతి ప్రసాద్‌తెలుగు తెరపై క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నటుడు ప్రసాద్. రాజశేఖర్ హీరోగా వచ్చిన 'ఆహుతి' సినిమాలో ఆయన ప్రతినాయకుడిగా అద్భుతంగా నటించారు. ఆ పాత్ర సృష్టించిన ఇంపాక్ట్ వల్ల ఆయన పేరు 'ఆహుతి' ప్రసాద్?గా స్థిరపడిపోయింది. ఆ తర్వాత ఆయన ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించినా, ఆ సినిమా పేరు మాత్రం ఆయన వెంటే ఉండిపోయింది.'అల్లరి' నరేష్‌రవిబాబు దర్శకత్వంలో వచ్చిన 'అల్లరి' సినిమాతో నరేష్ కెరీర్ ప్రారంభమైంది. ఆ సినిమా సాధించిన భారీ విజయంతో నరేష్ ఇంటి పేరు 'అల్లరి'గా మారిపోయింది. ఇండస్ట్రీలో ఇతర నరేష్?లు ఉన్నప్పటికీ, 'అల్లరి' నరేష్ అంటేనే వెంటనే ఈ కామెడీ కింగ్ గుర్తుకువస్తారు.'శుభలేఖ' సుధాకర్‌మెగాస్టార్ చిరంజీవి నటించిన 'శుభలేఖ' సినిమా ద్వారా సుధాకర్ వెండితెరకు పరిచయమయ్యారు. ఆ సినిమాలో ఆయన నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అప్పటి నుంచి సుధాకర్ అనే పేరు ముందు 'శుభలేఖ' చేరిపోయి ఆయన ఇంటి పేరులా మారిపోయింది.'వెన్నెల' కిషోర్‌దర్శకుడు దేవా కట్టా తెరకెక్కించిన 'వెన్నెల' సినిమా ద్వారా కిషోర్ కమెడియన్?గా పరిచయమయ్యారు. అందులో ఆయన కామెడీ టైమింగ్ చూసి ఫిదా అయిన ప్రేక్షకులు, ఆయనను 'వెన్నెల' కిషోర్ అని పిలవడం ప్రారంభించారు. నేడు ఆయన టాలీవుడ్‌లో తిరుగులేని కమెడియన్.'తాగబోతు' రమేష్‌'మహాత్మా' సినిమాలో ఒక తాగుబోతు పాత్రలో అద్భుతంగా నటించిన రమేష్, ఆ తర్వాత 'తాగబోతు' రమేష్?గా పాపులర్ అయ్యారు. ఆయన చేసే మేనరిజమ్స్, డైలాగ్స్ ఆ పేరుకు తగ్గట్టుగా ఉండి ప్రేక్షకులను అలరిస్తున్నాయి.'దిల్' రాజుకేవలం నటులే కాదు, నిర్మాతలు కూడా ఈ జాబితాలో ఉన్నారు. నితిన్ హీరోగా వచ్చిన 'దిల్' సినిమా భారీ విజయం సాధించడంతో నిర్మాత వెంకట రమణారెడ్డి కాస్తా 'దిల్' రాజుగా మారిపోయారు. ఈ పేరు ఆయనకు ఎంతటి గుర్తింపును ఇచ్చిందంటే, ఇప్పుడు ఆయన ఒక బడా నిర్మాతగా ఎదిగారు.'సిరివెన్నెల' సీతారామశాస్త్రికే. విశ్వనాథ్ దర్శకత్వంలో వచ్చిన 'సిరివెన్నెల' సినిమాతో సీతారామశాస్త్రికి ఆ పేరు స్థిరపడిపోయింది. ఆయన రాసిన అద్భుతమైన సాహిత్యం వల్ల ఆ పేరు ఒక గౌరవ ప్రదమైన బిరుదుగా మారింది.సినిమా రంగంలో కష్టపడి సంపాదించుకున్న కీర్తికి ఈ పేర్లే నిదర్శనాలు. పుట్టుకతో వచ్చిన ఇంటి పేరు కంటే, ప్రేక్షకులే ప్రేమతో పిలుచుకునే ఈ పేర్లు ఆ నటుల కెరీర్?లో ఒక మైలురాయిగా మిగిలిపోయాయి. వారి ప్రతిభకు, వారు పోషించిన పాత్రలకు ఇదే అసలైన గౌరవం.

## సింగర్‌గా ఫుల్ డిమాండ్
## 38 ఏళ్లకే రిటైర్మెంట్
## ప్రకటించిన అర్జిత్ సింగ్



తన తీయటి గొంతుతో ఎన్నో వందలాది పాటలకు ప్రాణం పోసిన ప్రముఖ సింగర్ అర్జిత్ సింగ్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. తన అభిమానులకు ఊహించని షాక్ ఇచ్చాడు. ప్లే బ్యాక్ సింగింగ్ కు అకస్మాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించారు అర్జిత్ సింగ్. ప్రస్తుతం ఈ సింగర్ క్రేజ్ పీక్ స్టేజ్ లో ఉంది. ఇలాంటి సమయంలో రిటైర్మెంట్ ప్రకటించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. అర్జిత్ సింగ్ ప్రకటనతో ఆయన అభిమానులు పూర్తిగా నిరాశలో మునిగిపోయారు. అర్జిత్ సింగ్ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని సోషల్ మీడియా ద్వారా వెల్లడించార. "హాయ్.. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఇన్నేళ్లుగా శ్రోతలుగా నాకు ఇంతటి ప్రేమని అందించినందుకు మీ అందరికి ధన్యవాదాలు చెప్పాలనుకుంటున్నాను. ఇకపై నేను ప్లే బ్యాక్ సింగర్‌గా ఎలాంటి కొత్త ప్రాజెక్టులు తీసుకోవడం లేదని ప్రకటిస్తున్నాను. ఇకపై నేను దీన్ని ఆపేస్తున్నాను. ఇదొక అద్భుతమైన ప్రయాణం. దేవుడు నా పట్ల చాలా దయతో ఉన్నాడు. భవిష్యత్?లో ఒక చిన్న కళాకారుడిగా మరింత నేర్చుకుని నా సొంతంగా మరిన్ని పనులు చేస్తాను. మీ అందరి సపోర్ట్ కి మరోసారి ధన్యవాదాలు. నేను ఇంకా కొన్ని పెండింగ్?లో ఉన్న పనులు(పాటలు) పూర్తి చేయాల్సి ఉంది. వాటిని కంప్లీట్ చేస్తాను. కాబట్టి ఈ ఏడాది మీరు కొన్ని పాటలను నా నుంచి చూడొచ్చు. అదే సమయంలో నేను సంగీతం చేయడం ఆపనని స్పష్టం చేయాలనుకుంటున్నాను' అని పోస్ట్ లో రాసుకొచ్చారు అర్జిత్ సింగ్.ప్రస్తుతం ఈ స్టార్ సింగర్ పెట్టిన ఈ పోస్ట్ వైరల్?గా మారింది. అర్జిత్ సింగ్ హిందీతో పాటు తెలుగు, బెంగాలీ, తమిళం భాషల్లోని పాటలకు కూడా తన గాత్రాన్ని అందించాడు. తెలుగు పాటల విషయానికి వస్తే.. కేడీ, స్వామి రారా, ఉయ్యాల జంపాల, నువ్వే నా బంగారం, నీ జతగా నేనుండాలి, రౌడీ ఫెలో, దోచెయ్, భలే మంచి రోజు, కేశవ, హుషారు, ఓం భీమ్ బుష్ తదితర సినిమాల్లోని పాటకు వర్క్ చేశారు అర్జిత్ సింగ్.ఇటీవలే అరిజిత్ సింగ్ కొత్త పాట విడుదలైంది. సల్మాన్ ఖాన్ రాబోయే చిత్రం 'బాటిల్ ఆఫ్ గల్వాన్' మూవీ లో మాతృభూమి అనే సాంగ్ ను ఆయన ఆలపించారు. ఈ సినిమాకు హిమేష్ రేషమ్మియా సంగీతం అందించారు. ఏప్రిల్ 17న ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది.

## ఆ నమ్మకమే ఈ స్థాయికి చేర్చింది



ఒకప్పుడు కేవలం కలలకే పరిమితమైన వేదిక.. నేడు ఆమె కళ్ల ముందు సాక్షాత్కరి ంచింది. ఇండ స్ట్రీలో బ్యాక్?గ్రౌండ్ లేదు, అండగా నిల బడే వారు లేరు, కనీ సం 'నువ్వు సాధిస్తావు' అని వెన్నుతట్టి చెప్పే గొంతు కూడా వినిపిం చని రోజులు అవి. అయినా వెనకడుగు వేయిలే దు. భయపడలేదు. ఆ నమ్మకమే ఈ స్థాయికి చేర్చింది.. ప్రధాని మోదీ హాజరైన వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా సామ్!కానీ నేడు అదే నటి భారతదేశ అత్యున్నత భవనంలో గౌరవ అతిథిగా అడుగుపెట్టింది. దేశ ప్రధాని, రాష్ట్రపతి వంటి దిగ్గజాలు ఉన్న వేదికపై ఆమె పేరు మారుమోగింది. తన గతాన్ని తలచుకుంటూ ఆమె చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు నెట్టింట కన్నీళ్లు పెట్టిస్తోంది. కేవలం నటిగానే కాదు, వ్యక్తిగా కూడా ఆమె ఎందరికో స్ఫూర్తి. ఇటీవల రెండో వివాహం చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించిన ఈ స్టార్ బ్యూటీ, ఇప్పుడు ఢిల్లీ వేదికగా దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అయ్యారు. ఇంతకీ ఆ వేడుకలో ఆమె ఏం చెప్పింది ఆమె ధరించిన ఆ గ్రీన్ శారీ వెనుక ఉన్న విశేషాలేంటో తెలుసుకుందాం..రాష్ట్రపతి భవన్‌లో .భారతదేశ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన 'అట్ హోమ్' రిసెప్షన్‌కు సమంత హాజరయ్యారు. జనవరి 26న జరిగిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధనఖర్ వంటి ఎంతోమంది ప్రముఖులు పాల్గొన్నారు. వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన వారికి మాత్రమే దక్కే ఈ అరుదైన అవకాశం సమంతకు లభించడం ఆమె అభిమానులకు గర్వకారణంగా మారింది.ఈ సందర్భాన్ని పురస్కరించకుని సమంత సోషల్ మీడియాలో షేర్ చేసిన మాటలు అందరినీ ఆలోచింపజేస్తున్నాయి. "చిన్నప్పటి నుంచి నాకు ప్రోత్సహించే వాళ్లు లేరు. ఒకరోజు నేను ఇలాంటి స్థాయికి చేరుకుంటానని చెప్పే అంతర్గత స్వరం కూడా అప్పట్లో లేదు. ఇలాంటి కలలు ఒకప్పుడు చాలా పెద్దవిగా అనిపించాయి. అయినా నేను ఆగకుండా ముందుకు సాగాను. ఈ దేశం నాకు అవకాశం ఇచ్చింది, అందుకు నేను ఎప్పటికీ కృతజ్ఞురాలిని" అంటూ ఆమె రాసిన మాటలు ఆమె పడిన కష్టాన్ని ప్రతిబింబించాయిగ్రీన్ శారీలో దేవకన్యలా..ఈ వేడుకలో సమంత లుక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాస్టెల్ గ్రీన్ కలర్ చీరలో ఆమె ఎంతో హుందాగా కనిపించారు. ఈ చీరకు సరిపోయేలా గ్రీన్ మరియు వైట్ స్టోన్స్?తో చేసిన భారీ చోకర్ ధరించి తన అందాన్ని మరింత పెంచుకున్నారు. మినిమల్ మేకప్, సింపుల్ హెయిర్ స్టైల్ తో ఆమె లుక్ పర్ఫెక్ట్ గా కుదిరింది. ఆ ఫొటోలు చూసిన ఫ్యాన్స్ 'క్వీన్ ఈజ్ బ్యాక్' అంటూ కామెంట్స్ వర్షం కురిపిస్తున్నారు. సమంత తాజాగా తన కెరీర్ మరియు వ్యక్తిగత జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. ప్రముఖ దర్శకుడు రాజ్ నిడిమోరును ఆమె వివాహం చేసుకున్నారు. కోయంబత్తూరులోని ఇషా యోగా కేంద్రంలో అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వివాహ వేడుక ఘనంగా జరిగింది.



## అనసూయ ఒప్పుకుంటే గుడి కడతా

అనసూయ.. ఈ ముద్దుగుమ్మ గురించి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. యాంకర్ గా కెరీర్ మొదలు పెట్టి ఇప్పుడు సినిమాల్లో రాణిస్తుంది అనసూయ. జబర్దస్త్ లో తన అందంతో, డాన్స్ లతో, చలాకీ మాటలతో ప్రేక్షకులను కవ్వించింది అనసూయ ఆ తర్వాత సినిమాల్లో నటిస్తూ మంచి క్రేజ్ తెచ్చుకుంది. ఇక ఇప్పుడు సినిమాల్లో నటిస్తూ అలరిస్తుంది. సుకుమార్, రామ్ చరణ్ కాంబినేషన్ లో వచ్చిన రంగస్థలం సినిమాతో మంచి క్రేజ్ తెచ్చుకుంది. దాంతో అనసూయకు అవకాశాలు క్యూ కట్టాయి. ప్రస్తుతం పలు సినిమాల్లో అనసూయ కీలక పాత్రల్లో కనిపించి మెప్పించింది.ఇప్పుడు టీవీ షోలతో పాటు సినిమాల్లోనూ నటిస్తూ బిజీ బిజీగా గడుపుతుంది. పెళ్ళై ఇద్దరు పిల్లల తల్లి అయినప్పటికీ అందంలో కుర్రహీరోయిన్స్ తో పోటీపడుతోంది ఈ ముద్దుగుమ్మ. సినిమాలు, టీవీ షోలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉంటుంది అనసూయ. రెగ్యులర్ గా తన సినిమా అప్డేట్స్ తో పాటు పర్సనల్ లైఫ్ విశేషాలను, ఫోటోలను కూడా పంచుకుంటుంది. ఇక అనసూయకు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎంతో మంది అనసూయను అభిమానిస్తుంటారు.. కాగా అనసూయకు వీరాభిమాని అయిన ఓ పూజారి చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి.అప్పుడెప్పుడో మాయం అయ్యింది.. ఇప్పుడు మెగాస్టార్ మూవీతో ఛాన్స్..అనసూయ అంటే తనకు చాలా ఇష్టమని.. ఆమె కోసం ఏకంగా గుడి కడతానని చెప్పుకొచ్చాడు. అనసూయ పర్మిషన్ ఇస్తే చాలు ఏకంగా ఆమె కోసం గుడి కడతామని తెలిపాడు. అనసూయ అంటే అభిమానమే కాదు అపారమైన గౌరవం కూడా ఉందని.. అప్పట్లో తమిళనాడులో హీరోయిన్ ఖుష్బూకు గుడి కట్టినట్టే అనసూయకు కూడా గుడి కడతామని.. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వంతో పాటు, అనసూయ అనుమతి కూడా తీసుకుంటాం. ఆమె అంగీకరిస్తే గుడి కట్టడం మొదలుపెడతాం అని చెప్పుకొచ్చాడు. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. దీని పై అనసూయ ఎలా స్పందిస్తుందో చూడాలి.

## వెంకటేశ్‌తో సినిమాపై అప్డేట్ ఇచ్చిన తరుణ్ భాస్కర్



ఫ్యామిలీ హీరో వెంకటేశ్‌తో దర్శకుడు తరుణ్ భాస్కర్ తెరకెక్కించాల్సిన సినిమా చాలాకాలంగా వాయిదా పడుతూ వస్తోంది. అయితే సినిమాకు సంబంధించి తాజాగా తరుణ్ భాస్కర్ కీలక అప్డేట్ ఇచ్చారు. తరుణ్ భాస్కర్ హీరోగా దర్శకుడు సంజీవ్ ఏఆర్ 'ఓం శాంతి శాంతి శాంతిః' మూవీని తెరకెక్కించారు. ఈ సినిమాలో టాలీవుడ్ యంగ్ బ్యూటీ ఈషా రెబ్బా హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్రం ఈనెల 30న థియేటర్లలో విడుదల కానుంది. మూవీ ఈ ప్రమోషన్లలో భాగంగా సోమవారం ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన నటుడు విశ్వక్ సేన్ హాజరయ్యారు. ఈ ఈవెంట్‌లో తరుణ్ తన కెరీర్‌లో చాలా కాలంగా ఎదురుచూస్తున్న వెంకటేశ్‌తో చేయాల్సిన ప్రాజెక్ట్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం అవి సోషల్ మీడియాలో ఫుల్ వైరల్‌గా మారాయి.విక్టరీ వెంకటేష్‌తో 'డెక్కన్ డెర్బీ'గుర్రపు పందెం జూదగాడి కథాంశంతో విక్టరీ వెంకటేశ్?తో 'డెక్కన్ డెర్బీ' అనే చిత్రాన్ని ప్లాన్ చేసినట్లు 2019లో తరుణ్ తెలిపారు. ఈ సినిమాను నిర్మించేందుకు సురేశ్ బాబు కూడా అంగీకరించినప్పటికీ, కొన్ని కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ ఇంకా పూర్తి కాలేదని చెప్పారు. ఈ విషయంపై స్పందించిన తరుణ్ భాస్కర్ "ఆ ప్రాజెక్ట్‌ను తాత్కాలికంగా నిలిపివేయడం నా నిర్ణయమే. ముఖ్యంగా స్క్రీన్‌ప్లేలో, రెండో భాగంలో ఇంకా మెరుగులు దిద్దాల్సి ఉంది. అలాగే సినిమా టెక్నికల్ స్టాండర్డ్స్ కూడా ఒక కారణం" అని స్పష్టం చేశారు. ప్రస్తుతం స్క్రిప్‌పై మళ్లీ సీరియస్‌గా పని చేస్తున్నానని ఆయన వెల్లడించారుషూటింగ్ ఎప్పుడంటేసినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందనే ప్రశ్నకు "ఈ ఏడాదైనా కావచ్చు, లేదా తర్వాతైనా కావచ్చు. ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ పూర్తిగా నాపైనే ఆధారపడి ఉంది" అని తరుణ్ సమాధానమిచ్చారు. ఈ చిత్రానికి సంబంధించిన పనులు ఇంకా చేయాల్సి ఉందని డైరెక్టర్ తలిపారు. ఈ కాంబినేషన్ కోసం వెంకీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఒకవేళ ఈ సినిమా పట్టాలెక్కితే, తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో స్టార్ హీరో ప్రధాన పాత్రలో నటించే తొలి చిత్రంగా అతని కెరీర్‌లో ఈ చిత్రం నిలవనుంది.ఈ సినిమా విషయానికి వస్తేఇక తరుణ్ భాస్కర్--వెంకటేశ్? ప్రాజెక్ట్ విషయానికొస్తే, ఇది క్రైమ్ కామెడీ లేదా హారర్ కామెడీ నేపథ్యంలో ఉండొచ్చని గతంలోనే తరుణ్ సంకేతాలు ఇచ్చారు. తాజాగా స్క్రిప్ట్ పనులు తుది దశకు చేరుకున్నాయని, వెంకటేశ్‌బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా చాలా కొత్తగా ఈ సినిమా ఉండబోతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.వెంకటేశ్ బిజీ లైనప్ఇదిలా ఉండగా, విక్టరీ వెంకటేశ్ ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం' చిత్రంతో బిజీగా ఉన్నారు. అలాగే 'సంక్రాంతికి వస్తున్నాం' సీక్వెల్‌తో పాటు అనిల్ రావిపూడితో మరో ప్రాజెక్ట్ కూడా ఆయన లైనప్?లో ఉన్నట్లు సమాచారం. వెంకీ-- తరుణ్ భాస్కర్ కాంబినేషన్ నిజమైతే టాలీవుడ్‌లో ఇది మరో ఇంట్రెస్టింగ్ కాంబినేషన్ అవుతుందనే చెప్పాలి.తరుణ్? తనకు బిగ్ సపోర్టర్అన్న విశ్వక్‌ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా వచ్చిన విశ్వక్ సేన్ తరుణ్?ను ఉద్దేశించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. తరుణ్ భాస్కర్ తనకి సొంత సోదరుడి వంటివాడని, కష్టకాలంలో తరుణ్? తనకు తోడుగా నిలిచారని పేర్కొన్నారు. తరుణ్ మంచి నటుడిగా బిజీ అవ్వడం సంతోషంగా ఉందని, అయితే అతను మళ్లీ దర్శకత్వం వైపు ఎప్పుడు వస్తాడాఅని తాను ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. తాను గత ఏడాది కాలంగా పబ్లిక్ ఈవెంట్లకు దూరంగా ఉంటూ 'అండర్‌గ్రౌండ్‌లో గడుపుతున్నానని, కేవలం ఇది తన కుటుంబ వేడుక లాంటిది కాబట్టే ఇక్కడికి వచ్చానని సరదాగా వ్యాఖ్యానించారు.

## ఇందుకే ఆయన్ను మహా



తెలుగు సినీ పౌరాణికాలలో నటరత్న ఎన్టీఆర్ పురాణ పాత్రల పోషణలో 1963వ సంవత్సరానికి విశేషమైన ప్రాధాన్యత ఉంది. ఆ ఏడాది ఎన్టీఆర్ నటించిన నాలుగు పౌరాణిక చిత్రాలు -- శ్రీకృష్ణార్జున యుద్ధం, వాల్మీకి, లవకుశ, నర్తనశాల -- విడుదలయ్యాయి. వీటిలో నర్తనశాల ప్రత్యేకంగా నిలిచింది. కమలాకర కామేశ్వరరావు దర్శకత్వంలో, రాజ్యం పిక్చర్స్ బ్యానర్?పై లక్ష్మీరాజ్యం, శ్రీధరరావు నిర్మించిన ఈ మూవీలో ఎన్టీఆర్ అర్జునుడిగా, బృహన్నలగా ద్విపాత్రాభినయం చేశారు. బృహన్నల పాత్ర ఎన్టీఆర్?కు ఒక సవాల్?గా నిలిచింది. రావణుడు లేదా భీష్ముడి వంటి పౌరుష పాత్రలు కాకుండా.. అటు ఆడ, ఇటు మగ కానీ బృహన్నల పాత్రను పోషించడానికి ఆయన మొదట సందేహించారు. ఆర్ట్ డైరెక్టర్ టీవీఎస్ శర్మ లోతైన రీసెర్చ్ చేసి.. బృహన్నల గెటప్‌ను రూపొందించారు. శిల్ప, వాస్తు శాస్త్రాలు, కేరళ కేశాలంకరణ, ఆంధ్రా మహిళల చొక్కాలు, రాయలసీమ ఆభరణాలు, కేరళ తలపాగాలను అధ్యయనం చేసి, 10 రకాల గెటప్?లను సృష్టించారు. వాటిలో రెండు సినిమా కోసం సెలక్ట్ అయ్యాయి. ఎన్టీఆర్ ప్రముఖ రూపశిల్పి హరిబాబుతో మేకప్ చేయించుకొని, తన దర్శకుడు వెంపటి పెదసత్యం వద్ద ప్రతిరోజూ తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు శిక్షణ తీసుకున్నారు. ఈ చిత్రంలో ద్రౌపది పాత్రను పోషించడానికి తొలుత ఒప్పుకోలేదు, తన బరువు కారణంగా పాత్రకు తగినట్లు లేనని భావించారు. అయితే ఎన్టీఆర్, ఆమె భర్త జెమినీ గణేశన్ నచ్చజెప్పడంతో ఆమె అంగీకరించారు. ద్రౌపదిగా సావిత్రి అద్భుత అభినయం ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/26/A0019. Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com